ప్రకటనల కోసం
సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

ఆదివారం 04.05.2025 | సంపుటి :11 సంచిక : 285 | పేజీలు :12 వెల : రూ. 4/-

RNI NO.TELTEL / 2013 /50370




తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్


# పాక్‌కు బిగుస్తున్న ఉచ్చు



న్యూఢిల్లీ(జనంసాక్షి):పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడితో భారత్‌-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈక్రమంలోనే దాయాదితో అన్ని రకాల దౌత్య సంబంధాలు తెంచుకుంటోన్న న్యూదిల్లీ తాజాగా మరో గట్టి షాకిచ్చింది. ఆ దేశం నుంచి వచ్చే దిగుమతులపై నిషేధం విధించింది. ఈమేరకు కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ తాజాగా నోటిఫికేషన్ విడుదల చేసింది. దేశ భద్రత, ప్రజా విధాన మిగతా 2లో..

- దాయాది నుంచి దిగుమతులపై భారత్ నిషేధం
- ఆ దేశం నుంచి సముద్ర రవాణా మార్గాల నిలిపివేత
- ఈ నిర్ణయంతో ఆ దేశంలో పలు రంగాలపై పెను ప్రభావం

## సింధూ జలాలను మళ్లిస్తే
# ఊరుకోం



- అందుకోసం చేపట్టిన ఏ నిర్మాణన్నైనా పేల్చేస్తాం
- పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ ప్రేలాపనలు
- ఉద్రిక్తతల వేళ పాక్ క్షిపణి ప్రయోగం

ఇస్లామాబాద్(జనంసాక్షి): పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడితో భారత్‌-పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఆ దాడి తర్వాత పాక్ నడ్డివిరిచేలా కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంది. అందులో సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేత కూడా ఒకటి. దీని గురించి మాట్లాడుతూ తాజాగా పాక్ రక్షణ మిగతా 2లో..

# పాక్‌కు భారత్ భయం పట్టుకుంది



- వారికి రాత్రిళ్లు నిద్రపట్టడం లేదు..
- ఆ దేశ మంత్రి బెదిరింపులే ఇందుకు నిదర్శనం
- పాక్ రక్షణ మంత్రి వ్యాఖ్యలకు బీజేపీ కౌంటర్

న్యూఢిల్లీ, మే 3 (జనంసాక్షి) : సింధూ నదీ జలాలను భారత్ మళ్లించేందుకు ఎ లాంటి నిర్మాణాలు చేపట్టినా వాటిని ధ్వంసం చేస్తామని పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ హెచ్చరించడంపై బీజేపీ మండిపడింది. ఈ మేర కు పాక్ రక్షణ మంత్రి చేసిన తాజా వ్యాఖ్యలకు బీజేపీ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి షా నవాజ్ హుస్సేన్ గట్టి కౌంటర్ ఇచ్చారు. ఇలాంటి బెది ఉన్న మిగతా 2లో..

# ఆస్ట్రేలియా ప్రధానిగా ఆల్బనీస్

వరుసగా రెండోసారి అధికారంలోకి

ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు

సిడ్నీ(జనంసాక్షి):ఆసిస్ ప్రధానిగా ఆంథోనీ ఆల్బనీస్ వరుసగా రెండోసారి విజయం సాధించారు. శనివారం నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల్లో ఆల్బనీస్ నేతృత్వంలోని లేబర్ పార్టీ గెలుపొందింది. దీంతో 2004 తర్వాత వరుసగా అధికారంలోకి వచ్చిన తొలి ప్రధానిగా మిగతా 2లో..



## రెండేళ్లలో దేవాదుల అన్ని దశలను
# పూర్తి చేస్తాం

### ధాన్యం దిగుబడుల్లో తెలంగాణ నంబర్ వన్
### ఇది రైతులకు అందిస్తున్న సహకారంతోనే సాధ్యం

- ఎఫ్‌సీఐకు ధాన్యం అమ్మే రాష్ట్రాల్లో ముందు వరుస తెలంగాణ
- రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ చరిత్రాత్మకం
- రేషన్‌కార్డుల జారీ నిరంతరప్రక్రియ
- ఎంత ఖర్చైనా సరే సన్న బియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- ఇరిగేషన్, వ్యవసాయ శాఖలకు అత్యంత ప్రాధాన్యత : మంత్రి ఉత్తమ్

హనుమకొండ(జనంసాక్షి): ధాన్యం దిగుబడిలో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న సానుకూల వైఖరికి ధాన్యం దిగుబడే నిదర్శమని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నీటిపారుదల, పౌరసరఫరాల శాఖలపై హనుమకొండ కలెక్టరేట్‌లో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. మిగతా 2లో..



# పేదలకే ఇందిరమ్మ ఇళ్లు

### ఏఐ టెక్నాలజీ వినియోగిస్తాం: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

- పారదర్శకంగా కేటాయించి గృహనిర్మాణశాఖకు ప్రభుత్వానికి మంచిపేరు తేవాలి
- అవినీతికి చోటు లేకుండా పకడ్బందీ చర్యలు
- అసలైన లబ్దిదారులకే దక్కేలా చూసే బాధ్యత మీదే
- గృహనిర్మాణశాఖకు మంచి పేరు తేవాలని యువ ఇంజనీర్లకు మంత్రి సూచన



హైదరాబాద్,మే3(జనంసాక్షి):గృహనిర్మాణ శాఖకు మంచి పేరు తేవాలని ఇంజినీర్లను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు. ఎక్కడ తప్పు జరగకుండా చూసే బాధ్యత ఇంజినీర్లదే అన్నారు. న్యాక్‌లో 390 మంది అసిస్టెంట్ ఇంజినీర్లు శిక్షణ పూర్తి చేసుకున్నారు. రిజిస్ట్రేషన్ల శాఖలో పదోన్నతి పొందిన వారికి మంత్రి ఆర్డర్ కాపీలు అందజేసి మాట్లాడారు. తప్పు జరిగిందని చెబితే చాలు.. బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. టోల్‌ఫ్రీ నెంబర్ ఇస్తాం.. దానికి ఫోన్ చేసి వివరాలు చెప్పవచ్చు. నిజమైన పేదలకే ఇళ్లు కేటాయించాలి.. దీనిలో మరో మాట లేదు. ఇళ్ల నిర్మాణంలో ఆధునిక సాంకేతికత వాడుతున్నాం. ఫేజ్‌-1 నుంచి ఫేజ్‌-4 వరకు జాగ్రత్తగా సిఫారసు చేయాలి. అర్హులను ఎంపిక చేసేటప్పుడు అన్ని విషయాలూ పరిశీలించాలి. ఇళ్ల నిర్మాణంలో చిన్న ఫిర్యాదు వచ్చినా ఊరుకునేది లేదని పొంగులేటి తెలిపారు. పేదోడి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి పొంగులేటి మిగతా 2లో..

## మిలిటెంట్లు, వారి మద్దతుదారులను
# వదిలేప్రసక్తేలేదు

- మానవాళి మనుగడకు ఉగ్రవాదం ప్రమాదకరం
- దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం
- పహల్గాం దాడిపై మోదీ
- అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్సోతో భేటీ

న్యూఢిల్లీ(జనంసాక్షి):ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు అని ప్రధాని మోదీ అన్నారు. దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. భారత పర్యటనలో ఉన్న అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్సోతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. అనంతరం వీరిద్దరూ కలిసి సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనను మోదీ ప్రస్తావించారు. ‘‘ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు. పహల్గాం దాడి నేపథ్యంలో సీమాంతర ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి అంగోలా మద్దతు పలికింది. అందుకు మిగతా 2లో..



## చెన్నై నుంచి శ్రీలంకకు పహల్గాం మిలిటెంట్లు

భారత్ సమాచారంతో అలర్ట్

కొలంబో ఎయిర్‌పోర్టులో భారీ సెర్చ్ ఆపరేషన్ 2లో



## పేదల పనిదినాలు
# తగ్గిస్తారా?

గరీబోళ్ల పొట్టగొట్టడం ఏ నాయ్యం..

హరీశ్ సూటి ప్రశ్న

హైదరాబాద్(జనంసాక్షి):ఉపాధి హామీ పనిదినాలు 2024-25 సంవత్సరానికి 12.22 కోట్ల నుంచి 6.5 కోట్లకు తగ్గాయని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఈ మేరకు ఆయన ‘ఎక్స్’ వేదికగా పోస్టు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి 42 సార్లు దిల్లీ వెళ్లినా ఉపాధి పనిదినాలు సగం తగ్గాయని విమర్శించారు. విషయం తెలిసినా కాంగ్రెస్, భాజపా ఎంపీలు మౌనంగా ఉన్నారని మండిపడ్డారు. ఉపాధి హామీ కూలీల వేతనాలు 4 నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. మిగతా 2లో..

## తెలంగాణలో రహదారుల
# విస్తరణకు కృషి

రహదారుల అభివృద్ధితోనే పెట్టుబడులు సాధ్యం

నేడు హైదరాబాద్‌కు కేంద్రమంత్రి గడ్కరీ రాక: కిషన్‌రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి):రహదారులు అభివృద్ధి చెందినప్పుడే పెట్టుబడులు వస్తాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. భారత్ ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం పదేళ్లుగా జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తోందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ నెల 5న కేంద్రమంత్రి నితిన్ గడ్కారీ తెలంగాణకు రానున్నారు. 5,416 కోట్ల రూపాయలతో 26 ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాలు జరగనున్నాయి.



## అద్భుత మేదస్సుగల మానవ వనరుల కోసమే
# యంగ్ ఇండియా స్కూల్స్

### పాఠశాలల ఏర్పాటుతో దేశానికి రోల్ మోడల్‌గా తెలంగాణ

రూ.21 వేల కోట్లతో 105 పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నాం

ఇందులో విద్యార్థులు సాన పట్టిన వజ్రాల్లాగా ఎదుగుతారు

మధిరలో పాఠశాలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శంకుస్థాపన

ఖమ్మం/మధిర(జనంసాక్షి):దేశం గర్వించే స్థాయిలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం యంగ్ ఇండి యా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పా టు చేస్తున్నదని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం 21 వేల కోట్ల రూపాయలు మంజూరు చేసిందని వెల్ల డించారు. ఖమ్మం జిల్లా మధిర నియోజక వర్గం బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామం లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షి యల్ స్కూల్ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం మీడియా సమావేశంలో ఆ యన మాట్లాడారు. అద్భుతమైన మేదస్సుతో సమాజానికి మానవ వనరులను అందించా లన్నదే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఉద్దేశం అన్నారు. సాన పట్టిన మిగతా 2లో..



# ఉద్రిక్తతలను తగ్గించండి

### పాకిస్తాన్ చూపు ప్రపంచదేశాల వైపు

- ఈ విషయంలో పలు దేశాల నేతలను సాయం కోరిన పాక్ ప్రధాని షహబాద్ షరీఫ్
- ఐరాస చీఫ్ గుటెర్రస్, సౌదీ రాయబారితో సమావేశం



ఇస్లామాబాద్(జనంసాక్షి): పహల్గాం ఉగ్ర దాడిలో కారణంగా ఈ పాకిస్తాన్‌పై భారత్ తీవ్ర ఆగ్రహంతో ఉంది. పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా, పాక్ ఆర్మీ సైనికులు ఈ ఘటనలో భాగం కావడంతో దాయాదిపై దాడులకు భారత్ ప్లాన్ చేస్తోంది.సరిహద్దుల్లో పాక్ కవ్వింపు చర్యలకు చెక్ పెడుతూ.. ఎప్పటికప్పుడు భారత్ బలగాలు యుద్ధానికి సిద్ధమవుతున్నాయి. దీంతో, భారత్ చర్యలపై భయంతో వణికిపోతున్న పాక్.. రక్షణ కోసం ప్రయత్నాలు చేస్తోంది. గల్ఫ్ దేశాలతో పాక్ ప్రధాని మంతనాలు జరుపుతున్నారు.వివరాల ప్రకారం.. పహల్గాం ఘటన తర్వాత పాకిస్తాన్‌కు భారత్ భయం పట్టుకుంది. భారత్ ఎప్పుడు, ఎలా దాడి చేస్తుందో తెలియక భయంతో వణికిపోతోంది. మరోవైపు.. దాడిని ప్రపంచ దేశాలు ఖండించాయి. అనేక దేశాలు భారత్‌కు మద్దతుగా నిలిచాయి. భారత్ ఎలాంటి నిర్ణయం తీసుకున్నా మద్దతు ఇస్తామని అగ్రరాజ్యం అమెరికా సైతం చేతులు కలిపింది. దీంతో, పాకిస్తాన్‌కు మరింత ఆందోళన పెరిగింది. ఈ నేపథ్యంలో పాక్ సర్కార్.. ప్రపంచ దేశాల సాయం చేతులు చాస్తోంది. సాయం చేయాలని పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్ మంతనాలు జరుపుతున్నారు. తాజాగా ప్రధాని షహబాజ్ షరీఫ్.. ఐక్యరాజ్యసమితి చీఫ్ ఆంటోనియో గుటెర్రస్‌తో మాట్లాడి రెండు దేశాల మధ్య ఘర్షణను తగ్గించాలని కోరారు. ఉద్రిక్తతలు తగ్గించేలా మిగతా 11లో..

## దళిత యువకుడికి
# రాష్ట్రవ్యాప్తంగా మద్దతు

### ‘జనంసాక్షి’ కథనంతో కదిలిన అధికార యంత్రాంగం

- కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య
- ఏడుగురిని రిమాండ్ చేసినట్లు వెల్లడించిన హుస్నాబాద్ ఏసీపీ వాసాల సతీష్
- మతోన్మాదులపై చట్టపర చర్యలు చేపట్టాలి
- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



మతిస్థిమితం లేని ఓ దళిత యువకుడిపై దాడిచేసిన ఘటనలో ఏడుగురిని పోలీసులు రిమాండ్ చేశారు. జనంసాక్షిలో శనివారం ప్రచురితమైన కథనంతో అధికార యంత్రాంగం కదిలింది. పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని, ఘటనకు కారణమైన మరికొందరి కోసం ఆరా తీస్తున్నారు. హనుమాన్ దేవాలయంలో అపవిత్రం చేశాడనే నెపంతో ఆర్ఎస్ఎస్ విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్, బిజెపికి సంబంధించిన కొంతమంది వ్యక్తులు మతిస్థిమితం లేని దళిత యువకున్ని నగ్నంగా ఊరేగించిన విషయం విదితమే. కాళ్లు చేతులను తాళ్లతో గుడి గోడకు కట్టేసి దాడి చేసిన మానవీయ ఘటనపై జనంసాక్షి దినపత్రికలో శనివారం ప్రత్యేక కథనం ప్రచురించడంతో ప్రభుత్వ యంత్రాంగం కదిలి చర్యలు చేపట్టారు - చేర్యాల (జనంసాక్షి) 2లో

# ఆలయంలో అపశృతి

### తొక్కిసలాట జరిగి ఆరుగురి మృతి • 75 మందికి గాయాలు

గోవాలోని లైరాయ్ ఆలయంలో ఘటన • ప్రమాదంపై మోదీ ఆరా



పనాజీ(జనంసాక్షి): గోవాలో తీవ్రవిషాదం జరిగింది. శిర్గావ్‌లో గల లైరాయ్ ఆలయంలో అపశ్రుతి చోటుచేసుకుంది. జాతరను పురస్కరించుకొని పెద్ద ఎత్తున భక్తులు రావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఆరుగురు మృతిచెందగా.. మరో 75 మంది గాయపడినట్లు అధికారులు వెల్లడించారు. మిగతా 2లో..

# ప్రాణం తీసిన ఈత సరదా

రంగనాయకసాగర్‌లో మునిగి ఇద్దరు విద్యార్థులు మృతి

చిన్నకోడూరు(జనంసాక్షి):సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం రంగనాయకసాగర్ రిజర్వాయర్ వద్ద విషాదం చోటు చేసుకుంది. ప్రమాదవశాత్తు రిజర్వాయర్‌లో మునిగి ఇద్దరు విద్యార్థులు మృతి చెందారు. మృతులను మిరాజ్ (15), అర్బాస్ (15)గా మిగతా 2లో..






మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ నగరంలో పూర్వ విప్లవ విద్యార్థుల వేదిక ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుంచి ఇందిరాపార్క్ వరకు ర్యాలీ చేపట్టారు. కర్రెగుట్టల నుంచి సాయుధ బలగాల్ని ఉపసంహరించుకోవాలని, ఆదివాసీలపై హత్యాకాండను ఆపాలని నినాదాలు చేశారు - హైదరాబాద్ (జనంసాక్షి)




## ప్రాణం తీసన ఈత సరదా

గుర్తించారు. వరంగల్‌కు చెందిన రెండు కుటుంబాలు హైదరాబాద్ వెళ్తూ.. మార్గమధ్యంలో రంగనాయక్ సాగర్ వద్ద ఆగాయి. సరదాగా ఈత కొడుతుండగా.. వీరిద్దరూ నీట మునిగారు. కొద్దిసేపటికి గుర్తించిన కుటుంబ సభ్యులు.. వారి కోసం ఎంత వెతికినా ఆచూకీ దొరకలేదు. కొద్దిసేపటి తర్వాత మిరాజ్ మృతదేహం లభ్యమైంది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకున్నారు. అర్బాస్ మృతదేహం కోసం గాలిస్తున్నారు.

## చెన్నై నుంచి శ్రీలంకకు పహల్గాం మిలిటెంట్లు

**న్యూఢిల్లీ/కొలంబో(జనంసాక్షి):** పహల్గాం ఉగ్రదాడికి పాల్పడినవారి లక్ష్యంగా భద్రతా సిబ్బంది ముమ్మర గాలింపు చేపడుతున్నారు. ఈ తరుణంలో భారత్ ఇచ్చిన సమాచారం మేరకు శ్రీలంకలోని కొలంబో ఎయిర్‌పోర్ట్ లో భారీ సెర్చ్ ఆపరేషన్ జరిగింది. ఆ ఉగ్రఘటనలో పాల్గొన్నారని భావిస్తున్న ఆరుగురు వ్యక్తులు చెన్నై నుంచి శ్రీలంక వెళ్లే విమానం ఎక్కి ఉండొచ్చని భారత ప్రభుత్వం అనుమానించడంతో ఈ తనిఖీలు జరిగాయి. శ్రీలంక ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం బండారునాయికే ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న తర్వాత ఆ ఆపరేషన్ జరిగింది. శ్రీలంక పోలీసులు, ఆ దేశ ఎయిర్‌ఫోర్స్, ఎయిర్‌పోర్ట్ సెక్యూరిటీ విభాగం కలిసి ఆ తనిఖీలు నిర్వహించాయి.

## మిలటెంట్లు, వారి మద్ధతుదారులను వదిలేప్రసక్తేలేదు

ఆ దేశానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఉగ్రవాదులు, వారికి మద్దతు ఇచ్చేవారిపై కఠినమైన, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడానికి మేం కట్టుబడి ఉన్నాం” అని మోదీ పునరుద్ఘాటించారు.

## పాక్‌కు బిగుస్తున్న ఉచ్చు

ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. పాకిస్థాన్ నుంచి మన దేశానికి రవాణా అయ్యే అన్ని ఉత్పత్తులకు ఈ నిషేధం వర్తిస్తుందని స్పష్టం చేసింది. “పాకిస్థాన్‌లో ఉత్పత్తి అయ్యే లేదా ఆ దేశం నుంచి భారత్‌కు వచ్చే అన్నిరకాలా వస్తువుల ప్రత్యక్ష, పరోక్ష దిగుమతులపై నిషేధం విధిస్తున్నాం. అనుమతులు ఉన్న ఉత్పత్తులైనా, స్వేచ్ఛాయుత దిగుమతులైనా సరే పాక్ నుంచి ఎలాంటి వస్తువులను అనుమతించబోం. ఈ నిషేధం తక్షణమే అమల్లోకి వస్తుంది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయి. ఈ నిషేధం నుంచి ఏవైనా మినహాయింపులు కావాలంటే.. భారత ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరి” అని వాణిజ్య మంత్రిత్వ శాఖ తమ నోటిఫికేషన్‌లో వెల్లడించింది.

దిగుమతుల విలువ తక్కువే..

భారత్-పాకిస్థాన్ మధ్య వాణిజ్యానికి ఉన్న ఏకైక రవాణా మార్గం అటారీ-వాఘా సరిహద్దు. ఇప్పటికే దాన్ని మూసివేసిన సంగతి తెలిసిందే. ఇక, 2019లో పుల్వామా దాడి తర్వాత నుంచి దాయాది నుంచి మనం చాలావరకు దిగుమతులు తగ్గించుకున్నాం. పాక్ ఉత్పత్తులపై కేంద్రం 200శాతం సుంకం విధించింది. కొన్ని రకాల ఫార్మా ఉత్పత్తులు, పండ్లు, నూనెగింజల వంటి వాటిని మాత్రమే దాయాది నుంచి దిగుమతి చేసుకుంటున్నాం.

## ఉద్రిక్తతలను తగ్గించండి

చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, భారత్‌పై ఒత్తిడి తీసుకురావాలని అరేబియా, యూఏఈతో సహా ఇతర గల్ఫ్ దేశాధినేతలతో భేటీ అయ్యారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రాయబారి హమద్ ఒబైద్ ఇబ్రహీం అల్ జాబీతో పాక్ ప్రధాని సమావేశమయ్యారు. కువైట్ రాయబారి నాసన్ రెహ్మన్ జాసన్‌ను కూడా పాక్ ప్రధాని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు పాక్ పీఎంఓ ఓ ప్రకటనలో.. పాకిస్తాన్‌లోని సౌదీ రాయబారి నవాఫ్ బిన్ సయిద్ అల్ మాలికితో షహబాబ్ సమావేశమైన ఫొటోను విడుదల చేసింది. ఈ సందర్భంగా దక్షిణాసియాలో శాంతి, స్థిరత్వం కోసం పాకిస్తాన్ కృషి చేస్తుందని ప్రధాని పునరుద్ఘాటించారని తెలిపింది. ఇదిలా ఉండగా.. భారత్ దాడుల నేపథ్యంలో పాకిస్తాన్ ఇప్పటికే చైనా, రష్యాలను అభ్యర్థించింది. ఈ దాడిపై నిష్పక్షపాత విచారణకు సహకరిస్తామని పాక్ చెప్పుకొచ్చింది.

పాక్ క్షిపణి ప్రయోగం

నావిగేషన్ వ్యవస్థ సహా కీలకమైన సాంకేతిక పరిమితులను ధ్రువీకరించడమే లక్ష్యంగా ఈ ప్రయోగం చేపట్టినట్లు తెలిపింది. ఏప్రిల్ 24, 25 తేదీల్లో కరాచీ తీరం వెంబడి ఎకనామిక్ ఎక్స్‌క్లూజివ్ జోన్‌లో భూతలం నుంచి భూతలం పైకి క్షిపణి ప్రయోగాలు నిర్వహించేందుకు పాకిస్థాన్ నోటిఫికేషన్ జారీ చేసింది. అనంతరం ఏప్రిల్ 26-27 మధ్య మరోసారి అలాంటి ప్రకటనే చేసిందని.. తాజాగా ఏప్రిల్ 30- మే 2 మధ్య మరోసారి పరీక్షలు చేపడుతున్నట్లు ప్రకటించింది. అయితే పాక్ తరచూ ఇటువంటి ప్రకటనలు చేస్తూ.. భారత్‌ను రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తోందని భారత రక్షణశాఖ అధికారులు మండిపడ్డారు.

## పాక్‌కు భారత్ భయం పట్టుకుంది

భయాన్ని సూచిస్తున్నాయని అన్నారు. “ఖ్వాజా ఆసిఫ్ భయంతో వణికిపోతున్నారు. ఆయన పాకిస్థాన్ రక్షణ మంత్రి అయినప్పటికీ, నియంత్రణ ఆయన చేతుల్లో లేదు. ఆయన కేవలం ‘ప్రకటనల మంత్రి’, నిరంతరం బెదిరింపులు చేస్తున్నారు. పాకిస్థానీయుల భయం స్పష్టంగా కనిపిస్తోంది. వారికి రాత్రుళ్లు నిద్ర పట్టడంలేదు” అని అన్నారు. సింధూ జలాల ఒప్పందంపై పాకిస్థాన్ నేతలు గతంలో కూడా పలు సందర్భాల్లో తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పాక్ మాజీ విదేశాంగ మంత్రి, పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ అధినేత బిలావల్ భుట్టో జర్దారీ గతంలో మాట్లాడుతూ.. సింధూ నదిలో నీరు పారకపోతే రక్తం పారుతుందంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. సింధూ నది, దాని నాగరికతకు తామే నిజమైన సంరక్షకులమని ఆయన పేర్కొన్నారు. తాజాగా పాక్ మంత్రి కూడా రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయడంపై భారతీయులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# రెండేళ్లలో దేవాదుల అన్ని దశలను పూర్తి చేస్తాం

రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీని చరిత్రాత్మక అంశంగా పేర్కొన్నారు. సన్నబియ్యం పంపిణీకి మించిన సంక్షేమ పథకం మరొకటి లేదన్నారు. అర్హులైన పేదలందరికీ ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. కలెక్టర్ వెరిఫై చేసిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వబోతున్నామని.. రాష్ట్రంలో రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో చారిత్రక, విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి సన్న బియ్యంతో కడుపునిండా అన్నం పెడుతున్న ప్రభుత్వం తమదేనని.. ఎంత ఖర్చైనా సరే నిరుపేదలకు సన్న బియ్యం అన్నం అందించడమే మా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక ఇరిగేషన్, వ్యవసాయ శాఖలకు ప్రాధాన్యత ఇస్తున్నామని.. ఇందులో భాగంగానే ఏ రాష్ట్రంలో పండని విధంగా వానాకాలం, యాసంగిలో వరి పండిందని తెలిపారు. రాష్ట్రంలో 2.80 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతులు పండించారని.. రెండు సీజన్లలో రబీ, యాసంగి సీజన్లలో సన్న ధాన్యానికి రూ.500 రాష్ట్ర ప్రభుత్వం బోనస్‌ను ఇస్తోందని.. ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందని పేర్కొన్నారు. ఎఫ్‌సీఐకు ధాన్యం అమ్మే రాష్ట్రాల్లో తెలంగాణే ముందు వరుసలో ఉందని తెలిపారు. దేవాధుల ప్రాజెక్టును పూర్తి చేయాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. దేవున్నపేట శివారులోని దేవాదుల పంప్ హౌస్‌ను కూడా సందర్శించామన్నారు. భద్రకాళి చెరువు పునరుద్ధరణ పనులను, సుందరీకరణ పనులను భారీ స్థాయిలో చేపట్టామని తెలిపారు. దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేయాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చాక నీటిపారుదల శాఖను ప్రక్షాళన చేస్తున్నట్లు- తెలిపారు. ఈ శాఖలోని అన్ని సమస్యలను రెండేళ్లలో అధిగమిస్తామన్నారు. సీతమ్మసాగర్‌కు 68 టీ-ఎంసీల గోదావరి జలాలు కేటాయించామన్నారు. కేంద్రంతో అనేక సార్లు చర్చించి నీటి వాటాను దక్కించుకున్నట్లు ఉత్తమ్ తెలిపారు. మంత్రి పొంగులేటి మాట్లా డుతూ.. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను ఈ సీజన్‌లో పూర్తి చేస్తామన్నారు. రైతులకు నీరందించి సాగును సస్యశ్యామలంగా చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. రైతన్నల అద్భుతంగా పంటలను పండించారన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు రైతుల నుంచి ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తోందని చెప్పారు. అర్హులైన లబ్ధిదారులు అందరికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామన్నారు.

# పేదలకే ఇందిరమ్మ ఇళ్లు

శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ ఏడాది రూ.22వేల కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని ప్రకటించారు. పైలట్ గ్రామాల్లో ఇళ్ల నిర్మాణం చురుగ్గా జరుగుతోందని అన్నారు. మిగిలిన గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపిక కొద్ది రోజుల్లోనే పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్ లో శిక్షణ పొందిన అసిస్టెంట్ ఇంజనీర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం సర్టిఫికెట్లు అందజేశారు. హౌసింగ్ కార్పొరేషన్‌లో 350 మంది ఔట్ సోర్సింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లకు ఆరు రోజులపాటు అధికారులు శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న అసిస్టెంట్ ఇంజనీర్లకు సర్టిఫికెట్లు- అందజేశారు. అలాగే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో 21 మందికి ప్రభుత్వం పదోన్నతులు కల్పించింది. గ్రేడ్ -2లో పనిచేస్తున్న10 మంది సబ్ రిజిస్ట్రార్లను గ్రేడ్-1కి, సీనియర్ సహాయకులుగా పనిచేస్తున్న 11 మందికి గ్రేడ్-2 పదోన్నతులు కల్పించింది. పదోన్నతులు పొందిన ఉద్యోగులకు సర్టిఫికెట్లను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. ఈ సందరభంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లలో ఎక్కడ అవినీతి జరిగినా సహించేది లేదన్నారు. అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు సక్సెస్ కావాలంటే యువ ఇంజినీర్ల పాత్ర కీలకమన్నారు. ఇందిరమ్మ ఇండ్లకోసం శిక్షణ పూర్తిచేసుకున్న 390 మందియువ అసిస్టెంట్ ఇంజనీర్లంతా ఇందుకు కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలా? ఇతర పార్టీలా అన్ని పార్టీల వారికి.. అర్హులైన పేదలకే ఇండ్లు ఇవ్వాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు పేదవారికి అందాలంటే అది పేద కుటుంబాల నుంచి వచ్చిన యువ ఇంజనీర్లకే తెలుసన్నారు. ఎవరూ ప్రలోభాలు పెట్టినా డబ్బుకు ఆశపడొద్దని హెచ్చరించారు. 600 చదరపు మీటర్లు లోపే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని.. ఎక్కు జాగలో ఇళ్లు కడితే తర్వాత వచ్చే డబ్బులు ఇవ్వబోమన్నారు. మొత్తం నాలుగు దశల్లో నిధులు విడుదల అవుతుందన్నారు పొంగులేటి. గ్రౌండ్ లెవల్ లో ప్రతి ఇంటిని పరిశీలించే బాధ్యత యువ ఇంజనీర్లదేనన్నారు. ప్రతి సోమవారం అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల నిధులు రిలీజ్ చేస్తామన్నారు. డబ్బులు రిలీజ్ చేశాక ప్రతి ఇంటిని పరిశీలిస్తామని చెప్పారు.

## అద్భుత మేదస్సు గల మానవ వనరుల కోసమే యంగ్ ఇండియా స్కూల్స్

వజ్రాల్లాగా తయారుచేసి ప్రపంచానికి జ్ఞానాన్ని అందించే విధంగా విద్యా బుద్ధులు చెప్పే విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ని డిజైన్ చేయడం జరిగిందని వివరించారు. ప్రజా ప్రభుత్వ ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మాదిరిగా దేశంలో ఎక్కడ కూడా ఇలాంటి స్కూల్స్ లేవన్నారు. గత దశాబ్ద కాలంగా బిఆర్ఎస్ కబంధ హస్తాలలో కొట్లాడి కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం అన్ని రకాలుగా అభివృద్ధికి దూరమైందని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సకల సదుపాయాలతో కూడిన విద్యా, వైద్యం అందించడానికి ముందుకు వెళుతున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బ్రాండ్ గా యంగ్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసుకొని రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యా బోధన అద్భుత ప్రజ్ఞ పాఠావాలతో ప్రపంచంతో పోటీపడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ స్కూల్స్ ను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామమని ప్రజా ప్రభుత్వం ప్రకటన చేసినప్పుడు ఇది సాధ్యమేనా? అంటూ టిఆర్ఎస్ హాస్యస్పదం చేసిందని, ఎల్కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామని ప్రకటన (టిఆర్ఎస్)మేము చేసినట్లుగానే ఇది కాగితాలకే పరిమితం అవుతుందని టిఆర్ఎస్ భావించిందన్నారు. చిత్తశుద్ధి, సంకల్ప బలంతో ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్రవ్యాప్తంగా 58 రెసిడెన్షియల్ స్కూల్స్ ను మొదటి సంవత్సరంలోనే మంజూరు చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల నుంచి పెద్ద ఎత్తున డిమాండ్ రావడంతో పిల్లల భవిష్యత్తే మా బాధ్యతగా భావించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యావత్తు మంత్రిమండలి సమిష్టిగా ఆలోచన చేసి అదనంగా మరో 47 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను మంజూరు చేశామని వెల్లడించారు. 21 వేల కోట్ల రూపాయలతో రాష్ట్ర వ్యాప్తంగా 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు కాబోతున్నాయని, ఈ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడంతో పాటు విద్యార్థులకు క్రికెట్, ఫుట్బాల్ అవుట్డోర్, ఇండోర్ ఆటలకు సంబంధించి క్రీడా ప్రాంగణాలు ఉండే విధంగా దాదాపు 25 ఎకరాల్లో డిజైన్ చేశామని వివరించారు. విద్యార్థులతో పాటు టీచింగ్ స్టాఫ్ ఉండే విధంగా వసతి గృహాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. పాఠశాల నిర్వాహణకు సంబంధించి వాటర్, విద్యుత్, సెక్యూరిటీ సిబ్బంది కూడా ఇందులోనే వసతి ఉండేలా డిజైన్ చేశామన్నారు. డిజిటల్ క్లాస్ రూమ్ లు, యాంపీ థియేటర్, సైన్స్ మ్యాథమెటిక్స్ సబ్జెక్టులను అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాబోధన చేసే అధ్యాపక బృందాన్ని నియమిస్తామన్నారు. ఈ పాఠశాలలో చేరిన విద్యార్థులు 12వ తరగతి వరకు ఇందులోనే చదివి సానా పట్టిన వజ్రాల్లాగా తయారవుతారని అన్నారు. విద్యార్థులకు శరీర ధారుఢ్యం పెరిగే విధంగా కావలసిన పోషకాహారంతో కూడిన డైట్ను అందించడంతో పాటు మేధో సంపత్తి పెరగడానికి కావలసిన విద్యాబోధన ఉంటుందన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వ ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ దేశానికి రోల్ మోడల్ గా నిలువబోతాయన్నారు. అన్ని రాష్ట్రాలు తెలంగాణకు వచ్చి ఈ పాఠశాలలను సందర్శించి ఇదే తరహాలో విద్యాబుద్ధులు నేర్పాలనే ఆలోచనతో వారి రాష్ట్రాల్లో పాఠశాలల ఏర్పాటుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ రోల్ మోడల్ అవుతాయన్నారు. రాష్ట్ర ప్రజల నుంచి వస్తున్న ప్రతి రూపాయి పోగేసి ప్రజల భవిష్యత్తు కోసం, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడం కోసం ప్రభుత్వం వెచ్చిస్తుందని వెల్లడించారు.

## తెలంగాణలో రహదారుల విస్తరణకు కృషి

నితిన్ గడ్కారీ అదిలాబాద్ , హైదరాబాద్‌లో నిర్వహించనున్న కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా తెలంగాణలో మౌలిక వసతుల అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని అన్నారు. రహదారుల అనుసంధానం అన్నింటికంటే ముఖ్యమైనదని చెప్పారు. వాజ్ పేయీ హయాంలో స్వర్ణ చతుర్భుజి పథకాన్ని తెచ్చారని, రోడ్ల నిర్మాణంపై లక్షల కోట్లు ఖర్చు ఎందుకని ఆనాడు కొందరు విమర్శించారని, మోడీ ప్రభుత్వం వచ్చాక రహదారుల నిర్మాణాన్ని వేగవంతం చేసిందని, కనెక్టివిటీ- కోసం మోడీ ప్రభుత్వం ఎక్కువ నిధులు ఖర్చుపెడుతోందని పేర్కొన్నారు. పెట్టుబడులు వచ్చే అవకాశం ఉన్న అన్ని ప్రాంతాలకు రహదారులు నిర్మిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్-శ్రీశైలం మధ్య ప్రయాణ సమయం తగ్గించేలా రోడ్లు నిర్మాణం జరుగుతుందని తెలియజేశారు. హైదరాబాద్- విజయవాడ మధ్య ఆరు లైన్ల రహదారికి యత్నిస్తున్నామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం మౌలిక వసతుల అభివృద్ధి కోసం లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. గత 10 సంవత్సరాలలో జాతీయ రహదారుల నిర్మాణం వేగంగా సాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే, అన్ని రాష్ట్రాలరాజధానులను జాతీయ రహదారులతో అనుసంధానం చేయడానికి కేంద్రం కృషి చేస్తున్నదన్నారు.

## ఈ ఏటీఎం.. బంగారం

- భారతదేశంలో మొదటి ‘గోల్డ్ మెల్టింగ్ ఏటీఎం’
- ఈ ఏటీఎంతో అనేక ప్రయోజనాలు
- ఇది ఏఐ ఆధార స్మార్ట్ ఆల్-ఇన్-వన్ నెక్స్-జెన్ గోల్డ్ ఏటీఎం
- బంగారు లావాదేవీలలో విప్లవాత్మక మార్పులు



హైదరాబాద్(జనంసాక్షి): బంగారు లావాదేవీలలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. సాంకేతికతతోనే ఇది సాధ్యమవుతుంది. దీనికి గోల్డ్‌సిక్కా 2022లోనే పూనుకుంది. అయితే, మరింత ఆధునికతతో ప్రజలలోకి వెళ్లడంలో భాగంగా భారతదేశంలో మొదటి ‘గోల్డ్ మెల్టింగ్ ఏటీఎం’ను బేగంపేటలో త్వరలో ప్రారంభించబడునుంది. ఈ సందర్భంగా గోల్డ్‌సిక్కా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ %ఛ% సీఈఓ ఎస్ వై తరుజ్ మాట్లాడుతూ ఈ ఏటీఎం ద్వారా బంగారాన్ని కొనడం, అమ్మడం, మార్చడం, లీజుకు ఇవ్వడం, డిజిటైజ్ చేయడం చేయవచ్చన్నారు. బంగారు రుణాలు మినహా అన్ని సేవలు ఇది అందిస్తుందని చెప్పారు. ఇందులో మనం ఆభరణాలు కూడా కొనుగోలు చేయవచ్చన్నారు. ఇది పూర్తిగా ఆటోమేటెడ్ టెలర్ మెషిన్ అన్నారు. ఎటువంటి మానవ జోక్యం ఉండదన్నారు. ప్రపంచంలో మొట్టమొదటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత గోల్డ్ మెల్టింగ్ ఏటీఎం ఇదన్నారు. ఈ అత్యాధునిక యంత్రం బంగారానికి సంబంధించిన అనేక సేవలు సమగ్రంగా అందిస్తుందన్నారు. భారతదేశంలో మొట్టమొదటి రియల్ టైమ్ గోల్డ్ ఏటీఎం 2022లో ప్రవేశపెట్టామని, ఈ విజయంతో తదుపరి తరం ఏటీఎం మరింత ఆధునికతతో ముందడుగు వేశామన్నారు. ప్రత్యేకంగా ఈ ఏటీఎంలో అగ్యుమెంటెడ్ రియాల్టీ (ఏఆర్) అనుభూతి లభిస్తుందన్నారు. ఈ ప్రక్రియ ద్వారా వినియోగదారులు ఆభరణాలను వర్చువల్‌గా ధరించవచ్చని, నచ్చితే కొనుగోలు చేయవచ్చని తెలిపారు. ఇది ప్రపంచంలో మొదటి ‘ఆల్-ఇన్-వన్ గోల్డ్ ఏటీఎం’ అన్నారు. ప్రపంచంలో మొదటి ‘గోల్డ్ రియల్‌టైమ్ ఏటీఎం’ ఎంతో ఆదరణ పొందిందన్నారు. భారతదేశంలోని చాలా రాష్ట్రాలలోనూ, విదేశాలలోనూ ఉన్నాయన్నారు. దుబాయ్, కైరో, రష్యా, టాంజానియా వంటి దేశాలలో అందుబాటులో కలవన్నారు. ఇకపై బంగారం కేవలం ఆభరణంగా కాకుండా, అది ఒక అసెట్ గా మారుతుందన్నారు. భవిష్యత్తులో ఇది కరెన్సీగా పరిగణించే అవకాశం ఉందన్నారు. క్రెడిట్, డెబిట్ కార్డుల ద్వారా బంగారం కొనుగోలు చేయవచ్చన్నారు. వినియోగదారులు బంగారం అమ్మేటప్పుడు గోల్డ్‌ను ఈ మెషిన్‌లో డిపాజిట్ చేయాలన్నారు. అది మొదట మెల్ట్ చేసి బంగారం స్వచ్ఛతను పరిరక్షిస్తుందని చెప్పారు. అనంతరం ఆ బంగారానికి గల విలువను స్క్రీన్ పై చూపిస్తుందన్నారు.

# దళిత యువకుడికి రాష్ట్రవ్యాప్తంగా మద్దతు

## ‘జనంసాక్షి’ కథనంతో కదిలిన అధికార యంత్రాంగం

- కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య
- ఏడుగురిని రిమాండ్ చేసినట్టు వెల్లడించిన హుస్నాబాద్ ఏసీపీ వాసాల సతీష్
- మతోన్మాదులపై చట్టపర చర్యలు చేపట్టాలి : ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



### కులం పేరుతో దాడిని సహించం ..

**- బక్కి వెంకటయ్య, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్**

కులం మతం పేరుతో ఆర్ఎస్ఎస్ విశ్వహిందూ పరిషత్ బిజెపి నాయకులు మారణ హోమం సృష్టిస్తే సహించబోమని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని దాడి చేయడం దుర్మార్గపు చర్య అని తీవ్రంగా ఖండించారు. సంబంధిత బాధ్యులం దరిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్ష పడేలా ఎస్సీ ఎస్టీ కమిషన్ కృషి చేస్తుందని అన్నారు. ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

### మతోన్మాద శక్తులు దాడి చేయడం సరికాదు

**- ఖండించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**

దేవుడు విగ్రహాన్ని అవమానించాడని ఎల్లదాస్ నగర్ కిందిన మత్సింతులు దళితుడైన అజయ్ అనే యువకుడి పై మతోన్మాద శక్తులు దాడి చేయడం సరికాదని శనివారం ఓ ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. దేవుడు విగ్రహాన్ని అవమానిస్తే వెంటనే సదరు యువకుని పోలీసులకు అప్పగించాలి కానీ యువకుడ్ని పాలతో కట్టేసి కొట్టడమే కాకుండా ప్రధాన రహదారిపై ఊరేగిస్తూ బట్టలు ఊడదీయడం దాడి చేయడం ఏమిటని ప్రశ్నించారు. వందేమాతరం అంటేనే దేశంలో ఉండాలని మతోన్మాద శక్తులు నినాదాలు చేయడం అభ్యంతరకరమన్నారు. ఈ ఘటనపై పోలీసులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి దాడికి పాల్పడిన మతోన్మాద శక్తులపై కఠిన చర్యలు చేపట్టాలని ఇలాంటి సంఘటనలు మరోసారి జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

### చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే హక్కు వారికి ఎక్కడిది

**- కత్తుల భాస్కర్ రెడ్డి, సిపిఐ డివిజన్ కమిటీ**

ఊపిరి అజయ్ అనే మతిస్థిమితం లేని దళిత యువకుడ్ని బట్టలు ఊడదీసి ఊరేగింపు నిర్వహించిన వ్యక్తులందరిపై సమగ్ర విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని, ఎవరైనా ఏదైనా తప్పు చేసినప్పుడు శిక్షించడానికి చట్టాలు న్యాయస్థానం ఉన్నాయన్నారు. ఉత్తరప్రదేశ్ తరహాలో తెలంగాణ రాష్ట్రంలో కూడా బిజెపి ఆర్ఎస్ఎస్ మూకాలు ఇలాంటి దాడులకు పాల్పడడం దుర్మార్గమైన చర్య అని మాతోన్మాద శక్తుల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు.

చేర్యాల (జనంసాక్షి) మే 03 : మతిస్థిమితం లేని ఓ దళిత యువకుడిపై దాడిచేసిన ఘటనలో ఏడుగురిని పోలీసులు రిమాండ్ చేశారు. జనంసాక్షిలో శనివా రం ప్రచురితమైన కథనంతో అధికార యంత్రాంగం కదిలింది. పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని, ఘటనకు కారణమైన మరికొందరి కోసం ఆరా తీస్తున్నారు. హనుమాన్ దేవాలయంలో అపవిత్రం చేశాడనే నెపంతో ఆర్ఎస్ఎస్ విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్, బిజెపికి సంబంధించిన కొంతమంది వ్యక్తులు మతిస్థిమితం లేని దళిత యువకున్ని నగ్నంగా ఊరేగించిన విషయం విదితమే. కాళ్లు చేతులను తాళ్లతో గుడి గోడకు కట్టేసి దాడి చేసిన మానవీయ ఘటనపై జనంసాక్షి దినపత్రికలో శనివారం ప్రత్యేక కథనం ప్రచురించడంతో అధికారులు, ప్రభుత్వ యంత్రాంగం కదిలి చర్యలు చేపట్టారు. హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్ మండలంలోని వేచరేణి గ్రామ పరిధిలోని ఎల్లదాస్ నగర్ గ్రామంలో పర్యటించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి గ్రామంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ పరామర్శ కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సనవాల ప్రసాద్, డీహెచ్ పీఎస్ జిల్లా అధ్యక్షులు రామగల్ల నరేష్, బేడా బుడగ జంగాల హక్కుల సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు చింతల రాజలింగం, షెడ్యూల్ కులాల జిల్లా అధ్యక్షుడు బుట్టి బిక్షపతి, పీడీఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వీ శ్రీకాంత్, టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు భూమిగారి రాజేందర్, కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అభినవ్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర నాయకులు సత్తయ్య, దళిత సేన జిల్లా నాయకులు చంద్రబాను, వివిధ దళిత సంఘాల నాయకులు పులి కల్పన, ఏగొండ స్వామి, మల్లిగారి శ్రీనివాస్, బైరి వెంకటేశం, ఏగొండ వేణు, భీం శేఖర్, చందా శ్రీకాంత్, భూమిగారి దామోదర్, శ్రీనివాస్, రాజలింగం, నూనె సంపత్, పాల్గొన్నారు.



కొమురవెల్లి పోలీస్ స్టేషన్‌లో ఉన్న బాధితుడు అజయ్ కుమార్ ను పరామర్శించేందుకు వెళ్లిన దళిత సంఘాల నాయకులు

## ఆస్ట్రేలియా ప్రధానిగా ఆంథోని ఆల్బనీస్..

ఆయన రికార్డు సృష్టించారు. మరో మూడేళ్లపాటు పదవిలో కొనసాగనున్నారు. ఈ క్రమంలోనే ప్రతిపక్ష నేత పీటర్ డట్టన్ ఎన్నికల్లో ఓటమిని అంగీకరించారు. తాము సరిగ్గా రాణించలేదని, ఫలితాల్లో ఈ విషయం స్పష్టమైందని చెప్పారు. ప్రతినిధుల సభలోని 150 స్థానాలకు శనివారం ఎన్నికలు నిర్వహించారు. ఓట్ల లెక్కింపు క్రమంలో అధికార లేబర్ పార్టీ ఇప్పటికే 86 స్థానాల్లో విజయం సాధించి.. మెజార్టీ మార్కు (76) దాటేసింది. ద్రవ్యోల్బణం, ఇంధన విధానాలు, ఇళ్ల కొరత, వడ్డీ రేట్లలో పెరుగుదల వంటి సమస్యలే ప్రధాన అంశాలుగా ఎన్నికలు సాగాయి. ఓటింగ్ అనంతరం.. ఆల్బనీస్ సర్కారే మరోసారి అధికారంలోకి వచ్చే అవకాశం ఉందనే అంచనాలు వెలువడ్డాయి. 2022 నుంచి ప్రధానిగా ఉన్న ఆయన.. మరో మూడేళ్లపాటు ఆ పదవిలో కొనసాగనున్నారు. ప్రపం చవ్యాప్తంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్న ప్రస్తుత సమయంలో.. ఆస్ట్రేలి యన్లు ఆశావాదం, దృఢ సంకల్పాన్ని ఎంచుకున్నారని అన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌తో ఆలస్యం

- సన్నం బియ్యం పంపిణీపై మంత్రి పొన్నం వెల్లడి
- హిమాయత్ నగర్‌లో బియ్యం పంపిణీ ప్రారంభించిన మంత్రి



హైదరాబాద్, మే 3 (జనంసాక్షి) : ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వల్లే హైదరాబాద్‌లో రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ ఆలస్యమైందని హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హిమాయత్ నగర్ ఆదర్శ బస్తీలో పౌరసరఫరాల దుకాణం 602లో లబ్ధిదారులకు సన్న బియ్యం ఆయన సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం నారాయణగూడ గాంధీ కుటీర్ వద్ద సన్న బియ్యం లబ్ధిదారుడు ఇంట్లో భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. భారతదేశంలో మొదటిసారి ధనవంతుడు, పేదవాడు అనే తేడా లేకుండా.. అందరూ సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉగాది పండగ నుంచి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయమని.. ఈ పథకం పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. ఎన్నికల కోడ్ వల్ల ఏప్రిల్ నెలలో సన్న బియ్యం పంపిణీ చేయలేదన్నారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి హైదరాబాద్‌లోని 653 రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించామని తెలిపారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు ఇవ్వలేదని.. కనీసం మార్పులు చేర్పులు కూడా చేయలేదని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం కుల గణన సర్వే, ప్రజా వాణి అప్లికేషన్, రెగ్యులర్‌గా ఎమ్మార్వో ఆఫీస్‌ల నుంచి వచ్చిన అప్లికేషన్‌ల ద్వారా రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియ జరుగుతుందన్నారు. హైదరాబాద్ సమగ్ర అభివృద్ధిపై ముందుకు వెళ్తామన్నారు. హైదరాబాద్ ప్రజలు ఈ సన్న బియ్యం పథకాన్ని ఉపయోగించుకొని ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

# నీట్ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

- భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): నీట్ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన నీట్ పరీక్షా కేంద్రాలను ఎస్పి కిరణ్ ఖరేతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో నీట్ పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. డిగ్రీ కళాశాలలో 240 మంది, జూనియర్ కళాశాలల్లో 105 మంది మొత్తం 345 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు తెలిపారు. అభ్యర్థులను రెండంచెల నిశిత తనిఖీ తరువాత పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించాలని సూచించారు. విద్యుత్ అతరాయం లేకుండా నిరాటంకంగా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. ఎండ వేడిమి దృష్ట్యా పరీక్షా కేంద్రాల్లో అత్యవసర వైద్య సేవలతో పాటు ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. అత్యవసర సేవలకు గాను అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని సూచించారు. అభ్యర్థులకు చల్లటి మంచినీరు అందించాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో వ్యర్థాలు లేకుండా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి, పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి హాజరు కావాలని సూచించారు. ఈ నెల 4న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష నిర్వహణ ఉంటుందని, ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 నిమిషాల వరకు పరీక్ష కేంద్రాల్లోకి అభ్యర్థులను అనుమతిస్తారని తెలిపారు. మధ్యాహ్నం 1.30 నిమిషాల తర్వాత గేట్ మూసి వేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష నిర్వహణలో భాగంగా అభ్యర్థులు, సిబ్బంది పరీక్ష కేంద్రాల్లోకి సెల్ ఫోన్, ట్యాబ్లెట్, బ్లూటూత్, స్మార్ట్ వాచ్, ఇయర్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ తీసుకురాకూడదని, వాటికి ఎలాంటి అనుమతి లేదని, షూస్, బెల్ట్, ఆభరణాలు ధరించవద్దని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా పకడ్బందీగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సీసీ టీవీ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి పరీక్షను క్షుణ్ణంగా పర్యవేక్షించాలని అన్నారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డ్ ప్రింట్ తీసుకొని పరీక్ష కేంద్రాలకు రావాలని, అడ్మిట్ కార్డు లేకుండా పరీక్ష కేంద్రంలోకి అనుమతించరని, పరీక్ష హాల్ ఇన్విజిలేటర్ ఒక కాపీ అడ్మిట్ కార్డ్ కలెక్ట్ చేసుకుంటారని, అభ్యర్థులు రెండు కాపీలు తీసుకుని రావాలని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు ముందుగానే నీట్ ప్రవేశ పరీక్ష అడ్మిట్ కార్డ్ లను డౌన్ లోడ్ చేసుకోవాలని ఆయన సూచించారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డు, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, పోస్ట్ కార్డు సైజు ఫోటో, ఫోటోతో కూడిన ఒరిజినల్ గుర్తింపు కార్డు (ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, రేషన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ ఫోటో) తప్పనిసరిగా వెంట తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్నం 1.30 గంటలకు పరీక్ష కేంద్రం గేట్ మూసివేస్తామని, గేటు మూసిన తర్వాత ఎవ్వరిని లోపలికి అనుమతించరని, అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. పరిక్షా కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, సమీపంలోని జిరాక్స్ కేంద్రాలు మూసేయ్యాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకన్న, పర్యవేక్షక అధికారులు ఆర్ శ్రీధర్, బి.బాలు నాయక్, తహసీల్దార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

- కులగణన అంతా తప్పుల తడక వ్యవహారం
- మండిపడ్డ ఎంపి డికె అరుణ




మహబూబ్‌నగర్, మే3 (జనంసాక్షి) : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ హామీలు కూడా పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ అన్నారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో ఎంపీ డీకే అరుణ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ..ప్రజల ఆకాంక్ష మేరకు బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన తప్పుడు కులగణన అని విమర్శించారు. కేవలం ఎన్నికల కోసమే కులగణన అనే మాట మాట్లాడారని చెప్పారు. ప్రజల విశ్వాసాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కోల్పోయిందని ఎంపీ డీకే అరుణ విమర్శించారు. మొట్టమొదటి కులగణన 1931లో జరిగిందని ఎంపీ డీకే అరుణ గుర్తుచేశారు. ముస్లింలని బీసీ జాబితాలో చేర్చడం అంటే నిజమైన బీసీలను మోసం చేయడమేనని అన్నారు. 2026లో డీ లిమి-టె-షన్‌కి వెళ్తున్నామని అన్నారు. బీసీలు, ఓసీలకు నిజమైన న్యాయం చేసేది కేవలం ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాత్రమేనని చెప్పారు. జనగణనతో పాటు-కులగణన చేయడం ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఒక గొప్ప సంకల్పమని అన్నారు. పార్టీలకు సంబంధం లేకుండా ప్రతి ఒక పేద కుటు-ంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యేలతో పాటు-గా ఎంపీలకు కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో కోటాను కల్పించాలని.. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాస్తానని ఎంపీ డీకే అరుణ వెల్లడించారు.

# బడుగువర్గాల ఆశాజ్యోతి దామోదరం

- 7న సంజీవయ్య వర్ధంతి వేడుకలు: విహెచ్



హైదరాబాద్, మే3 (జనంసాక్షి) : బడుగు బలహీనవర్గాలకు చెందిన నేత దామోదర సంజీవయ్య అని మాజీ ఎంపి వీ. హనుమంతురావు కొనియాడారు. శనివారం నాడు హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో వీహెచ్ మీడియాతో మాట్లాడారు. మే 7వ తేదీన దామోదర సంజీవయ్య వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించడానికి పార్టీ ముఖ్య నేతలు అంతా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. దామోదర సంజీవయ్య వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహా ఆవిష్కరణ కోసం అదే రోజు వారి గ్రామానికి వెళ్తున్నానని తెలిపారు. సొంత ఇల్లు లేని ఏ-కై-క ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య అని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా దామోదర సంజీవయ్య అందించిన సేవలు వెలకట్టలేనివని అన్నారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హయాంలో బలహీన వర్గాల కోసం దామోదర సంజీవయ్య ఎనలేని కృషి చేశారని ఉద్ఘాటించారు. నెక్లెస్ రోడ్డులో ఉన్న సంజీవయ్య విగ్రహానికి నివాళులు అర్పించడానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, శ్రేణులు భారీగా హాజరుకావాలని హనుమంతురావు కోరారు.

# గొర్రెల స్కామ్ నిందితులను వదలం: సీతక్క

మహబూబాబాద్, మే 3 (జనంసాక్షి) : గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో స్కీముల పేరుతో స్కాములు చేసిన వారిని వదలమని మంత్రి సీతక్క హెచ్చరించారు. గొర్లు, చేపల పథకంలో సహా ఎందులో అవినీతి జరిగినా వదలమని అన్నారు. శనివారం కొత్తగూడ మండలం బత్తులపల్లిలో మంత్రి సీతక్క పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. గొర్రెల పంపిణీ స్కీములో డబ్బులు తీసుకున్న వారిని ముక్కుపిండి వసూల్ చేస్తామని అన్నారు. తమ ప్రభుత్వంలో ఈ గొర్రెల పథకాన్ని వినుత్నగా అమలు చేస్తామని ప్రకటించారు. రామప్ప వరల్డ్ హెరిటేజ్ కాబట్టి ప్రపంచ దేశాల సుందరీమణులను ఆహ్వానిస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# భీమవరంలో మతిస్థిమితం లేని వ్యక్తి హల్‌చల్

- కత్తితో పీకకోసుకుని బలవన్మరణం

భీమవరం, మే3 (జనంసాక్షి) : భీమవరంలో ఓ మతిస్థిమితం లేని వ్యక్తి రోడ్డుపై హల్‌చల్ చేశాడు. అతడు చేస్తున్న పని చూస్తి అంతా అవాక్కయ్యారు. ఏం జరుగుతుందో తెలిసే లోపే అతడు రక్తపుమడుగులో పడి ఉన్నాడు. అతడి దగ్గరకు వెళ్లడానికి కూడా ఎవరూ సాహసం చేయలేకపోయారు. ఆ వ్యక్తి చేస్తున్న పనిని చూస్తూ కూడా ప్రజలు, స్థానికులు పట్టించుకోలేదు. చివరకు అందరూ చూస్తుండగానే ఆ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. శనివారం ఉదయం నడిరోడ్డుపై వచ్చిన మతిస్థిమితం లేని వ్యక్తి తనతో పాటు- కత్తిని తెచ్చుకున్నారు. జనాల మధ్యలో నిలబడి తన పీకను తానే కోసుకునేందుకు ప్రయత్నించాడు. ఇదంతా కూడా అక్కడే ఉన్న జనం చూస్తున్నప్పటికీ కూడా దగ్గరకు వెళ్లలేదు. అతడు చేసే పనిని చూస్తూ నిలబడ్డారే తప్ప ఆపే ప్రయత్నమూ చేయలేదు. దీంతో ఆ మతిస్థిమితం లేని వ్యక్తి నడిరోడ్డుపై పీకకోసేసుకున్నాడు. తీవ్ర రక్తస్రావం అవడంతో అపస్మారకస్థితిలోకి వెళ్లిపోయాడు. పరిస్థితి విషమించడం తో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు ఉండికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. అయితే ఆ వ్యక్తి తొలుత యనమదుర్రు డ్రైన్‌లోకి దూకగా.. అతడిని పోలీసులు రక్షించారు. ఆ తరువాత మల్లిప్లెక్స్ ఎదుట కత్తితో హల్‌చల్ చేశాడు. కాలు దగ్గర కోసుకున్నాడు కూడా. అనంతరం పీకకోసుకోవడంతో ఆ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అతడి వివరాలు సేకరించి మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించనున్నారు.

# కార్మికుల హక్కులు, సంస్థ పరిరక్షణ ఐఎన్టియుసితోనే సాధ్యం




నస్పూర్, మే 3, (జనంసాక్షి): సింగరేణి కార్మికుల హక్కులు,సంస్థ పరిరక్షణ ఐఎన్టియుసి యూనియన్ తో మాత్రమే సాధ్యమని ఐఎన్టియుసి కేంద్ర ఉపాధ్యక్షుడు,శ్రీరాంపూర్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు అన్నారు. శనివారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కె 5 గని ప్రాంగణంలో 78వ ఐఎన్టియుసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రమశక్తి అవార్డు గ్రహీత సిహెచ్ భీమ్ రావు, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గరిగె స్వామి ఐఎన్టియుసి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెట్టి శంకర్ రావు మాట్లాడారు. కార్మికుల హక్కులు,సంక్షేమం కోసం ఎన్నో పోరాటాలు చేసి హక్కులు సాధించిన ఏకైక కార్మిక సంఘం ఐఎన్టీయూసీ మాత్రమేనని తెలిపారు. కార్మికుల హక్కుల కోసం వారి జీవితాలను అంకితం చేసిన ఆదర్శ మహనీయులు సంజీవరెడ్డి,జనక్ ప్రసాద్ లు అని కొనియాడారు. ఐఎన్టియుసి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ ఇద్దరు మహనీయులను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ఒకరు కార్మిక చట్టాల రూపకర్పణలో కీలక పాత్ర పోషిస్తే, మరొకరు కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి,సమస్యలను పరిష్కరించే వారిని, సమస్యల పరిష్కారంలో వారి కృషి అమోఘమైనదని అన్నారు.రానున్న రోజుల్లో ఐఎన్టీయూసీని మరింత బలమైన కార్మిక సంఘంగా నిర్మించడం కోసం వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి డిప్యూటీ ప్రధాన కార్యదర్శిలు పేరం రమేష్,ల్యాగల శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి బి రవి, జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింగ్,ఫిట్ కార్యదర్శి నంబయ్య,అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శులు మహేష్ రెడ్డి,శ్రీను,రవి తదితరులు పాల్గొన్నారు.

# సింధూ జలాలను మళ్లిస్తే ఊరుకోం

- అందుకోసం చేపట్టిన ఏ నిర్మాణన్నైనా పేల్చేస్తాం
- పాక్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ ప్రేలాపనలు
- ఉద్రిక్తతల వేళ పాక్ క్షిపణి ప్రయోగం

మంత్రి ఖ్వాజా ఆసిఫ్ ప్రేలాపనలు చేశారు. సింధూ జలాలను మళ్లించేందుకు భారత్ ఏ నిర్మాణం చేపట్టినా ధ్వంసం చేస్తామంటూ అవాకులు చవాకులు పేలారు. ఈ మేరకు ఓ మీడియా సంస్థతో మాట్లాడారు. పహల్గాంలోని బైసరన్ లోయలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇలా ఇరు దేశాల మధ్య వైషమ్యాలు తారస్థాయికి చేరిన సందర్భాలనేకం. అయితే ఇందుకు ప్రతిగా నదీ జలాల ఒప్పందాన్ని పక్కన పెట్టడం ఇదే ప్రథమం. పాకిస్థాన్ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థపై ఇది తీవ్ర ప్రభావం చూపనుందని, దీర్ఘకాలిక ప్రభావం పడనుందని నిపుణులు అంటున్నారు. ఈ ఒప్పందం నిలిపివేత పాక్ నేతలు పలుమార్లు భారత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. పాక్ మాజీ విదేశాంగ మంత్రి, పాక్ పీపుల్స్ పార్టీ చీఫ్ భిలావల్ భుట్టో జర్దారీ నోరు పారేసుకున్న సంగతి తెలిసిందే. సింధూ నదిలో నీరు పారకపోతే.. రక్తం పారుతుందంటూ ఆయన రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. సింధూ నది తమదేనని, ఆ నాగరికతకు నిజమైన సంరక్షకులం తామేనంటూ మాట్లాడారు.

## పాక్ క్షిపణి ప్రయోగం

పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో భూతలం నుంచి భూతలం పైకి తాము 450 కి.మీ. రేంజ్ అబ్దాలి వెపన్ సిస్టమ్ క్షిపణిని విజయవంతంగా ప్రయోగించినట్లు ఇస్లామాబాద్ పేర్కొంది. 'ఇండస్' కసరత్తుల్లో భాగంగా దానిని ప్రయోగించినట్లు వెల్లడిరచింది. సైనికుల కార్యాచరణ, సంసిద్ధతను నిర్ధ రించడం.. క్షిపణుల అధునాతన నావిగేషన్ వ్యవస్థ సహా కీలకమైన సాంకేతిక పరిమితులను ధ్రువీకరించడమే లక్ష్యంగా ఈ ప్రయోగం చేపట్టినట్లు తెలిపింది. ఏప్రిల్ 24, 25 తేదీల్లో కరాచీ తీరం వెంబడి ఎకనామిక్ ఎక్స్‌క్లూజివ్ జోన్‌లో భూతలం నుంచి భూతలం పైకి క్షిపణి ప్రయోగాలు నిర్వహించేందుకు పాకిస్థాన్ నోటిఫికేషన్ జారీ చేసింది. అనంతరం ఏప్రిల్ 26-27 మధ్య మరోసారి అలాంటి ప్రకటనే చేసిందని.. తాజాగా ఏప్రిల్ 30- మే 2 మధ్య మరోసారి పరీక్షలు చేపడుతున్నట్లు ప్రకటించింది. అయితే పాక్ తరచూ ఇటువంటి ప్రకటనలు చేస్తూ.. భారత్‌ను రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తోందని భారత రక్షణశాఖ అధికారులు మండిపడ్డారు. పహల్గాం దాడి తరువాత భారత ప్రభుత్వం పాక్‌తో సంబంధాలను తెంచుకోవడానికి అనేక కీలక నిర్ణయాలు తీసుకుంది. దీంతో తొమ్మిది రోజులుగా వాస్తవాధీన రేఖ వెంబడి పాక్ సైన్యం వరుసగా కాల్పులు జరుపుతోంది. ఉగ్రదాడి అనంతరం భారత్ తమపై ప్రతీకార దాడి చేసే అవకాశం ఉందని పాక్ మంత్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్కడి ప్రభుత్వం తమ సరిహద్దులో భారీ స్థాయిలో సైన్యాన్ని మోహరిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు గగనతల రక్షణ, ఫిరంగి వ్యవస్థలను సిద్ధం చేస్తున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. రాజస్థాన్‌లోని బాడ్‌మెర్‌లోని లాంగేవాలా సెక్టార్‌కు అటువైపు ఉన్న ప్రాంతంలో రాడార్, ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను పాక్ అప్రమత్తం చేసినట్లు సమాచారం.

# బుగ్గమఠం భూముల సర్వే

తిరుపతి, మే3 (జనంసాక్షి) : తిరుపతిలో బుగ్గమఠం భూముల సర్వేను అధికారులు చేపట్టారు. ఈ సర్వేలో డిస్ట్రిక్ట్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ల్యాండ్ సర్వేయర్ చిట్టిబాబు, దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. 16వ ఆర్థిక సంఘం పర్యటన దృష్ట్యా గత నెలలో సర్వే వాయిదా పడిన విషయం తెలిసిందే. ఆక్రమిత బుగ్గమఠం భూముల సర్వే కోసం గత నెల 11న దేవాదాయ శాఖ నోటీసులు ఇచ్చింది. మాజీ మంత్రి పెద్దిరెడ్డితోపాటు-మరో నలుగురికి నోటీసులు ఇచ్చారు. సర్వే నంబర్లలో 3.88 ఎకరాలు ఆక్రమించినట్లు నోటీసులు అందించారు. అయితే.. ఆ భూములతో తనకు సంబంధం లేదని మాజీ మంత్రి పెద్దిరెడ్డి పేర్కొన్నారు. తన సోదరుడు ద్వారకానాథరెడ్డి కొనుగోలు చేశారని చెప్పారు.

# పత్తి కొనుగోళ్లలో రూ.3వేల కోట్ల కుంభకోణం

- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపణ

హైదరాబాద్, మే3 (జనంసాక్షి) : పత్తి కొనుగోళ్లలో రూ.3వేల కోట్ల కుంభకోణం జరిగిందని బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. పత్తి కొనుగోళ్ల కుంభకోణంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హస్తం ఉందని విమర్శించారు. రైతులు క్వింటాకు రూ.2వేలు నష్టపోయారని అన్నారు. తెలంగాణ భవన్‌లో శనివారం నాడు మీడియాతో సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. రైతు దగ్గర క్వింటాల్ పత్తిని రూ.5వేలకు కొనుగోలు చేసి... బ్రోకర్లు రూ.7 వేలకు పైగా దండుకున్నారని పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. పత్తి కొనుగోళ్ల వ్యవహారాన్ని సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని పెద్ది సుదర్శన్ రెడ్డి కోరారు. సీసీఐ, మార్కెటింగ్ అధికారులు పత్తి రైతులను మోసం చేశారని ఆరోపించారు. పత్తి కొనుగోళ్లను సీసీఐ ఆలస్యం చేయటంతోనే.. రైతులు నష్టపోయారని చెప్పారు. కేవలం 20శాతం మంది రైతులే సీసీఐకు పంటను అమ్ముకున్నారని అన్నారు. మిగిలిన పంటను కాంగ్రెస్ నేతలు సిండికేట్‌గా ఏర్పడి.. సీసీఐకు అమ్ముకున్నారని ఆరోపణలు చేశారు. దీపావళి సందర్భంగా.. హైదరాబాద్‌లోని ఓ హోటల్లో సీసీఐ అధికారులు, ట్రేడర్ల మధ్య జరిగిన రహస్య సమావేశంలో ఈ కుంభకోణానికి బీజం పడిందని పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపణలు చేశారు.

## పర్యావరణ రక్షణ



కాలుష్యపు వలయంలో
ప్రకృతి విలవిలలాడుతోంది
పొగ మంచు తెరల నడుమ
నగరం మసిబారిపోయింది
ఉదయించే సూర్యబింబం
పొగ గొట్టాల మధ్యన
ఇరుక్కుపోయి కనిపిస్తోంది

చెట్ల పోషణకై
చేయుతనివ్వాల్సిన చేయి
గొడ్డలికి సానపడుతుంటే
కొమ్మ రెమ్మ తల్లడిల్లి పోయింది
చిల్లులు పడిన ఓజోన్ పొర
పలుచనపడి అంగలార్చుతుంటే
మానవలోకం పట్టనట్టు కూర్చుంది

ధూళితో సమాజం
నిండిపోతూ మునిగిపోతుంటే
తీరు మారని వ్యవస్థ
మౌనంగా వుండిపోయింది
ప్లాస్టిక్ కవర్ దే హవా నడుస్తుంటే
పేగుల గోల నింగినంటింది
అనారోగ్యం మీసం మెలేసింది


ఇంటింటా ఒక చెట్టు
పూతలతో పునీతమవ్వాలి
కాయలతో అలరించాలి
స్వేచ్ఛా వాయువు వెదజల్లాలి
పొగ లేని దారుల్లో
అడుగుల్ని కదపాలి
కాలుష్యపు నివారణ కోసం
చేయి చేయి కలపాలి

చెట్లను నరికే తీరును మరిచి
వనాల రక్షణకై కలిసి నడవాలి
జనాల సంరక్షణకై పాటు పడాలి
మూగ జీవుల వ్యధలు తీరాలి
పంచభూతాల నిలకడలో
స్వచ్ఛమైన కదలికలు రావాలి
పర్యావరణాన్ని కాపాడాలి

**నరెద్దుల రాజారెడ్డి**
**సెల్ : 9666016636**

# మరో సామాజిక విప్లవం-జనగణనలో కులగణన

చరిత్ర అన్నివేళలా ఒకేలా ఉండదు, కాలమాన పరిస్థితులకు తగ్గట్లు మారుతూ ఉంటుంది.కారల్ మార్క్స్ చెప్పినట్లు చరిత్ర అంటే వర్గ పోరాటమే.19వ శతాబ్దంలో సాంఘిక సంస్కరణ ఉద్యమం,20 శతాబ్దంలో జాతీయ స్వాతంత్ర్య పోరాటం,ప్రాంతీయ అస్తిత్వ ఉద్యమాలు,ప్రస్తుతం 21వ శతాబ్దంలో రాజకీయ,సామాజిక,ఆర్థిక రంగాల్లో సరియైన ప్రాతినిధ్యం లేకపోవడాన్ని ప్రశ్నిస్తూ జనగణనలో కులగణనకై ఉద్యమం.ఇలా ఆయా కాలాల్లో ఆయా ఉద్యమాలు సమాజంపై ప్రభావాన్ని చూపుతూ చరిత్రగా నిలిచిపోయాయి.



**చాలాకాలంగా కులగణన డిమాండ్**

జనగణనలో కులగణన చేయాలనే డిమాండ్ చాలా కాలంగా ఉంది. 1931 జనాభా లెక్కల నేపథ్యంలో జనగణనలో కుల గణన చేయాలనే ప్రతిపాదన 1951 జనాభా లెక్కల సందర్భంగా ముందుకొచ్చినప్పటికీ కేవలం ఎస్సీ,ఎస్టీల జనాభాను మాత్రమే లెక్కించాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది.

మొదటి బీసీ కమిషన్ కాక కాళేశ్వర్ కమిషన్ సందర్భంగా, రెండవ బీసీ కమిషన్ మండల కమిషన్ సందర్భంగా జనగణలో కులగణన చర్చకు వచ్చింది. అయినా కేంద్రం ప్రభుత్వం ఒప్పుకోలేదు. ఇందిరా సహాని కేసులో సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో జనగణలో కుల గణన డిమాండ్ మరోసారి ముందుకొచ్చింది.జనగణనలో

కులగణన కై డిమాండ్ ఎన్నిసార్లు ముందుకొచ్చిన కేంద్రం మాత్రం జనగణనలో కులగణన వల్ల దేశ ఐక్యత దెబ్బతింటుదని తోసి పుచ్చుతూ వచ్చింది. భాషా సంయుక్త రాష్ట్రాల విషయంలో కూడా ఈ రకమైన అభిప్రాయంతో అప్పటి నెహ్రూ ప్రభుత్వం ఉన్నప్పటికీ తప్పని పరిస్థితుల్లో భాష సంయుక్త రాష్ట్రాలు ఏర్పాటు అయ్యాయి. 70 సంవత్సరాల భాష సంయుక్త రాష్ట్రాల చరిత్రలులో దేశాన్ని విచ్ఛిన్నం చేయగల అనైక్యత ఎక్కడ సంభవించలేదని చెప్పవచ్చు. అంటే ఒక విషయంపై మనలో చాలా కాలంగా గూడు కట్టుకున్న ఆలోచనలు వాస్తవం కాదని తేలిపోయింది.

**ఈ ఘనత కాంగ్రెస్, ప్రాంతీయ పార్టీలు, తెలంగాణ రాష్ట్రానిదే..**

జనగణనలో కులగణన చేయాలనే డిమాండ్ వచ్చినప్పుడల్లా తోసిపుచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదే. అయినప్పటికీ 2011లో కాంగ్రెస్ ఆధ్వర్యంలోని యూపీఏ ప్రభుత్వము గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సామాజిక,ఆర్థిక,కుల గణన చేయడం జనగణలో కులగణనకు మొదటి మెట్టుగా చెప్పవచ్చు.ఎన్డీఏ ప్రభుత్వం జన గణనలో కుల గణనని వ్యతిరేకించినప్పటికీ ప్రస్తుతం నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ పరిణామం. అయితే ఈ ఘనత మాత్రం దేశవ్యాప్తంగా ఈ వాదాన్ని చర్చకు తెచ్చిన కాంగ్రెస్ పార్టీది,ఆయా రాష్ట్రాల్లో జనగణనలో కులగణనకై డిమాండ్ చేసిన డీఎంకే,ఎస్పీ,ఆర్జెడి లాంటి ప్రాంతీయ పార్టీలది,కులగణన చేయడమే కాదు, విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తూ శాసనసభ చట్టం చేసిన తెలంగాణ రాష్ట్రాన్నిదే. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో కులగణనకు డిమాండ్ చేయడం,కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా కుల గణనకు వాగ్దానం చేయడం,రాష్ట్రంలో కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించడం,బీసీ సంఘాల ఒత్తిడి నేపథ్యంలో కుల గణన జరగడం,విద్యా ఉద్యోగ స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల పెంపుకై శాసనసభ చట్టం చేస్తూ కేంద్రానికి పంపడం చకచగా జరిగిపోయాయి. 42శాతం రిజర్వేషన్లు అమలు కోసం బీసీ సంఘాలు ఢిల్లీలో "జంతర్ మంతర్"వద్ద డిమాండ్ చేయడంతో కులగణనపై కేంద్రం ఆలోచనలో మార్పు వచ్చిండోచ్చు.కర్ణాటక,తెలంగాణ తోపాటు బీహార్ లాంటి రాష్ట్రాలు కులగణన పూర్తి చేయడం దేశంలో చాలా రాష్ట్రాల్లో కులగణనకై డిమాండ్లు వినిపించడంతో ఒక్కసారిగా కేంద్రం పునరాలోచనలో పడి ఉండవచ్చు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు రాజ్యాంగ సభలో చివరి ఉపన్యాసంలో మాట్లాడిన మాటలు కూడా కేంద్ర ప్రభుత్వంపై ప్రభావాన్ని చూపి ఉండవచ్చు. "ఒక వ్యక్తికి ఒక ఓటు,ఒక ఓటుకు ఒక విలువ ద్వారా 26 జనవరి 1950 నుంచి మనం రాజకీయ సమానత్వంలోకి అడుగు పెట్టబోతున్నాం. కానీ కొన్ని వందల సంవత్సరాలుగా మన దేశంలో ఉన్న ఆచార,సంప్రదాయాలు మన సమాజంలో సామాజిక,ఆర్థికంగా సమానత్వం సాధించుటకు ప్రతిబంధకాలుగా ఉన్నాయి.రానున్న ప్రభుత్వాలు ఆ ప్రతిబంధకాలను తొలగిస్తూ సామాజిక,ఆర్థిక సమానత్వానికై ప్రయత్నించాలి. సామాజిక,ఆర్థిక సమానత్వం సాధించని నాడు పీడిత ప్రజలు ఈ రాజ్యాంగ సభ కష్టపడి నిర్మించిన రాజకీయ ప్రజాస్వామిక వ్యవస్థను కుప్పకూలుస్తారు అని హెచ్చరించారు". ఈ 78 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో మెజార్టీ వర్గాలైన బీసీ ప్రజలకు విద్య, ఉద్యోగ, రాజకీయ సామాజిక,ఆర్థిక రంగాల్లో సమానత్వం చేకూర లేదనే చెప్పవచ్చు. ఒక వ్యక్తి ఒక ఓటు, ఒక ఓటుకు ఒక విలువ ద్వారా రాజకీయ సమానత్వం ఉన్నట్లు కనబడిన,ఆర్థిక అసమానతలు,ఓటు హక్కును నిజాయితీగా ఉపయోగించుకోలేని పరిస్థితుల వల్ల అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం గల రాజకీయ సమానత్వం ఇప్పటికీ సాధ్యం కాలేదు. దీనికి తోడు రాత్రికి రాత్రి ఈడబ్ల్యూ రిజర్వేషన్ తీసుకొచ్చిన కేంద్రంపై

> **చరిత్ర అన్నివేళలా ఒకేలా ఉండదు, కాలమాన పరిస్థితులకు తగ్గట్లు మారుతూ ఉంటుంది.కారల్ మార్క్స్ చెప్పినట్లు చరిత్ర అంటే వర్గ పోరాటమే.19వ శతాబ్దంలో సాంఘిక సంస్కరణ ఉద్యమం,20 శతాబ్దంలో జాతీయ స్వాతంత్ర్య పోరాటం,ప్రాంతీయ అస్తిత్వ ఉద్యమాలు,ప్రస్తుతం 21వ శతాబ్దంలో రాజకీయ,సామాజిక,ఆర్థిక రంగాల్లో సరియైన ప్రాతినిధ్యం లేకపోవడాన్ని ప్రశ్నిస్తూ జనగణనలో కులగణనకై ఉద్యమం.ఇలా ఆయా కాలాల్లో ఆయా ఉద్యమాలు సమాజంపై ప్రభావాన్ని చూపుతూ చరిత్రగా నిలిచిపోయాయి.**

దేశవ్యాప్తంగా బీసీలందరూ అసంతృప్తితో ఉన్నారు.గత పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ తగ్గడం, రానున్న బీహార్,పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో జనగణలో కులగణననే ప్రధాన ప్రచారంశంగా ఉండడంతో కేంద్రం ఆలోచన మారి ఉండవచ్చు. సామాజిక, రాజకీయ, ఆర్థిక సమానత్వం సాధించాలంటే దేశవ్యాప్తంగా డిమాండ్‌గా వస్తున్న జనగణనలో కులగణన ఒక్కడే పరిష్కార మార్గంగా కేంద్రం భావించి ఉండవచ్చు.

**ఇల్లు అలుకగానే పండగా కాదు**

జనగణలో కుల గణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడాన్ని స్వాగతించాల్సిందే.అయితే ఇల్లు అలుకగానే పండుగా కాదన్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వెంబడి సంబరపడిపోకూడదు.రానున్న జనగణనలో కులగణనకై కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న మార్గదర్శకాలను బీసీ సమాజం నిశితంగా గమనించాలి.జనగణనలో కులగణన చేస్తే సరిపోదు.కులగణన రిపోర్టు కనుగుణంగా మండల కమిషన్ సూచించిన 40 సిఫారసులను అమలు చేయాలి. సామాజిక,రాజకీయ,ఆర్థిక,విద్య ఉద్యోగ రంగాల్లో సమానత్వం సాధించే దిశగా తగిన చర్యలు తీసుకోవాలి.అప్పుడే జనగణనలో కులగణన చేపట్టినదానికి సార్థకత చేకూరుతుంది.రాజ్యాంగ సభలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు ఆశించిన రాజకీయ,సామాజిక,ఆర్థిక సమానత్వం సాధించబడుతుంది.



**జుర్రు నారాయణ యాదవ్**
**రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,**
**తెలంగాణ టీచర్స్ యూనియన్**
**9494019270**

# ఒకచేత కవనం.. మరోచేత వ్యాఖ్యానం గోపాల్, అనంతాచార్య జంటపయనం

**అర్జునుడు రెండు చేతులా బాణాలు వేయడంతో ఆయనకు సవ్యసాచి అనే పేరు వచ్చింది. కరీంనగర్‌లో ఇద్దరు సవ్యసాచులున్నారు. వారే మాడిశెట్టి గోపాల్, కే.ఎస్. అనంతచార్య. ఇద్దరూ కలిసే కవితా సంపుటి ప్రచురించారు. అదే రీతిలో జంటగా వ్యాఖ్యానాలు చేస్తూ అలరిస్తున్నారు. పెళ్లి, సాహిత్య సమావేశాలు, ప్రైవేట్ కార్యక్రమాలు.. ఏదైతేనేం గోపాల్, అనంతాచార్య వ్యాఖ్యానం ఉండాల్సిందే. అదిలేకుంటే కార్యక్రమం అలరించదన్న నమ్మకం అందరిలోనూ ఏర్పడింది. అందువల్ల ఏ కార్యక్రమం జరిగినా ఎవరో ఒకరు లేదా కలిసి కట్టుగా వ్యాఖ్యానం చేస్తున్న సందర్భాలు కోకొల్లలు.**


**(జనంసాక్షి- ప్రత్యేకప్రతినిధి, కరీంనగర్) :**




**మాడిశెట్టి.. జగజ్జెట్టి..**

1991లో సిటికేబుల్ న్యూస్ రిడర్‌గా పరిచయం అయ్యారు. కపిల్ చిట్‌ఫండ్స్ వేడుకల్లో పాల్గొనడంతో ప్రారంభమైన ఆయన వ్యాఖ్యానం రోజుకు నాలుగైదు కార్యక్రమాల్లో పాల్గొనేదాకా వెళ్లింది. అంతటితో ఆగలేదు. 2007లో సింగపూర్, మలేషియా ఉగాది ఉత్సవాల్లోనూ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. 2023లో తెలుగు యూనివర్సిటీ కీర్తి పురస్కారం అందుకున్నారు. అదే సంవత్సరం అమెరికా నాటా సభల్లో , కాలిఫోర్నియా సిలికాన్ ఆంధ్రలో వ్యాఖ్యానంతో సన్మానం పొందారు. సినీకవులు సినారే, చంద్రబోస్ ప్రశంసలను సైతం అందుకున్నారు. కరీంనగర్ ఫిల్మ్ సొసైటీ, సాహితీ గౌతమి అధ్యక్షులుగానూ పనిచేశారు. సమైక్య సాహితీ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు.




ఇంటర్మీడియెట్‌లో డాక్టర్ గోపులింగారెడ్డి పాఠాల ప్రభావంతో కవిత్వంపై మమకారం పెరిగింది. రాయడం ప్రారంభించారు. డిగ్రీలోనే సమైక్య సాహితీ పేర సాహితీ సంస్థను నెలకొల్పారు. తాను రాసిన కవితలతో 2001లో 'చెలిమి చెలిమెలు' కవితా సంపుటి వెలువరించారు. ఎల్ఐసీలో ఉద్యోగ విరమణ పొందారు.

**కేఎస్.. అంతటా ఓఎస్**

ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఆయన మొదట 2000 సంవత్సరంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలకు వ్యాఖ్యాత గా వ్యవహరించారు. అనంతరం అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన కార్యక్రమాలు , రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన సైన్స్‌ఫేర్‌లోనూ వ్యాఖ్యానం చేశారు. కవిత్వ విషయానికొస్తే 8వ తరగతి చదువుతున్నప్పుడే తన మొదటి కవిత చైతన్యం మ్యాగజైన్‌లో ప్రచురణ కావడంతో ప్రేరణ పొందారు. అప్పటినుంచి కవిత్వం రాస్తున్న తాను 2001లో మనసు నానీలు సంకలనం వెలువరించారు.

ప్రధానోపాధ్యాయులుగా ఉద్యోగ విరమణ పొందిన ఆయన ఎనిమిది పీజీ పట్టాలు పొందడం విశేషం. షార్ట్ ఫిల్మ్‌లకు పాటలు రాశారు. ఇరవై నాటకాల్లోనూ నటించిన అనుభవం ఉంది.

**అన్నింటా.. కలిసికట్టుగా..**

క్లాస్‌మేట్స్‌గా ప్రారంభమైన గోపాల్, అనంతాచార్య ప్రయాణం మైత్రి కవులుగా, వ్యాఖ్యాతలుగా పరిఢవిల్లుతోంది. జంటకవులుగా గోపాల్, అనంతాచార్య కలిసి 'మేము' కవిత సంకలనాన్ని గత సంవత్సరం వెలువరించారు. కవిత సంపుటి ముఖచిత్రంలోనే వారి ఐక్యత కొట్టొచ్చినట్లు కనబడుతుంది. రెండు కలాలు, మౌత్‌పీసులు కలిసికట్టుగా దర్శనమిస్తాయి. అది వారి విడదీయరాని బంధానికి ప్రతీకగా నిలిచిందని చెప్పొచ్చు. వ్యాఖ్యానం విషయంలో కరీంనగర్‌లో తొలితరం వ్యాఖ్యాత మంచె సత్యనారాయణ ప్రభావం తమపై ఉందని గుర్తుచేశారు. ఇద్దరూ కలిసి 2017 హైదరాబాద్‌లో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల్లో వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. వైఎస్ఆర్, కిరణ్ కుమార్ రెడ్డి, కేసీఆర్ ముఖ్యమంత్రులుగా ఉన్న సమయంలో నిర్వహించిన కార్యక్రమాల్లోనూ ఇద్దరి వ్యాఖ్యానం అలరించింది. వేములవాడలో ప్రతి ఏటా నిర్వహించే శివరాత్రి, త్యాగరాజ ఆరాధనోత్సవాల్లోనూ జంటగా పాల్గొంటున్నారు. ఇద్దరూ ఉద్యోగ విరమణ పొందటంతో కవనం, వ్యాఖ్యానానికి పూర్తి సమయం కేటాయిస్తున్నారు.

**తండ్రుల పేర పురస్కారాలు**

తండ్రుల పేర పురస్కారాలు ఇచ్చే సంస్కారం కరీంనగర్‌లో కొంతకాలంగా కొనసాగుతోంది. ఇందులో మాడిశెట్టి గోపాల్ తన తండ్రి మల్లయ్య పేర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందిస్తున్నారు. అదే రీతిలో అనంతాచార్య తన తండ్రి సంపత్ కుమారాచార్యులు పేర సంగీతంలో పురస్కారం ఇస్తున్నారు. వారికి పురస్కారాలు పుచ్చుకోవడమే కాదు, ఇవ్వడమూ తెలుసు..!






## కకావికల కలియుగం

గుడి చుట్టూ.. ముక్తికా పుణ్యలోకాల ప్రాప్తికా
కొందరు చెట్టు చుట్టూ
కొందరు గోవు చుట్టూ
పాపాలు నశిస్తాయా.. శాపాలు కృశిస్తాయా
కుజదోషమని వాదించే వాళ్ళకి
శనిదోషమని భేదించే వాళ్ళకి
సూర్యనమస్కారం
నదిని మొక్కి నీళ్ళు చల్లుకుంటే
మలినం వీడునా
స్నానించు హృదయం కల్మషం పోయేదాకా
కష్మలం వీడేదాకా
స్నానించు శరీరం శుభ్రం అయ్యేదాకా
అసూయ దూరమయ్యేదాకా
స్నానించు మెదడు స్వచ్ఛం అయ్యేదాకా
మరక చెరిగేదాకా
లోపించిన చిత్తశుద్ధితో నామాలు ధరిస్తేనేం
లోకించని భావశుద్ధితో బూడిద పూస్కుంటేనేం
చీకటి ఆవరిస్తే నకాంతికై
దుఃఖం ముంచుకొస్తే ఉపశమన బాటకై
ప్రయత్నమే.. పయనమే
మహత్తులు లేవు.. తాయత్తులు లేవు
సౌశీల్యం సంస్కారం సామాజికధర్మం వదిలేసి
భక్తిలతలతో అల్లుకుపోయేది మూఢ వీరులే
ఉల్లాసాల ఉద్రేకాల నడుమ ఉపవాస దీక్షలు
లక్షం దిశగా సాగని లక్షబిల్వదళాలతో అర్చనలు
మంగళం మాటలోనే పాటలోనే బాటలో కాదు
వందలోనూ మందలోనూ మందబుద్ధులే
భక్తిలో వినమ్రత లేదు.. ప్రేమలో పవిత్రత లేదు
క్రమబద్ధమైన జీవనగమ్యాలను ఎంచుకోక
జీవితలక్ష్యాలను ఎన్నుకోక..
అశాస్త్రీయ ఆలోచనస్రవంతిలో కొట్టుకుపోతూ
అమ్మల ఆశీస్సులతో తృప్తి పొందుతూ
స్వాముల సందేశాలతో సంతృప్తి చెందుతూ
ధర్మబద్ధ జీవితంలో ముద్రలు లేని సాముద్రికాల
తార్కాణాలు లేని తర్కాల
అక్రమ సక్రమాలకు అంతుపట్టని చక్రాల
జతల వెతలు తీర్చని జాతకాల
జ్యోతి నివ్వని జ్యోతిష్యాల ఆలోచనలేల
సత్యనిష్ఠ పయనంలో.. సంకుచిత సంచితకర్మ
లబ్ధిరహిత శుద్ధివిహిత ప్రారబ్ధకర్మ
గమ్యాగమ్యాల అగమ్య ఆగమకర్మ పలవరింపులేల
అంకెలలో అందలం లేదు.. అంకెలతో అదృష్టం లేదు
మౌఢ్యాలపేర మూఢనమ్మకాలలో చిక్కి
శూన్యమాసాల శుష్కప్రియాలతో సృక్కి
ఉత్తర దక్షిణ ధ్రువాలెరుగని
నయనాలకు ఆయనాలేల
ఉత్తమోత్తమ జనులకు ఉత్తరాయణమా
దయాదాక్షిణ్య హీనులకు దక్షిణాయణమా
పురాకృత పాపపుణ్య రాతల కృతం
నర వా నర దానవుల కథల త్రేతం
మోహపూరిత మోసభరిత గాథల ద్వాపరం
కృషిచేయక శ్రమకూర్చక
సిరులకొరకై కకావికలం కలియుగం

**కోటం చంద్రశేఖర్ 9492043348**

# పండ్ల తోటలను ప్రోత్సహించండి

- భారీగా చెక్ డ్యామ్‌లో వాలు కట్టలు నిర్మాణం చేయాలి
- రైతులు ఆదాయ వనరులు ఉన్న పంటలను వేయాలి
- రైతులకు అవగాహన కల్పించింది
- రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి కమిషనర్ సృజన



**వికారాబాద్ జిల్లా బ్యూరో, మే 3 (జనం సాక్షి) :** ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉపాధి హామీ పథకం కింద పనులు చేపట్టాలని పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ సృజన అధికారులకు సూచించారు. శనివారం మోమిన్ పేట, నవాబ్ పెట్ మండలాల్లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులను క్షేత్రస్థాయిలో కమీషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో ముఖాముఖిగా మాట్లాడుతూ... ఉపాధి హామీ పథకం కింద ఎన్ని రోజులు పని చేస్తున్నారని, రోజుకు 307 రూపాయల చొప్పున చెల్లిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ కింద పొలాలకు కట్టలు వేసుకోవడమే కాకుండా చెక్ డ్యామ్ ల నిర్మాణాలను పెద్ద మొత్తంలో చేపట్టలని ఆమె అధికారులు సూచించారు. ఆదాయ వనరులు కల్పించే పంటలు సాగు చేసే విధంగా రైతులను ప్రోత్సహించాలని ఆమె సూచించారు. ఉద్యానవన పంటలతో పాటు మునగ, జామ , మామిడి, సీతాఫల్ పంటలను సాగు చేసుకునే విధంగా ప్రోత్సహించాలని ఆమె అధికారులు సూచించారు. పంచాయతి రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ పర్యటన భాగంగా అవెన్యూ ప్లాంటేషన్, కాంపోస్ట్ షెడ్, ఫాం పాండ్ నిర్మాణ పనులు పరిశీలించారు. నవాబ్ పెట్ మండలంలో ఉపాధి హామీ కింద నిధులతో చేపట్టిన పౌల్ట్రీ ఫాం ను కమిషనర్ ప్రారంభించారు. కమిషనర్ పర్యటనలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ సుధీర్, డిఆర్డిఓ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, పంచాయత్ రాజ్ ఉమేష్, ఎంపీడీఓలు విజయలక్ష్మి, అనురాధ, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రధాని మోదీతోనే దేశాభివృద్ధి



**మొయినాబాద్, మే 3 (జనంసాక్షి) :** భారతదేశం అన్ని రంగాల్లో ఆర్థికంగా అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు చేకూరుతున్నాయంటే భారత ప్రధాని నరేంద్రమోదీతోనే అమలు అవుతున్నాయని బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఆనంద్ గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని చేవెళ్ల ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ ఎలిగని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఆనంద్ గౌడ్తో పాటు జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె. ఎస్. రత్నంలు పాల్గొని పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జనగణనతో పాటు కుల గణనకు ఆమోదం తెలిపినందుకు నరేంద్రమోదీకి తెలంగాణ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన జనగణనతో పాటు కుల గణనకు ఆమోదం పొందడం ఎంతో అభినందనీయమన్నారు. సమాజంలోని అన్ని వర్గాల వాస్తవ స్థితిని తెలుసుకోని కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రధానమంత్రి ఈ లక్ష్యం నిర్ణయం తీసుకున్నారన్నారు. ఓబీసీలకు జనాభ ప్రతిపాధికన అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పించడమే దీని ప్రధాన ఉద్దేశమన్నారు. కుల గణన ఆధారంగా విద్యా, ఉపాధి, ఆర్థిక రంగాల్లో ఓబీసీలకు మరిన్ని అవకాశాలు లభించనున్నాయని పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు కల్పించాలన్న లక్ష్యం బీజేపీ ధ్యేయమన్నారు. ఈ గణన దేశాన్ని విభజించేందుకు కాదు అని సమగ్ర అభివృద్ధికి భద్రమైన పునాధి వేసేందుకు అవసరం అన్నారు. ఇది రాజకీయ లబ్ధికోసం కాదని పాలన, పారదర్శకతను పాటించేందుకు తీసుకున్న నిర్ణయం అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ ఎలిగని వెంకటేష్ గౌడ్, సిరిసిల్ల జిల్లా ఇన్చార్జీ అంజన్కుమార్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్, శ్రీరామ్ నగర్ ప్రభాకర్రెడ్డి, ఓబీసీ ప్రధాన కార్యదర్శి అత్తపురం శ్రీనివాస్ గౌడ్, మోర నర్సింహ్మారెడ్డి, మండల బీజేపీ అధ్యక్షుడు శ్రీకాంత్, అశోక్యాదవ్, ఆనంద్ గౌడ్, ఆయా జిల్లాల, మండలాల బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోడుప్పల్‌లో హైడ్రా అధికారుల పర్యటన

- ప్రభుత్వ స్థలాల పరిశీలన



**బోడుప్పల్, మే 3 (జనంసాక్షి) :** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో హైడ్రా అధికారులు పర్యటించారు. బోడుప్పల్ సర్వేనంబర్ 63/1లో గల 1200 వందల గజాల స్థలం కబ్జా చేసి ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కబ్జాకు గురవుతున్న స్థలాన్ని స్థానిక మేడిపల్లి మండల ఆర్ఐ రాకేష్ తో కలిసి హైడ్రా అధికారులు శనివారం పరిశీలించారు. అనంతరం హైడ్రా అధికారులు మీడియాతో మాట్లాడుతూ సర్వేనంబర్ 63/1లోని ప్రభుత్వ భూమిని కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పరిశీలనకు వచ్చామని స్థానిక రెవిన్యూ డిపార్ట్మెంట్ నుండి పూర్తి వివరాలు తీసుకొని అది ప్రభుత్వ స్థలమా లేక వీకర్ సెక్షన్ క్రింద పేదలకు పట్టాలు ఏమైన ఉన్నాయా అని హైడ్రా విభాగం పూర్తి విచారణ చేపడుతుందని తెలిపారు.

## క్రీడాకారులను ప్రోత్సహించాలి



**మల్కాజిగిరి, మే 3 (జనంసాక్షి) :** నూతనంగా నియమితులైన బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ సలహాదారునిగా కోసరాజు లక్ష్మణ్, బ్యాట్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ మీడియా కో ఆర్డినేటర్ వెంకట రమణా రెడ్డిలు శనివారం రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి, తెలంగాణ బ్యాట్ అధ్యక్షులు దుద్దిల్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు వారికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో బ్యాట్మింటన్ క్రీడాభివృద్ధికి మరింత కృషి చేస్తామని, క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన చర్యలపై ఆయన హర్షం వ్యక్తం చేసి క్రీడాకారులను ప్రోత్సహించాలని సూచించారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీతో పాటు స్పోర్ట్స్ అకాడమీ లను క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఘట్టి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధితో పాటు స్పోర్ట్స్ యూనివర్సిటీకి తన వంతు సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో బ్యాట్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఈవెంట్స్ అండ్ ప్రోటోకాల్ యువిఎన్ బాబు తదితరులు ఉన్నారు.


# రైతుల సంక్షేమాభివృద్ధికే భూ భారతి

- చేవెళ్ల ఎమ్మెల్యే "కాలే యాదయ్య జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**నవాబుపేట, మే 3 (జనం సాక్షి) :** రైతుల సంక్షేమ అభివృద్ధికి భూభారతి పథకాన్ని ప్రవేశపెట్టామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ అన్నారు నవాబుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన భూ భారతి చట్టం పై రైతులకు అవగాహన సదస్సులి లో పాల్గొన్న చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ లు పేర్కొన్నారు శనివారం నవాబుపేట మండల కేంద్రంలో భూభారతి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కలెక్టర్ మాట్లాడుతూ... రైతుల సంక్షేమాభివృద్ధి కోసమే ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొచ్చిందన్నారు. భూవివాదాల సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం ఎంతగానో దోహదపడుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే నవాబ్ పేట్ మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన 3,06,000 మూడులక్షల ఆరువేలు విలువ గల 8 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ ప్రతీక్ జైన్ నవాబుపేట తహసిల్దార్ జయరాం మార్కెట్ కమిటీ చైర్మన్ గీతా సింగ్ రాథోడ్ మండల సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షుడు రావు గారి వెంకట్ రెడ్డి ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, రైతులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కంది సెంట్రల్ జైలును ఆకస్మికంగా సందర్శన



**సంగారెడ్డి టౌన్ మే 3 (జనం సాక్షి) :** కంది సెంట్రల్ జైలును జిల్లా న్యాయ సేవ్వాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ ఆకస్మికంగా సందర్శించారు. శనివారం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, సుచనలతో జిల్లా న్యాయ సేవ్వాధికార సంస్థ కార్యదర్శి .బి.రమేష్ సెంట్రల్ జైలు ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించరు. సెంట్రల్ జైలు ఉన్న బెరక్స్లూ, గదులు, వంట గది, బాత్రూంలు జైలు ఆవరణ మొత్తం తిరిగి పరిశీలించి ఖైదీలను జైలులో ఉన్న సదుపాయాలను, భోజనం గూర్చి అడిగి తెలుసుకున్నారు. అన్ని ఖైదీలు బెరక్స్లూ క్షున్నంగా పరిశీలించి వారికీ కావాల్సిన అవసరాలు, సదుపాయాలు అన్ని అందించేలా చూడాలని జైలు సూపరింటెండెంట్ కి తెలియజేసారు. ఖైదీలతో వారికీ సమయానికి బైల్స్, ములాఖత్ అందుతున్నాయ, కేసులు పరిష్కరించేందుకు న్యాయ సేవలు పొందేందుకు ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని ఖైదీలకు తెలియజేశారు. ఖైదీలకు పెడుతున్న భోజనం రుచి చూశారు. ఖైదీల కోసం వన్డే కూరగాయలు, బియ్యం, ఉన్న రూమ్ ని కూడా తనిఖీ చేశారు. జైల్లో ఉన్న లీగల్ ఎయిడ్ క్లినిక్ ను పరిశీలించారు ఈ కార్యక్రమంలో జైలు సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు



**మొయినాబాద్, మే 3 (జనం సాక్షి) :** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు శ్రీరామరక్ష అని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పామెన జ్యోతి అన్నారు. హిమాయత్ నగర్ సమీపంలోని జిల్లా అధ్యక్షురాలు కార్యాలయం మొయినాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలుగా చిలుకూరు తాజా మాజీ సర్పంచ్ గునుగుర్తి స్వరూపను నియమిస్తు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అందరం కలిసి పని చేద్దామన్నారు. ముఖ్యంగా గ్రామ స్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీలో చైతన్యం చేసేందుకు మహిళలను పెద్ద ఎత్తున పార్టీలో చేర్పించాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని చేయడం మహిళలందరూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారన్నారు. మహిళలకు మరిన్ని సంక్షేమ పథకాలు చేకూరేలా ప్రభుత్వం ఆలోచిస్తుందని ఆమె అన్నారు.

## ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తున్న జర్నలిస్టులు



**చేర్యాల, మే 3 (జనంసాక్షి) :** ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా నిలుస్తూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి జర్నలిస్టులు ఎంతగానో కృషి చేస్తున్నారని సీపీఐ డివిజన్ కమిటీ సభ్యుడు కత్తుల భాస్కర్ రెడ్డి అన్నారు. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో సీనియర్ జర్నలిస్టులు మల్లిగారి బిక్షపతి, అందే అశోక్, గర్నపల్లి లింగంల సేవలను గుర్తించి శాలువాతో ఘనంగా సత్కరించారు. 1993 నుంచి ఐక్యరాజ్యసమితి మీడియా స్వేచ్ఛపై వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. పత్రిక స్వేచ్ఛ పట్ల నిబద్ధతను గౌరవించవలసిన అవసరాన్ని ఈ దినోత్సవం గుర్తు చేస్తుందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా పత్రిక స్వేచ్ఛను అంచనా వేయడం దాన్ని పరిరక్షించడం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టులకు నివాళు లర్పించడం పత్రిక దినోత్సవ లక్ష్యం అని అన్నారు. జర్నలిజం ప్రజాస్వామ్యానికి నాలుగవ స్తంభం అని అన్నారు. వారు పత్రికలలో చేస్తున్న సేవలను కొనియాడారు.

## పల్లె దావఖాన వసతులను ఢిల్లీకి పంపిస్తాం

- స్టేట్ క్వాలిటీ మేనేజర్ శ్రీకాంత్



**చిలప్‌చెడ్, మే 3 (జనంసాక్షి) :** పల్లె దావఖానలో అన్ని వసతుల సౌకర్యాలు ఢిల్లీ గుర్తింపు కోసం సిఫారసు పల్లెదవఖానలలో బిల్డింగ్, నీరు, కరెంటు,సిబ్బంది ఉన్నారా లేరా దవాఖానలో వసతులు ఏ విధంగా ఉన్నాయని స్టేట్ క్వాలిటీ మేనేజర్ శ్రీకాంత్ అన్నారు. శనివారం నాడు మండల కేంద్రమైన చిలప్ చెడ్,ఫైజాబాద్ పల్లె దావఖానాలను ఆకస్మితంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేట్ క్వాలిటీ మేనేజర్ శ్రీకాంత్ మాట్లాడుతూ. పల్లె దవాఖానలో అన్ని సౌకర్యాలు ఉంటే మళ్లీ తనిఖీ చేసి ఢిల్లీకి సబ్మిట్ చేస్తామని,ఢిల్లీ వారు కూడా అన్ని సౌకర్యాలు మంచిగా ఉంటే పల్లె దావఖానాలకు సర్టిఫికెట్ తో పాటు, రూ. 1లక్ష నగదు ఇస్తారని అన్నారు. బాగుండకపోతే మూడు నెలల తర్వాత వచ్చి తనిఖీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఏంయు (డిస్టిక్ ప్రోగ్రాం మేనేజ్మెంట్ ఆఫీసర్) కోట, సూపర్వైజర్ రాధాకృష్ణ, పిడిఎమ్ఓ డాక్టర్ ప్రతిమ, ఎ%శీ%ఎల్ హెచ్ పి స్వప్న, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉమెన్స్ డిగ్రీ కళాశాల నిర్మాణ పనులపై అరా

- టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి
- ఎడ్యుకేషన్, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష



**సంగారెడ్డి టౌన్, మే 3 (జనం సాక్షి) :** సంగారెడ్డి పట్టణంలోని ఉమెన్స్ డిగ్రీ కళాశాల నిర్మాణ పనుల పురోగతిపై టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అరా తీశారు. శనివారం ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నిర్మాణ పురోగతి పనులను అడిగి తెలుసుకున్నరు. మహిళా డిగ్రీ కళాశాల హాస్టల్ లో అదనపు వసతి గదుల తో పాటు మూడు వందల మంది విద్యార్థినులకు సరిపోయే లా కిచెన్, డైనింగ్ రూమ్ లు మూడు అంతస్తు ల్లో ఏర్పాటు అయ్యేలా బడ్జెట్ ప్రతిపాదన లు రూపొందించాలని అధికారులకు సూచించిన జగ్గారెడ్డి. మహిళా జూనియర్ కళాశాల లో విద్యార్థుల అవసరాల మేరకు మినీ ఆడిటోరియం ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాల ని అధికారులకు సూచించిన జగ్గారెడ్డి విద్యార్థుల నుండి వస్తున్న డిమాండ్ దృష్ట్యా మహిళా జూనియర్ కళాశాల కోసం ప్రత్యేక హాస్టల్ భవనం అవసరమని , అందుకు తగ్గ ప్రతిపాదన లు రెడీ చేయాలని జగ్గారెడ్డి సూచించారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో మరుగుదొడ్ల గదుల మరమ్మతు లతో పాటు ఇతర మరమ్మత్తుల కోసం కావల్సిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. సంగారెడ్డి పట్టణంలోనీ గర్ల్స్ ప్రైమరీ స్కూల్, గర్ల్స్ జూనియర్ కళాశాల, గర్ల్స్ డిగ్రీ కళాశాల లో కావాల్సిన అన్ని మరమ్మత్తులకు పూర్తి ప్రతిపాదనలు సిద్దం చేయాలని అధికారులకు జగ్గారెడ్డి సూచించారు. సదాశివపేట పట్టణం లో కేజీబివి పాఠశాల లో ఓల్డ్ బ్లాక్ లో మేజర్ మరమ్మత్తుల కోసం సైతం ప్రతిపాదనాలు సిద్ధం చేయాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు తోపాజి అనంత్ కిషన్, కూన సంతోష్, షఫీ, కిరణ్ గౌడ్, మహేష్లు, ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన డి.ఈ రాజు, ఏ.ఈలు రాజ మల్లయ్య, లక్ష్మీకాంత్ లు పాల్గొన్నారు.

# అల్లాపూర్‌లో కొనసాగుతున్న జాతర మహోత్సవాలు

- బీరప్ప స్వామికి ఘనంగా బోనాల ఊరేగింపు



**రాయికోడు, మే 3 (జనం సాక్షి) :** మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామంలో గత మూడు రోజులుగా గొల్ల కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప స్వామి జాతర మహోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ జాతర మహోత్సవాల్లో భాగంగా శనివారం అంగరంగ వైభవంగా బీరప్ప దేవునికి బోనాల ఊరేగింపు నిర్వహించారు. గొల్లబీర్లా ఒగ్గుకథ కళాకారులు వేషాలు ధరించి డోలు వాయిద్యాలతో ఆటపాటలు నిర్వహించడం అందరినీ ఆకట్టుకున్నాయి. మహిళలందరూ గ్రామ పూర వీధుల గుండా ఊరేగింపు నిర్వహిస్తూ బీరప్ప స్వామి దేవాలయం వరకు బోనాలతో ఊరేగింపు నిర్వహించి స్వామి వారికి సమర్పించారు. ఈ సందర్భంగా దేవాలయం వద్ద ఉదయం నుండి రాత్రి వరకు అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలతో పాటు గొల్ల కురుమ సంఘం సభ్యులు, వివిధ గ్రామాల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

### నేడు బీరప్ప దేవుని కళ్యాణ మహోత్సవం

అల్లాపూర్ గ్రామంలో గొల్ల కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతర మహోత్సవాలలో భాగంగా బీరప్ప స్వామి కామరతిదేవుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని ఈనెల 4న నిర్వహించనున్నట్లు నిర్వహకులు తెలిపారు. ఉదయం 11 గంటలకు నిర్వహించనున్న కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, గొల్ల కురుమ సంఘం సభ్యులతోపాటు పలు గ్రామాల బంధువులు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

# ధరణి లోపాలను సరిదిద్దేందుకే భూ భారతి

- రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**వనపర్తి బ్యూరో, మే 3 (జనంసాక్షి) :** గతంలో ఉన్న భూ చట్టాలను మార్చేసి కొంత మంది స్వార్థం కోసం గత పాలకులు ధరణి అనే మాయదారి చట్టాన్ని తీసుకొచ్చింది, ధరణి లో ఉన్న లోపాలను సరిదిద్ది ఇబ్బంది పడుతున్న ప్రజలకు న్యాయం చేయడానికి ఈ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందనీ రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. గతంలో తాత ముత్తాతల నుంచి వచ్చిన భూములు, కష్టపడి కొనుకున్న భూములు, ప్రభుత్వం ద్వారా పేదలకు ఉచితంగా ఇచ్చిన పోరంబోకు భూములు, విలువైన ప్రభుత్వ భూములు మాయదారి ధరణి చట్టం వల్ల అన్యాక్రాంతం అయ్యాయని మంత్రి అన్నారు. భూ భారతి చట్టం – 2025 పై పానగల్ మండలంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఒకప్పుడు ఉన్న భూ చట్టంలో పహాని ఉండేదని అందులో భూమికి సంబంధించిన సమగ్ర సమాచారం ఉండేదని, కానీ ధరణి వచ్చాక పాస్ పుస్తకంలో కేవలం భూ యజమాని పేరు తప్ప ఖాస్తు కు సంబంధించిన సమాచారం లేదని అందువల్ల రైతులు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. చివరకు అన్నదమ్ముల మధ్య భూ వివాదాలు ఏర్పడి హత్యలు చేసేదాక వెళ్లిందన్నారు. ఫిర్యాదులు చేద్దామంటే ధోరణిలో అవకాశాలు లేవన్నారు.అందువల్ల ధరణిలో వచ్చిన ఇబ్బందులు, ప్రజలకు అండగా ఉండాలని భూ భారతి చట్టం తీసుకురావడం జరిగిందన్నారు. విరాసత్‌లో జరిగిన తప్పులను సరి చేసుకోవడం, జరిగిన తప్పులకు అప్పీల్ చేసుకునే అవకాశం భూ భారతిలో కల్పించడం జరిగిందన్నారు.రైతు తహసీల్దారుకు దరఖాస్తు చేసుకుంటే 30 రోజుల్లో పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. ఒకవేళ 30 రోజుల్లో పరిష్కారం చేయకుంటే ఆటోమేటిక్‌గా దరఖాస్తు ఆమోదం పొందుతుందని వివరించారు. ఒకవేళ తహసిల్దార్ తప్పు చేస్తే ఆర్డీఓ కు అప్పీల్ చేసుకోవచ్చని వారు 60 రోజుల్లో పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. ఆర్డీఓ తప్పు చేస్తే కలెక్టర్‌కు అప్పీల్ చేసుకోవచ్చని 60 రోజుల గడువు కలెక్టర్‌కు ఉంటుందన్నారు. అదేవిధంగా తప్పు చేసిన అధికారిపై చర్యలు తీసుకునే అవకాశం భూ భారతి చట్టంలో కల్పించడం జరిగిందన్నారు. త్వరలోనే గ్రామ రెవెన్యూ వ్యవస్థను తీసుకురావడం జరుగుతుందని, భూ రికార్డులు పక్కగా భద్రపరచడం జరుగుతుందన్నారు. చట్టం అనేది అందరికీ సమానమని, ఇంతకు ముందు ధరణి చట్టాని అడ్డం పెట్టుకొని భూ ఆక్రమణలు జరిగాయని, వాటన్నింటిని భూ భారతి చట్టం ద్వారా సరిచేసి ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు.చిన్నంబావి, పానగల్ లో జరిగిన భూ కబ్జాలను తిరిగి ప్రభుత్వ భూమిగా గుర్తించాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారుల పై ఉందన్నారు.వరి కొనుగోలు పై మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన వడ్లను తేమ శాతం చూసి సరిగ్గా ఉంటే వెంటనే తూకం చేసుకొని అక్కడే రసీదు ఇచ్చేయాలని అంతేతప్ప రైతు మిల్లుకు పోవాల్సిన అవసరం లేదన్నారు. తూకం చేసి రసీదు ఇచ్చాక ఒక్క గ్రాము తక్కువ అని చెప్పడానికి వీలు లేదని తెలిపారు. ఒకవేళ అలా జరగకుండా రైతు మిల్లుకు వెళ్లాలి, తరుగు తీయడం వంటివి చేస్తే కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల గురించి మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీలు నిజాయితీగా అత్యంత పేదవారినే గుర్తించి అర్హులైన వారు పేర్లు సిఫారసు చేయాలని సూచించారు. డి.సి.సి.బి జిల్లా అధ్యక్షులు మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్ సైతం చట్టం గురించి ప్రజలకు వివరించారు. గ్రామ పంచాయతీలకు నిధులు లేక గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని నిధులు మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని గ్రంథాలయ సంస్థ చైర్మన్ మంత్రిని కోరారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఇంచార్జ్ యాదయ్య, డిఆర్‌డిఓ పిడి ఉమాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, తహసిల్దార్, ఎంపీడీఓ, మాజీ మండల ప్రజా ప్రతినిధులు రైతులు ప్రజలు పాల్గొన్నారు.

# బీఎస్పీతోనే సామాజిక న్యాయం

- బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్



**మక్తల్, మే 3 (జనంసాక్షి) :** నలభై ఏండ్ల బీఎస్పీ పోరాటమే నేడు బీసీ కులగణకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నాదని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ అన్నారు. శనివారం మక్తల్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాడు బీసీ రిజర్వేషన్ల కోసం, కుల గణన కోసం బీఎస్పీ పోరాటానికి తలొగ్గి నాటి ప్రభుత్వం మండల్ కమీషన్ వేస్తే బీసీ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్తంగా బీజేపీ కమండల్ ఉద్యమాన్ని చేసిందని గుర్తు చేశారు. బీజేపీ మొదటి నుండి బీసీ, రిజర్వేషన్లకు, కుల గణనకు వ్యతిరేకమన్నారు. కాకా కాలేల్కర్ కమీషన్ రిపోర్టును తొక్కి పెట్టి బీసీలకు కాంగ్రెస్ పార్టీ తీరని అన్యాయం చేసిన విషయం బీసీ సమాజం మర్చిపోకూడదన్నారు. నేడు ఓట్ల కోసం బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు డ్రామా రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. కుల గణన పారదర్శకంగా నిర్వహించి బీసీ రిజర్వేషన్లను 60 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. బీసీలకు సమాజిక న్యాయం,అధికారంలో సమనా వాటా కేవలం బీఎస్పీ మాత్రమే ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా కార్యదర్శి బండారి చంద్ర శేఖర్, మక్తల్ అసెంబ్లీ ఇంచార్జీ పాలెం వెంకటయ్య, అసెంబ్లీ అధ్యక్షులు గువ్వల తిరుపతి, సోషల్ మీడియా ఇంచార్జీ అశోక్, మక్తల్ మండల అధ్యక్షులు పరుశురాం, కృష్ణ మండల అధ్యక్షులు మల్లికార్జున్, బీఎస్పీ నాయకులు ఎర్ర కృష్ణ, వెంకటయ్య ముదిరాజ్, నర్సింలు, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరాకు సిద్ధమైన బంధం కొమ్ము రిజర్వాయర్

- 10 కోట్లతో ఖర్చుతో రెండు మిలియన్ లీటర్ల సామర్థ్యంతో రిజర్వాయర్
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**అమీన్పూర్, మే 3 (జనం సాక్షి) :** అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బంధం కొమ్ము కృష్ణ బృందావన్ కాలనీలో 20 లక్షల లీటర్ల సామర్థ్యంతో నిర్మించిన నూతన రిజర్వాయర్ ను అతి త్వరలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, జలమండలి అధికారులతో కలిసి రిజర్వాయర్ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల క్రితం వరకు అమీన్పూర్ పరిధిలో నిత్యం మంచినీటి కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే వారిని తెలిపారు. 2014 నుండి నేటి వరకు ప్రణాళికాబద్ధంగా నూతన రిజర్వాయర్లు నిర్మిస్తూ ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందిస్తున్నామని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుభవంగా నూతన కాలనీలకు సైతం మంచినీరు అందించేందుకు ప్రణాళికల సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలోనే బంధం కొమ్ములో 20 లక్షల లీటర్ల సామర్థ్యం తో 10 కోట్ల రూపాయలతో 8 కిలోమీటర్ల పైపు లైన్ సామర్థ్యంతో 30 వేల మంది జనాభాకు మంచినీటిన అందించేందుకు రిజర్వాయర్ నిర్మించడం జరిగిందని తెలిపారు. అతి త్వరలో రిజర్వాయర్ ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. మున్సిపల్ పరిధిలో ఐదు రిజర్వాయర్ల నిర్మాణాలు చేపట్టగా మూడింటి నీ ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తు అవసరాల అనుగుణంగా రిజర్వాయర్లను నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, జలమండలి జిఎం సుబ్బారాయుడు, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, డీజిఎం చంద్రశేఖర్, మేనేజర్ పూర్ణేశ్వరి, సీనియర్ నాయకులు గోపాల్, ఉపేందర్ రెడ్డి, రాజు, కొల్లూరి మల్లేష్, యూసుఫ్, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ సంతోష్



**గద్వాల నడిగడ్డ, మే 3 (జనం సాక్షి) :** వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని వడదెబ్బ బారిన పడకుండా జిల్లా ప్రజలు జాగ్రత్తలు వహించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ సూచించారు. మండుటెండల వల్ల జిల్లాలో ఎక్కడ కూడా ప్రాణ నష్టం జరగకుండ ప్రజల్లో అవగాహనను పెంపొందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వైద్యారోగ్య శాఖతో పాటు, ఇతర శాఖల జిల్లా అధికారులు వడదెబ్బ నివారణపై వారి వారి శాఖల ప్రణాళికకు అనుగుణంగా వేసవి తీవ్రత సమయంలో చేయవలసినవి, చేయకూడని వాటి గురించి క్షేత్రస్థాయిలో ప్రతి నివాస ప్రాంతంలో ప్రజలకు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని, తప్పనిసరిగా ప్రజలు జాగ్రత్తలు పాటించేలా విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. వాతావరణ మార్పుల ప్రభావం వల్ల సాధారణానికి మించి ఉష్ణోగ్రతలు నమోదవుతూ, తీవ్రమైన వేడిమితో కూడిన ఎండలు ఉన్నందున ప్రజలు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా కలెక్టర్ హితవు పలికారు. మధ్యాహ్నం సమయంలో వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలని, ఒకవేళ బయటకు వెళ్లాల్సి వచ్చినా తలకు టోపీ ధరించడం, తువ్వాలు చుట్టుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండ వేడిమి సమయాలలో సాధ్యమైనంత వరకు ప్రయాణాలు పెట్టుకోకూడదని, చల్లదనాన్ని అందించే నీడ ప్రదేశాలలో ఉండాలని అన్నారు. సాధారణ సమయాల కంటే వేసవిలో ఎక్కువ మోతాదులో ద్రవ పదార్థాలు తీసుకోవాలని, తేలికపాటి కాటన్ వస్త్రాలను ధరించడం వంటివి చేయాలని, త్వరగా వడదెబ్బకు లోనయ్యే స్వభావం కలిగిన వారు విధిగా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. వృద్ధులు, చిన్నారుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఆయా కార్యాలయాలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, సముదాయాలలో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు వేసవి తీవ్రత వల్ల వడదెబ్బకు లోను కాకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ హితవు పలికారు. ఈ మేరకు ఉపాధి హామీ కార్మికులు ఉదయం వేళలోనే పనులు చేసేలా, పని ప్రదేశాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీటి వసతి, వారికోసం నీడనిచ్చే టెంట్లు ఏర్పాటు చేసే విధంగా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుందని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. అన్ని ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సీ.హెచ్.సీలలో వైద్యాధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటూ, వడదెబ్బ నివారణ ఔషధాలు సరిపడా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. ప్రజలు ఎవరైనా వడదెబ్బకు గురైతే, వెంటనే వారిని సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తే, తక్షణ చికిత్స చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన ప్రేమలతను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్



**గద్వాల నడిగడ్డ, మే 3 (జనం సాక్షి) :** శనివారం గద్వాల కోర్ట్ నందు ప్రధాన జిల్లా, సెషన్స్ న్యాయమూర్తిగా భాద్యతలు చేపట్టిన ఎన్.ప్రేమలతని శనివారము జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆమెకు పూల మొక్కను అందజేసి అభినందనలు తెలిపారు. ప్రేమలత గతంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రధాన జిల్లా, సెషన్స్ న్యాయమూర్తిగా పనిచేశారు.గద్వాల జిల్లాలో ఈ పదవిలో ఉన్న కె. కుషా బదిలీ కావడంతో ఆమెను ఈ స్థానానికి నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయవాదులు, అధికారులు హాజరయ్యారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పాదదర్శకంగా ఉండాలి

- జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు



**గద్వాల నడిగడ్డ, మే 3 జనం సాక్షి) :** వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అధికారులకు ఆదేశించారు. శనివారం ఐజ మండలంలోని ఉప్పల గ్రామం లోని ఐకెపి సెంటర్‌లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు ప్రక్రియ, ధాన్యం నాణ్యత, గోడౌన్ సదుపాయాలు, రైతులకు జారీ చేసే రసీదులు తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు జరగాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. తదనంతరం మల్దకల్, ఐజ లోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంను అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఐజ పురపాలక సంఘమును కూడా ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను తనిఖీ చేశారు సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, కేంద్రం నిర్వాహకులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి



**జడ్చర్ల, మే 3 (జనం సాక్షి) :** కార్మికులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటేష్ డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ ల రద్దు కోసం దేశవ్యాప్తంగా మే 20న నిర్వహించే సార్వత్రిక సమ్మె నోటీసును తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో శనివారం జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు జాతీయ కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్లు మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయించాలని, సమ్మె విజయవంతం చేయడానికి కార్మిక లోకం సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనియన్ పట్టణ అధ్యక్షులు మహేష్, కృష్ణ, బాసిత్, సాదిక్, అంజమ్మ, రాజు, కరీం తదితరులు ఉన్నారు.

# నిరుపేదలకే ఇందిరమ్మ ఇల్లు

- ధాన్యం కొనుగోలు ఎప్పటికప్పుడు ట్యాబ్‌లో ఎంట్రీ చేయాలి
- కలెక్టర్ రాహుల్ రాజ్



**కొల్చారం, మే 3 (జనం సాక్షి) :** నిరుపేదలకే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. శనివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కుల్చారం మండలం వెంకటాపూర్ గ్రామంలో గృహ నిర్మాణ శాఖ, మండల ప్రత్యేక అధికారులు, ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల విచారణ ప్రత్యేక అధికారులతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగంగా పూర్తిచేయాలని స్పష్టం చేశారు. లబ్ధిదారుల ఎంపికలో నిరుపేదలకు ప్రాధాన్యత ఇవ్వాలని, అర్హులైన కుటుంబాలకు న్యాయం జరగేలా లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా మరియు సమగ్రంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా నిజంగా అవసరమైన ఇండ్లు లేని పేద కుటుంబాలకు ఇండ్లు ఇవ్వాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని తెలిపారు. గ్రామ, వార్డు స్థాయిలో అర్హులైన దరఖాస్తుదారుల వివరాలను పరిశీలించి, వారిని ఎంపిక చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ మేరకు లక్ష్యాల వారీగా నిర్దేశించుకొని అర్హుల ఎంపికను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలనలో ఎక్కడా కూడా ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా క్షేత్రస్థాయిలో సజావుగా సర్వే చేయాలని, ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా..అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు అందేలా చూడాలని స్పష్టం చేశారు. అలాగే సర్వే చేసిన వివరాల పత్రాలను అత్యంత జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. పరిశీలన చేసే క్రమంలో పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. ఎంపిక ప్రక్రియలో ఎలాంటి అక్రమాలు చోటుచేసుకోకూడదని, సాంకేతిక పరిజ్ఞానంతో విచారణ చేయడం జరుగుతుందని ఏదేని అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గ్రామాల వారీగా పరిశీలన పూర్తి కాగానే మొదటి విడత లో ఎంపిక చేసిన అర్హుల జాబితాను గ్రామ పంచాయతీ కార్యాలయంలోని నోటీసు బోర్డులో ప్రదర్శించాలని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు తక్షణమే నిర్మాణం చేపట్టేలా అవగహన కల్పించాలని అన్నారు. విడతల వారిగా నిధులు మంజూరు చేయడం జరుగుతుందని వివరించారు.

## ధాన్యం కొనుగోలు వివరాలు ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీలు చేయాలి

కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీలు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. శనివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కొల్చారం మండలం వెంకటాపూర్ గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, సంబంధిత ఎంపీడీవో ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం సేకరణ, ట్యాబ్ ఎంట్రీలు . ఐకేపీ, కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటి దాకా సేకరించిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీనివాసరావు, ఎంపీడీవో రఫీకున్నిసా, మండల పంచాయతీ అధికారి కృష్ణవేణి, ఏపీఎం సుశీల్వ, మండల వ్యవసాయ అధికారి శ్వేతకుమారి, పంచాయతీ కార్యదర్శి సంధ్య, వివోఏ నెల్లి యశోద తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



**మల్దకల్, మే 3 (జనంసాక్షి) :** జోగులంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని శనివారము జిల్లా అడిషనల్ కలెక్టర్ నర్సింగరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ చేసిన సమయంలో అధికారులు ఎవరూ లేకపోవడంతో కేవలము జూనియర్ అసిస్టెంట్ ముగ్గురు అటెండర్లు మాత్రమే విధులకు హాజరయ్యారు. మిగతా అధికారులు సమయానికి రాకపోవడంతో వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయపాలన పాటించి ఉద్యోగం ధర్మంగా ప్రతి ఒక్కరు విధులకు సక్రమంగా హాజరుకావాలని సూచించారు.ఉదయం 11 గంటలకు కావస్తున్న ఏ ఒక్క అధికారి సమయానికి రాకపోవడంతో అడిషనల్ కలెక్టర్ అధికారులపై మండిపడారు.హాజరు రిజిస్టర్లు పరిశీలించారు. స్పౌజ్ వృద్ధాప్ పింఛన్ల కేసులను ఎంతవరకు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు.అటెండర్లు తోటి అధికారులకు ఫోన్ల ద్వారా సమాచారం అందించారు.అప్పుడు ఒకరు వెనీకాల ఒకరు కార్యాలయానికి చేరుకున్నారు. ఎప్పటికప్పుడుకి రిపోర్టును జిల్లా కేంద్రానికి పంపించాలని ఆయన సిబ్బందికి ఆదేశించారు.ఎవరైనా ఉద్యోగులు సమయపాలన పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# నా జీవితకాలపు చిరకాల కోరిక ప్రాణహిత చేవెళ్ల

## ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 3 (జనం సాక్షి)**



: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ప్రాణహిత చేవెళ్ల ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ నా జీవితకాలపు చిరకాల కోరిక ప్రాణహిత చేవెళ్ల నా చివరి శ్వాస వరకు పోరాటం చేసైన దాన్ని పూర్తి చేస్తానని, కామారెడ్డి రైతులకు శాశ్వత సాగు నీటి పరిష్కారం చూపిస్తాను అన్నారు. కామారెడ్డి రైతుల కళ్ళల్లో ఆనందం చూసిన తర్వాతే నేను కన్నుమూస్త అన్నారు. 23 కోట్ల రూపాయలు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మరియు వెంటనే నిధులు మంజూరు చేసిన ఫైనాన్స్ మినిస్టర్ బట్టి విక్రమార్కకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్లను కాళేశ్వరం గా మార్చి దాన్ని పూర్తిగా రద్దు చేయాలని కుట్ర పన్నింది దాన్ని లిఫ్ట్ ఇరిగేషన్ గా మార్చింది దీని ద్వారా పేద రైతుల 3.5 టీఎంసీ నీటి పరిధి తో వందల ఎకరాల భూములు కోల్పోవాల్సి వస్తుందన్నారు. 10 సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వం లో 10 కోట్లు కూడా మంజూరు చేయలేదన్నారు.ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే తిరిగి పాత డిజైన్ ప్రకారమే ముందుకు వెళుతున్నాము దీని ద్వారా 2.8 టీఎంసీ సాగునీరు అందుతుందన్నారు. పాత డిజైన్ ప్రకారం రైతులు కూడా భూములు ఇవ్వడానికి ముందుకు వచ్చారని, ప్రాణహిత చేవెళ్ల పనులు భూ సేకరణ మరియు ఇతరత్రా ఇబ్బందులను త్వరగా సమీక్షించి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు 80% వరకు నష్టపరిహారం అందించడం జరిగిందన్నారు.మొత్తం కేటాయించిన 23 కోట్ల 15 లక్షల తో 100% నష్టపరిహారం అందించి పదిహేను రోజుల్లోపు పనులు ప్రారంభిస్తామన్నారు.దీంతో కామారెడ్డి నియోజకవర్గానికి 80 వేల ఎకరాలు బాన్సువాడకు పదివేల ఎకరాలు ఎల్లారెడ్డి కి 30 వేల ఎకరాలు మెదక్ జిల్లా రామాయంపేటకు 12 ఎకరాలు సాగునీటిని అందిస్తామన్నారు.కాంగ్రెస్ హయాంలోనే పూర్తి చేసి చూపిస్తానున్నారు.అలాగే గోదావరి జలాలు పూర్తిస్థాయిలో పైప్ లైన్లు మరమ్మతు చేసి కొత్త పైప్ లైన్ వేసి 20 సంవత్సరాల వరకు తాగునీటి కొరత రాకుండా చూస్తా వేసవికాలం వస్తున్నందున నీటి ఎద్దడి ఏర్పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో మునిసిపాలిటీల్లో ప్రజాప్రతినిధుల పదవి కాలం పూర్తవడంతో గ్రామాల్లో ప్రజాప్రతినిధులైన అధికారులైన ఇప్పుడు మీరే గ్రామాల్లో ఎలాంటి సమస్యలైనా పై అధికారులను సమన్వయం చేసుకుంటూ ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలన్నారు.విధుల్లో అలసత్వం వహించి ప్రజలకు అందుబాటులో ఉండకుం డా అసౌకర్యం కల్పిస్తే వారిపై చర్యలు ఉంటాయని,మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడుతూ అమృత్ కాల్ పథకంలో 93 కోట్ల రూపాయలతో తాగునీటి పనులు సమీక్ష జరపగా గోదావరి జలాలు 104 కిలోమీటర్ల నుండి రెండో పైపులైన్ పనులు ఇప్పటివరకు 24 కిలోమీటర్ల వరకు పూర్తయ్యాయని.మరో రెండు నెలల్లో రెండో లైను పూర్తవుతుంది అన్నారు.ఫారెస్ట్ పర్మిషన్లు ఇబ్బంది ఉంటే వెంటనే పై అధికారులతో మాట్లాడి పర్మిషన్లు వారంలో వచ్చేలా చూస్తామన్నారు.కామారెడ్డి మున్సిపల్ పరిధిలో మిషన్ భగీరథ ద్వారా 7200 ఉచిత నల్ల కలెక్షన్లు కొత్తవి ఇస్తున్నామన్నారు. ఈ వారంలో మొదలవుతాయని చెప్పారు. స్లమ్ ఏరియాలలో ఎక్కువ కలెక్షన్లు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నానన్నారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని గ్రామాలతో కలిపి 11 ఎంఎల్ డి నీరు అవసరం ఉండగా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నుండి 6 ఎంఎల్ డి బుర్ర మత్తడి నుండి 1 ఎంఎల్ డి పెద్ద చెరువు నుండి 2.5 ఎంఎల్ డి నీరు వస్తున్నాయన్నారు. రెండవ లైన్ పూర్తవుతాయి, ఎలాంటి నీటి సమస్యలు ఉండవు అన్నారు. మున్సిపల్ అధికారులతో మాట్లాడుతూ వేసవి కాలం పట్టణంలో నీటి ఎద్దడి ఏర్పడకుండా ట్యాంకర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

# నీట్ పరీక్షకు భద్రత ఏర్పాట్లు



**మంచిర్యాల ప్రతినిధి మే 3 (జనంసాక్షి)**

మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఈ నెల 4న ఆదివారం నాడు నిర్వహించనున్న నీట్ పరీక్ష నిర్వహణకు మంచిర్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన 04 పరీక్ష కేంద్రాలను రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా , మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల రాజీవ్ నగర్, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల పాఠశాల, డిగ్రీ కాలేజ్ లోని పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లు పరిశీలించారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.. మంచిర్యాలలో నాలుగు సెంటర్లలో నీట్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, నీట్ పరీక్ష ను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించడంలో భాగంగా సెంటర్లను విజిట్ చేయడానికి రావడం జరిగిందని అన్నారు. నాలుగు సెంటర్లలో 1224 మంది స్టూడెంట్స్ ఉన్నారు వాళ్ళకి ఎలాంటి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ సమస్య లేకుండా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల చుట్టుపక్కల ఏరియాలలో 163 బిఎన్ఎస్ఎస్ ప్రకారం నలుగురు కంటే ఎక్కువ మంది ఉండకుండా చూస్తాము. సెక్టార్ సూపర్డెంట్ తో మాట్లాడడం జరిగిందని అన్నారు. లోపల ఉన్న అన్ని సిస్టమ్స్ ఇన్విజి లెటర్స్ అందరికీ కూడా ప్రత్యేకంగా ఇన్స్ట్రక్షన్స్ లను కమిటీ ద్వారా ఇస్తారు. పోలీస్ సిబ్బంది జాగ్రత్తగా బయట వారిని తనిఖీ చేసి లోపలికి పంపడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్త్ పటిష్టంగా ఏర్పాటు చేస్తామని సీపీ తెలిపారు. విద్యార్థులు సెంటర్‌లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లొద్దని, విద్యార్థులకు తల్లితండ్రులు పరీక్ష కేంద్రాలకు అనుమతి సమయం కన్నా ముందుగా వచ్చి పోలీస్ వారికీ సహకరించగలరని సూచించారు.ఈ కార్యక్రమం లో మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, ఇన్స్పెక్టర్ పూరషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**విద్యుత్ ఉపకేంద్రాల శంకుస్థాపన చేసిన మంత్రి దనసరి అనసూయ (సీతక్క)**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ప్రత్యేక ధన్యవాదాలు**

**కొత్తగూడ, మే 3 (జనంసాక్షి)**



: నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర మంత్రి దనసరి సీతక్క అన్నారు. శనివారం మండలంలోని బత్తులపెల్లి, గంగారం మండలంలోని కోమట్లగూడెం గ్రామంలో 33/11 కెవి సబ్‌స్టేషన్‌లకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పేదలకు నిరంతరం కరెంటు సమస్య లేకుండా అందించాలనే లక్ష్యంతో బత్తులపెల్లి, కోమట్లగూడెం గ్రామాల్లో 4 కోట్లతో విద్యుత్ ఉప కేంద్రాలను నూతనంగా మంజూరు చేయడం జరిగిందని, మూడు నెలల్లో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. సబ్‌స్టేషన్ నిర్మాణం వల్ల పలు గ్రామాల్లో లోఓల్టేజీ సమస్య తీరడంతో పాటు నిరంతరం విద్యుత్ అందుతుందన్నారు. బత్తులపెల్లి లో 2 కోట్లు, కోమట్లగూడెంలో 2 కోట్లతో 33/11 కేవీ సబ్‌స్టేషన్లు నిర్మిస్తున్నామన్నారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరాలపై దృష్టి సారించిన విద్యుత్ యంత్రాంగంలో వోల్టేజీ సమస్యను రూపు మాపేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. తెలంగాణ రాక ముందు రాష్ట్రంలో విద్యుత్ కోతలతో ప్రజలు నానా పాట్లు పడేవారన్నారు.రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిరంతరం విద్యుత్ అందించడంలో ప్రభుత్వం విజయం సాధించిందన్నారు .అదేవిధంగా విద్యుత్ ప్రమాదాల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు.పంట పొలాల వద్ద నాణ్యమైన విద్యుత్ అందించటంలో ప్రభుత్వం తగు చర్యలు చేపడుతుందని అన్నారు. అదే కాకుండా ఈ గిరిజన ప్రాంతం లో లో ఓల్టేజ్ సమస్యలు తీర్చడం కోసం సుమారు 75 కోట్ల వ్యయం తో 132/33కేవీ మడగూడెం ఉపకేంద్రం మంజూరు చేయించి త్వరలో పనులు మొదలు పెడతారని తెలియ చేశారు. ఇప్పుడున్నటువంటి విద్యుత్ ఉపకేంద్రాలకు దూరంగా ఉన్నటువంటి ప్రాంతాలైన గంగారం మండలంలో కామారం,కొత్తగూడ మండలం లో మొండ్రాయిగూడెం విద్యుత్ వినియోగదా రుల అవసరార్థం విద్యుత్ ఉపకేంద్రాల ప్రతిపాదనలు పంపించాలానీ విద్యుత్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రాజు చౌహాన్ చీఫ్ ఇంజనీర్, జె.నరేష్, ఎస్ఈ మహబూబాబాద్, పి.విజయ్ ఆపరేషన్ డిఈ మహబూబాబాద్, సునిత కన్స్ట్రక్షన్ డిఈ, కవిత ఆపరేషన్ ఏడిఈ గూడూరు, ఐలయ్య కన్స్ట్రక్షన్ ఎడిఈ, ప్రణయ్ ఎడిఈ సివిల్, సురేష్ ఎఈ ఆపరేషన్, రమణ ఎఈ కన్స్ట్రక్షన్, శ్రీధర్ ఎఈ సివిల్, సిబ్బంది పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ చట్టంపై అపోహాలతో పేద ముస్లింలకు తీవ్ర అన్యాయం

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర**

**కరీంనగర్ బ్యూరో, మే 03 (జనంసాక్షి)**



కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ చట్టంపై కొందరు అపోహాతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం విచారకరమని, అన్యాయానికి గురవుతున్న నిరుపేద ముస్లింలకు న్యాయం చేయడానికి మోడీ ప్రభుత్వం వక్ఫ్ పై సవరణలు చేపడితే ఆ విషయంలో కొంతమంది పనిగట్టుకొని ముస్లిం సమాజాన్ని తప్పుదారి పట్టిస్తూ అనవసర రాద్ధాంతం చేస్తు పేద ముస్లింలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. శనివారం మానకొండూరు బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టంలో ఏ విషయంలో అన్యాయం జరిగిందో చెప్పకుండా, మొత్తం సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని కొందరు పనిగట్టుకుని రాద్ధాంతం చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పేద ముస్లింల ఆస్తులను దోచుకుని, వక్ఫ్ బోర్డుతో ఇన్నేళ్లు అన్ని విధాల ప్రయోజనం పొందిన వారికి సవరణ చట్టం మింగుడు పడటం లేదని , అందుకే సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తున్నారన్నారు. చట్టబద్ధమైన డాక్యుమెంట్లు కలిగిన భూ యజమాల ఆస్తిని కూడా వక్ఫ్ బోర్డు తీసుకునే అధికారాలు ఉన్నాయని, డాక్యుమెంట్లతో పని లేకుండా చెవిలో చెప్పిన కూడా డాక్యుమెంట్ అయ్యేస్థితి వక్స్ కు అధికారం కల్పించారని, దీన్నిబట్టి పరిస్థితి ఎంత దారణమో అనే విషయాన్ని గ్రహించాలన్నారు. వక్ఫ్ సవరణ బిల్లు ముస్లిం సమాజ ప్రయోజనాల కోసమేనని, సవరణ చట్టం ద్వారా అనేక లాభాలు ఉన్నాయని పేర్కొన్నారు.

# వికలాంగుల కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి

**ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో శరీరక వికలాంగుల రోస్టర్ 10లోపు మార్చాలి**
**48 డిమాండ్లపై డైరెక్టర్ కు వినతిపత్రం అందచేత**
**మే 13న వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ కార్యాలయం ముట్టడి**

**హైదరాబాద్, మే 3 (జనం సాక్షి)**



వికలాంగులకు సామాజిక భద్రత కల్పించాలని,ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో శరీరక వికలాంగుల రోస్టర్ 10లోపు మార్చాలని, వికలాంగుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా వికలాంగుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మే 13న జరిగే వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ కార్యాలయం ముట్టడి నిర్వహిస్తున్నామని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య తెలిపారు. ఎన్పీఆర్డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య, కోశాధికారి ఆర్ వెంకటేష్, ఉపాధ్యక్షులు జె రాజు, రాష్ట్ర కమిటీ సభ్యురాలు పి శశికల లతో కూడిన ప్రతినిధి బృందం రాష్ట్రంలో వికలాంగులు ఎదురుకుంటున్న 48 రకాల సమస్యలపై మలక్ పేట్ లోని డైరెక్టర్ కార్యాలయంలో వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్కు వినతిపత్రం అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 43.02 లక్షల మంది వికలాంగు లున్నారు. 2014 లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం 10.48 లక్షల మంది ఉంటే 4,90,044 మందికే పెన్షన్స్ వస్తున్నావి. 2016 ఆర్పీడబ్ల్యూడీ చట్టం, 2017 మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్ పూర్తి స్థాయిలో అమలు కావడం లేదు. మహిళా వికలాంగులపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు, వికలాంగులపై దాడులు, వేధిం పులు పెరిగిపోతున్నవి. వైకాల్యం కలిగిన విద్యా ర్థుల కోసం ప్రత్యేక విద్య సంస్థలు లేకపోవడం వలన ఉన్నత చదువులకు దూరం అవుతున్నారు. రాష్ట్రంలో ఉన్న టీసీపీసీ కేంద్రాలను బలోపేతం చేస్తూ, ఉమ్మడి జిల్లాలో టీసీపీసీ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. ప్రతి మండల కేంద్రంలో భవిత సెంటర్స్ ఏర్పాటు చేసి, మండల సమాఖ్యల ఆధ్వర్యంలో నడుస్తున్న ఎన్ హెచ్సీ కేంద్రాల్లో పని చేస్తున్న సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. తీవ్ర వైకాల్యం కలిగిన వికలాంగులకు 25,000 ప్రత్యేక అలావెన్స్ ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయడానికి ప్రత్యేక నోటిఫికేషన్ జారీ చేయాలి.ప్రతి వికలాంగునికి సామాజిక భద్రత కల్పించేందుకు చర్యలు తీసుకో వాలి. సమస్యల పరిష్కా రం కోసం ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం మే 13న డైరెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.

# ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 3 (జనంసాక్షి) :**

ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం సాయంత్రం వేములవాడ ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆసుపత్రిలోని రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య వివరాలు, ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే వారి పట్ల గౌరవంగా ఉండాలన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజా ఆరోగ్య శ్రీ ని రూ 10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు.మన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార, ఎల్ఓసి ల ద్వారా ఇప్పటి వరకు రూ 20 కోట్ల పైచిలుకు మంజూరు చేయడం జరిగిందన్నారు.ప్రాంతీయ ఆసుపత్రి ఎంట్రెన్స్ లో రోగులకు ఒక చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడేలా గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేయాలని వైద్యులకు సూచించారు .ఓపి కోసం వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.
ఆసుపత్రికి వచ్చే వారికి కూర్చునేందుకు వీలుగా సరిపడ కుర్చీలను వేయాలన్నారు.వేసవి కాలంలో దృష్టిలో ఉంచుకొని మంచినీటి వసతి, ఫ్యాన్లు అమర్చాలన్నారు. ఆసుపత్రిలో సరిపడ వైద్య సిబ్బందిని నియమించ చడానికి ప్రభుత్వంతో మాట్లాడుతానని తెలిపారు. మోకాళ్ల
సర్జరీలు ఆసుపత్రిలో విజయవంతంగా పూర్తి చేయడం పట్ల వైద్యులను అభినందించారు. రానున్న రోజుల్లో ప్రజలకు మరింత సేవలు వైద్య సేవలు అందించలన్నారు.ఈ సమావేశంలో ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ పెంచలయ్య, డాక్టర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి ఉన్నత పాఠశాలలో 100% ఉత్తీర్ణత

**భూపాలపల్లి, మే 3 (జనం సాక్షి)**



భూపాలపల్లి ఏరియా సింగరేణి ఉన్నత పాఠశాల 100% ఉత్తీర్ణతతో సాధించారు. వివరాల్లోకి వెళితే యం.అశ్రిత 548 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది, ఆరుగురు విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించి ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను సింగరేణి భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏ. రాజేశ్వర్ రెడ్డి ఫలితాలు సాధనకు కృషి చేసిన ప్రతి ఒక్కరినీ అభినందించి వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ కే.మారుతి , విద్యార్థులను, ఉపాధ్యాయ బృందాన్ని ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ ఝాన్సీ రాణి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ పరీక్ష రాసిన విద్యార్థులు 19 మంది గాను 19 మంది ప్రథమ శ్రేణి లో ఉత్తీర్ణత సాధించడం చాలా గర్వకారణమని ఆయన కొనియాడరు.ఇదే స్ఫూర్తి తో వచ్చే సంవత్సరం జిల్లా స్థాయి లో ర్యాంకులు సాదించాలి ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం కవీంద్ర , పాఠశాల కరస్పాండెంట్ కే.మారుతి , అధికారులు గుండు రాజు, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .

# సాహస క్రీడల్లోనూ ప్రతిభ కనబరచాలి

**ఎంజెపీ కార్యదర్శి బడుగు సైదులు, ఐఎఫ్ఎస్**
**బీసీ గురుకుల విద్యార్థుల సెయిలింగ్ శిక్షణ ముగింపు**

**హైదరాబాద్, మే 3 (జనంసాక్షి)**



బీసీ గురుకుల విద్యాసంసల్లో చదువుకుంటున్న విద్యార్థులు చదువుతో పాటు సాహసక్రీడల్లోనూ ప్రతిభ కనబరిచేలా వారికి శిక్షణ ఇస్తున్నామని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు , ఐఎఫ్ ఎస్ అన్నారు. బీసీ విద్యార్థుల సెయిలింగ్ లో శిక్షణ శిబిరం ముగింపు సమావేశంలో ఆయన పాల్గొన్నారు విద్యార్థుల ఆసక్తిని గమనించి క్రీడల్లో, ఆర్ట్స్, మ్యూజిక్, క్రాఫ్ట్ వంచి అనేక అంశాలపై శిక్షణ ఇచ్చేందుకు బీసీ గురుకుల విద్యాసంస్థ అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, అందుకోసం ప్రత్యేకంగా వేసవి శిబిరాలను ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. ఇందులో భాగంగా బీసీ గురుకుల విద్యార్థులకు సెలింగ్ క్రీడ ద్వారా శాస్త్రీయ శిక్షణతో పాటు నీటిలో నైపుణ్యం, సహనం, చురుకుదనం వంటి లక్షణాలను పెంపొందించే లక్ష్యంతో యాచ్ క్లబ్ ఆధ్వర్యంలో హుస్సేన్ సాగర్ లో సెయిలింగ్ శిక్షణ ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలోని అన్ని గురుకుల పాఠశాలల నుంచి ఎంపిక చేసిన 60 మంది విద్యార్థులకు సెయిలింగ్ లో గత పదిరోజులుగా రెండో విడత శిక్షణ అందించామన్నారు. వారిలో ఎంపికైన 30మంది విద్యార్థులకు ఈనెల 8వ తేదీ నుంచి నెల రోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు. ఈ శిక్షణలో ప్రతిభ కనబరిచిన వారిని జూన్ నెలలో హైదరాబాద్ లో జరిగే జాతీయ సెయిలింగ్ పోటీలకు పంపిస్తామని ఆయన చెప్పారు. ఆ తర్వాత వారిని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొన్నేలా శిక్షణ అందించి, పోటీలకు పంపిస్తామని ఆయన వివరించారు. సెయిలింగ్ లో అసాధారణ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెరుగైన శిక్షణ ఇచ్చి 2026 లో జరిగే ఆసియన్ గేమ్స్ , 2028 జరిగే ఒలింపిక్స్ లో పాల్గొనే అవకాశం కల్పిస్తామని ఆయన చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ గురుకులలో చదువుతున్న 14 ఏండ్లలోపు వయసు గల విద్యార్థులలో ఆసక్తి గలవారిని బేసిక్ శిక్షణకు ఎంపిక చేశామని, అందులో ప్రతిభ కనబరిచిన వారికి గత పదిరోజులుగా శిక్షణ ఇచ్చామన్నారు. మొత్తం 60మంది విద్యార్థులు ఈ శిక్షణ తరగతులకు హాజరయ్యారని ఆయన చెప్పారు. సెయిలింగ్ శిక్షణ పొందిన విద్యార్థులతో కాసేపు ముచ్చటించి వారి అనుభవాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంజెపి జాయింట్ సెక్రెటరీ తిరుపతి, యాచ్ క్లబ్ నిర్వాహకులు పాల్గొన్నారు.



# పలుగు, పార పట్టిన కలెక్టర్

- తట్ట ఎత్తిన అదనపు కలెక్టర్
- ప్రతి వర్షపు నీటి చుక్కను ఒడిసి పట్టేందుకే ఇంకుడు గుంతలు
- కలెక్టర్ జితేష్ వి.పాటిల్



**బూర్గంపహాడ్, మే 3 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రం తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల ఆవరణలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పలుగు పార పట్టి ఇంకుడు గుంత తవ్వారు. శనివారం కలెక్టర్ జితేష్ వి. పాటిల్ బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా జల్ స%శీ%చెయ్ జెన్ భాగీ దారి లో ప్రతి ప్రభుత్వ కార్యాలయం, వసతి గృహాలు, ఆసుపత్రులు, పాఠశాలల ఆవరణలో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని చెప్పడమే కాకుండా వెంటనే పాఠశాల ఆవరణలో ఇంకుడు గుంతల నిర్మాణానికి పలుగు పారా పట్టి స్వయంగా కలెక్టర్ ఇంకుడు గుంతని తవ్వడం ప్రారంభించారు. కలెక్టర్ వెంట ఉన్న స్థానిక సంస్థలు కలెక్టర్ విద్యా చందన, అధికారులు తట్టలతో మట్టి ఎత్తిపోశారు. పదవ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించినందుకు గాను ప్రిన్సిపల్ గీత జ్యోతి నీ కలెక్టర్ అభినందించారు. మండల పర్యటనలో భాగంగా తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలుర ఉన్నత పాఠశాల, జూనియర్ కాలేజ్, మొరంపల్లి బంజర లోని పీ హెచ్ సి సెంటర్, నాగినేని ప్రోలు లోని హై స్కూల్, అంగన్వాడీ సెంటర్లను కలెక్టర్ స్వయంగా పలుగు, పారా పట్టి ఇంకుడు గుంతను తవ్వి అందరిని ప్రోత్సాహించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డి, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల అభివృద్ధికి ఉత్కర్ష్ అభియాన్ పథకం



**దేవరకొండ, మే 3 (జనం సాక్షి) :** ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టె పథకాలనన్నింటిని సాధ్యమైనంత ఎక్కువగా లబ్ధిదారులు సద్వినియోగం చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ కోరారు. ఏదైనా కొత్త పథకం వచ్చినప్పుడు జాగ్రత్తగా అధ్యయనం చేసిన తర్వాత సాధ్యమైనంత మేర ఎక్కువ ఫలితాలను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. పథకం మంజూరు, అమలు పై ప్రత్యేక దృష్టిసారించాలని కోరారు. శనివారం దేవరకొండ ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో "ధర్తీ ఆబ జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ "పై నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం 70% రాష్ట్ర ప్రభుత్వ 30% వాటా తో దర్తి ఆబా పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని ఎం ఎల్ ఏ తెలిపారు .ఈ పథకం కింద దేవరకొండ నియోజకవర్గం లోని 29 గిరిజన గ్రామాలలో అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, ఈ గ్రామాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. తాగునీటి పథకంలో భాగంగా స్థానిక తండాలలో సమస్యలు ఉన్నాయని, ఆ సమస్యలన్నింటినీ గుర్తించి వాటిని తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రెడ్ కో తరఫున సోలార్ పవర్ తోవీధి దీపాల ఏర్పాటు, వ్యవసాయబావులకు కనెక్షన్ కు 29 గ్రామాలలో సర్వే చేసి ఎక్కడ అవసరముందో రిపోర్టు సమర్పించాలని ఆదేశించారు. ఐసిడిఎస్ ద్వారా అంగన్వాడీ భవనాలకు ప్రతిపాదనలు పంపించాలని ,ముందుగా అద్దె భవనాలలో కొనసాగుతున్న వాటికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్ దర్తి ఆబా యోజన పథకం గురించి వివరించారు. స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, డిఆర్డిఏ శేఖర్ రెడ్డి, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, ఇన్చార్జి పంచాయతీరాజ్ ఎస్ ఈ రామచంద్ర రెడ్డి ,ఎంపీడీవో డేనియల్, జిల్లా మత్స్యశాఖ అధికారి సూచరిత, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ముదిగొండ మండలానికి అభివృద్ధి కళ

- పలు పనులకు శంఖుస్థాపనలు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**ఖమ్మం, మే 3 (జనంసాక్షి) :** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖామాత్యులు భట్టి విక్రమార్క మల్లు ముదిగొండ మండలంలో శనివారం పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి బాణాపురం గ్రామం ఎస్సీ కాలనీ నుంచి మంగాపురం తండా గ్రామం వరకు 8 కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనున్న బీటీ రోడ్డు పనులకు, నాచెపల్లి గ్రామం నుంచి బాణాపురం తండా వరకు ఆరు కోట్ల 70 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనున్న ఆర్ అండ్ బి బిటి రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. ముదిగొండ మండల కేంద్రంలో రూ. 22 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 50 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి, మండలంలోని 27 గ్రామాల్లో రూ. 4 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్న 84 అంతర్గత రోడ్ల పనులకు, రూ. 15 లక్షల వ్యయంతో నిర్మించనున్న పాల శీతలీకరణ కేంద్ర ప్రహారీగోడ నిర్మాణ పనులకు ఉపముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేశారు.

# పత్రికలు ప్రజాస్వామ్య సౌధానికి మూలస్తంభం

- ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా పాత్రికేయులకు ఘన సన్మానం
- మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గుజ్జరి రాఘవేందర్



**తలకొండపల్లి, మే 3 (జనంసాక్షి) :** పత్రికలు ప్రజాస్వామ్య సౌధానికి మూలస్తంభం లాంటివి.అందుకే పత్రికలను పోర్త్ ఎస్టేట్ లో భాగంగా పేర్కొంటారని మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గుజ్జరి రాఘవేందర్ అన్నారు. శనివారం తలకొండపల్లి మండల కేంద్రంలో మండల బీసీ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పాత్రికేయులు దరువుల శంకర్ వార్త, కే.చంద్రకుమార్ దిశ,ఏ.వెంకట్ రెడ్డి మన తెలంగాణ, చీపిరి విష్ణువర్ధన్ యాదవ్ ఈనాడు, మాకం.వీరేశలింగం విజయ క్రాంతి, చప్పిడి.తిరుపతి సూర్య, తూర్పు.శ్రీను జనంసాక్షి, కాలే.శేఖర్ నవతెలంగాణ, గణేష్ శణార్తి తెలంగాణ,విజయ్ శుభోదయం,రాజు మనం,శేఖర్ అక్షర గళం,పత్రికల జర్నలిస్టులను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దిన పత్రికలు ప్రభుత్వ నిర్ణయాలు,పరిపాలన విధానాల గురించి నిత్యం ప్రజలకు తెలియజేస్తాయని,అదేవిధంగా వాటి పట్ల ప్రజల స్పందనను ప్రభుత్వానికి నివేదిస్తాయని అన్నారు. ప్రజాస్వామ్యంలో పారదర్శకత,జవాబు దారి తనం పెరిగి సమర్థవంతమైన పరిపాలన ప్రజలకు అందించడానికి పత్రికలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా జర్నలిస్టులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని అన్నారు.ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తూ పాలకులకు కనువిప్పు కలిగేలా కలాన్ని ఎక్కిపెట్టి,తుపాకి తూటాల లాంటి అక్షర బాణాలను స్పందిస్తూ,ప్రజల పక్షాన ప్రతినిత్యం పోరాడుతున్న కలం యోధులను సన్మానం చెయ్యడం నాకెంతో సంతోషంగా ఉందని రాఘవేందర్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీసీల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీశైలం యాదవ్,మీడియా కన్వీనర్ కాగుల కుమార్ యాదవ్,రాంపూర్ పాండు,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య మంత్రి చొరవతో నిలబడిన ఇంటర్ విద్యార్థి ప్రాణం

- కరీంనగర్ ప్రైవేట్ హాస్పిటల్ చేతులు ఎత్తేసినప్పటికి ప్రాణం పోసిన నిమ్స్ వైద్యులు



**ఖైరతాబాద్, మే 03 (జనం సాక్షి) :** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణానికి చెందిన పల్లా శృతి గత నెల 23న ఇంటర్మీడియేట్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేదనే మనస్తాపంతో ఇంట్లో ఉన్న హెర్బల్ హె న్నా మెహందీని వాటర్లో కలుపుకుని తాగి ఆత్మహ త్య ప్రయత్నం చేసింది. అపస్మారక స్థితిలో పడివు న్న తనని తల్లితండ్రులు హూట హుటిన కరీంనగ ర్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ 2 రోజు లు వెంటిలేటర్ మీద చికిత్స అందించినప్పటికీ పరిస్థితి మెరుగు పడకపోవడంతో వైద్యులు హైద రాబాద్ తీసుకెళ్లలని సూచించారు. నిరుపేదలైన తల్లిదండ్రులు దిక్కుతోచని స్థితిలో తెలిసీనా వాళ్ల ద్వారా తామ పరిస్థితిని వైద్యమంత్రి దృష్టికి తీసు కెళ్లారు. ఫోన్ కాల్ లో స్పందించిన మంత్రి వెంటనే నిమ్స్ డైరక్టర్ డా.బీరప్ప కి తక్షణమే వైద్య సహా యం అందించాలని ఫోన్లో సూచించారు, గత నెల 25న అర్థరాత్రి ఎమర్జెన్సీ ఐసీయూలో మరునాడు ఉదయం అక్యూట్ మెడికల్ కేర్ ఐసీయూలో అడ్మి ట్ చేసి చికిత్స ప్రాంభించిన వైద్యులు జాతీయ పా యిజన్ సెంటర్ గైడ్లైన్స్ మేరకు వైద్యసేవలు అం దించారు. 7 రోజుల పాటు వెంటిలేటర్ మీద ఉన్న ప్రీతి కొలువడంతో మే 2 తేదీన డిశ్చార్జ్ చేయడం జరిగింది. ప్రాణాపాయంలో ఉన్న తన కూతురికి పునర్జన్మ ప్రసాదించిన నిమ్స్ వైద్యులకి మరియు అడ్మిట్ చేయించడం దగ్గర నుండి సీఎంఆర్ఎఫ్ కింద ఉచితంగా వైద్య సహాయం అందించడం వరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొన్న మంత్రిగారికి ధన్యవా దాలు తెలుపుతూ ప్రీతి తల్లితండ్రులు నిమ్స్ డైరెక్టర్ ని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

# పల్లె దావఖానకు తాళం




**చింతపల్లి, మే 3 (జనంసాక్షి) :** గ్రామీణులకు వైద్య సదుపాయం అందుబాటులో ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పల్లె దవాఖానాలు ఏర్పాటు చేసింది. విధుల్లో సిబ్బంది నిర్లక్ష్యంతో చాలా పల్లెల్లోని దవాఖానాలు అలంకార ప్రాయంగా మారాయి. చింతపల్లి మండలం విటి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పోలేపల్లి రాంనగర్, పల్లె దవాఖానా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండటం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. శనివారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో కుర్మపల్లి, పోలేపల్లి రాంనగర్ పల్లె దవఖానాలు తాళం వేసి దర్శనమిచ్చాయి.... పల్లె దవఖానాల్లో సమయ పాలనా పాటించడం లేదనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి..గ్రామీణ ప్రాంత ప్రజలు వైద్యం కోసం ఇబ్బంది పడకుండా రాష్ట్ర ప్రభుత్వం పల్లె దవాఖానాలకు శ్రీకారం చుట్టి . సరిపడా వైద్య సిబ్బంది, సౌకర్యాలు, వసతులు కల్పించిన ప్రజలకు వైద్య సేవలు అందని ద్రాక్షగానే మారాయి.ఎండ కాలంలో వడ దెబ్బలు తగలకుండా ప్రజలకు జాగ్రత్త తీసుకోవాలని చెప్పి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ లు ఇచ్చే వైద్యులు అందుబాటులో లేకపోవడంతో గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. పోలేపల్లి రామ్ నగర్ పల్లె దావఖనలో అసలు వైద్యులు లేక పోవడంతో మూసిన తలుపులు తెరవడం లేదు. దీంతో పల్లె ప్రజలు చిన్నపాటి జ్వరం, అస్వస్థతలకు విటి నగర్ ఆసుపత్రికి పరుగులు తీయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. హైదరాబాద్ మహా నగరం నుండి రాకపోకలు ఉండడంతో వారానికి ఒకటి రెండు సార్లు ఏఎన్ఎం, వస్తు పోతున్నారని స్థానికులు చెబుతున్నారు. ఇట్టి విషయం పై వీటి నగర్ ప్రాథమిక కేంద్ర వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ ను వివరణ కోరగా కుర్మపల్లి ఏ ఎన్ ఎం ఔట్ రీచ్ సెషన్ లో ఉన్నట్టు తెలిపారు. ఆశ వర్కర్లు పల్లె దావఖనలో ఉండాలి ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విధుల్లో ఉండాలి విధులకు సక్రమంగా హాజరుకాని వైద్య సిబ్బంది పట్ల కఠినంగావ్యవరిస్తాం వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు..

# డబుల్ బెడ్రూమ్ లబ్ధిదారుల సమస్యల పరిష్కాకృషి చేస్తా...

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద

**కుత్బుల్లాపూర్, మే 3 (జనం సాక్షి) :** డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల సమస్యల పరిష్కారం కోసం తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని బాచుపల్లి, నిజాంపేట్ లో గల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాలను ఆయన అధికారాలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తాగునీటి సరఫరా, భూగర్భ డ్రైనేజ్, తదితర అత్యవసర సమస్యలను వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డబుల్ బెడ్ రూంలో నివాసాలు ఉండడం లేదని పలువురికి జిహెచ్ఎంసి అధికారులు నోటీసులు పంపించడంపై ఎమ్మెల్యే స్పందించారు. మౌలిక వసతులు కల్పించకుండా నివాసాలు ఎలా ఉంటారని ఆయన ప్రశ్నించారు. వెంటనే లబ్ధిదారులకు మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ గాజుల సుజాత, రాఘవేందర్రావు రజిత రవికాంత్, కులను మీనా సునీల్ రెడ్డి, కో ఆప్షన్స్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్, అధికారులు డబుల్ బెడ్ రూమ్ ప్రాజెక్టు డైరెక్టర్ రవీందర్, వాటర్ వర్క్స్ బిజిఎం చంద్రమోహన్, టి డబ్ల్యూ ఎస్ ఈ రవీందర్, డి ఈ మారుతి, నరసయ్య, ఏయ్ దుర్గాప్రసాద్, కరుణాకర్, మున్సిపల్ మేనేజర్ పవన్, ఏ ఈ ప్రవీణ్, శానిటేషన్ ఇంచార్జ్ సుకృత, డబుల్ బెడ్ రూమ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శకాలనీ సమస్యలు పరిష్కరించేందుకు నిధులు మంజూరు చేయాలి



**శంకర్పల్లి, మే 3 (జనంసాక్షి) :** శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని ఆదర్శ కాలనీ సమస్యలు పరిష్కరించేందుకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ కాలనీ అధ్యక్షుడు వై రామచంద్ర ప్రధాన కార్యదర్శి బి రాములు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మున్సిపల్ కమిషనర్ యోగేష్ నాయక్ కు వినతి పత్రం అందజేశారు.శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ కాలనీ ఏర్పాటై సుమారు 20 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ సమస్యలు తాండవిస్తున్నాయని మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు మంజూరు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. కాలనీలో మురుగునీటి సమస్య తీవ్రంగా ఉందని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. నాలుగు సంవత్సరాల క్రితం ఆదర్శ కాలనీ పేరుతో సొసైటీగా ఏర్పడి సొంత డబ్బులు పోగు చేసుకొని కరెంటు స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, రోడ్లపై మట్టి వేయడం తదితర కార్యక్రమాలు చేయడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ ద్వారా కేవలం తాగునీరు, వీధిలైట్లు మాత్రమే ఏర్పాటు చేశారని తెలిపారు. మురుగు కాలువలు, సిమెంట్ రోడ్ల నిర్మాణం కు పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శనగర్ కాలనీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎస్ రవీందర్ ఎం శ్రీనివాస్ కోశాధికారి బి నారాయణ, బి.మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయి

- బొంపల్లి గ్రామ నిర్వాహకులు



**దోమ, మే 3 (జనం సాక్షి) :** క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడడమే కాకుండా మనిషికి, మనిషికి మధ్య ప్రేమానురాగాలను పెంచుతాయని బొంపల్లి గ్రామ నిర్వాహకులు అన్నారు. శనివారం దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో బిపిఎల్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బిపిఎల్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ లో మొత్తం ఆరు టీంలు పాల్గొనగా ప్రతి రోజు రెండు టీంలు అడుతాయని, ఫైనల్ లో రెండు టీంలు విజేతలుగా నిలుస్తాయని తెలిపారు. మొదటి విజేతకు రూ.10 వేల బహుమతి అందించగా, రెండవ టీంకు రూ.5 వేల నగదు బహుమతి ని అందిస్తామని చెప్పారు. ప్రతి టీంకు నియమ నిబంధనలు వర్తిస్తాయని పేర్కొన్నారు.ప్రతి టీంలో క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి, క్రీడల్లో తమ ప్రతిభను కనబరచాలన్నారు. వారికి సైతం బహుమతులు ఉంటాయని చెప్పారు. స్నేహపూర్వకంగా క్రీడలను ఆడుకోవాలి కానీ, గెలిచిన వారు ఓడిన వారిని హేళన చేయకుడదన్నారు. స్నేహపూర్వకంగా క్రీడా స్ఫూర్తితో మెలిగి క్రీడాకారులు నిర్వాహకులకు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా వ్యాధిని తరిమేద్దాం

- ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి
- ఖమ్మంలో తలసేమియా డేకు విశేష స్పందన



**ఖమ్మం, మే 3 (జనం సాక్షి) :** తలసేమియా అనే వ్యాధి చిన్నారుల పాలిట శాపంగా మార కూడదని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి అన్నారు. శనివారం ఖమ్మంలోని ఐఎంఏ హాల్లో తలసేమియా సికిల్ సెల్ సొసైటీ ఆధ్వర్యంలో తలసీమియా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి మాట్లాడుతూ... 2024 డిసెంబర్ లో పార్లమెంటు సాక్షిగా తలసేమియా వ్యాధి గురించి చర్చ జరిపారని గుర్తు చేశారు. వ్యాధి నిర్మూలనకు ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక సమగ్రమైన విధానాన్ని తీసుకురావాలని ఎంపీ అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో తలసీమియా సికిల్ సెల్ సొసైటీ 4500 మంది తలసేమియ బాధితులకు చేస్తున్న అమూల్యమైన సేవలు చాలా విలువైనవని అన్నారు. తలసేమియా బాధితులకు, తలసీమయా సికిల్ సెల్ సొసైటీ కి ఎప్పుడు, ఎలాంటి అవసరం వచ్చినా తప్పకుండా అందుబాటులో ఉంటానని ఎంపీ హామీ ఇచ్చారు. తలసేమియా అనేది రాబోవు రోజుల్లో కనిపించకుండా పోవాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తలసేమియా అంతానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని ఎంపీ రఘురాంరెడ్డి అన్నారు. తన వంతుగా ఎల్లప్పుడూ తల సేమియా నివారణకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. తల సేమియా సికిల్ సెల్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ రత్నావళి కొత్తపల్లి మాట్లాడుతూ... తల సేమియా ముక్త్ భారత్ కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. తొలుత ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి సభా కార్యక్రమాన్ని ప్రారంభించగా... జిల్లా నుండి తరలివచ్చిన సుమారు 400 మంది తలసేమియా బాధితులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం తల సేమియా చిన్నారులు చేసిన డ్యాన్సులు అందరిని ఆకట్టుకున్నాయి. తలసేమియా ఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డిని సొసైటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ సి ఎస్ వైస్ ప్రెసిడెంట్ రత్నావళి, టిఎస్సిఎస్ ఖమ్మం జిల్లా ప్రెసిడెంట్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ కంభంపాటి నారాయణరావు, డాక్టర్ కే జగదీష్ బాబు, సీనియర్ వైద్యులు డాక్టర్ నాగమణి, డాక్టర్ ఖలీఖ్, టి ఎస్ సి ఎస్ సభ్యులు శివ రతన్ అగర్వాల్, కిరణ్, రక్త దాతలు మిరియాల జగన్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# విపణి

**● రూ. 1000 కోట్లు దాటిన 'ఐవోబీ'**

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ సంస్థ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ (ఐవోబీ) గతేడాది (2024-25) చివరి త్రైమాసికంలో పటిష్ఠ ఫలితాలు సాధించింది. జనవరి-మార్చి (క్యూ4)లో నికర లాభం 30% జంప్‌చేసి రూ.1,050 కోట్లను తాకింది. మొండి రుణాలు తగ్గడం, వడ్డీ ఆదాయం పుంజుకోవడం ఇందుకు దోహదపడింది. అంతక్రితం ఏడాది (2023-24) ఇదే కాలంలో కేవలం రూ. 808 కోట్లు ఆర్జించింది.మొత్తం ఆదాయం రూ. 9,106 కోట్ల నుంచి రూ. 9,215 కోట్లకు బలపడింది. వడ్డీ ఆదాయం మరింత అధికంగా రూ. 6,629 కోట్ల నుంచి రూ. 7,634 కోట్లకు బలపడింది. ఈ ఏడాది సెక్యూరిటీల జారీ ద్వారా రూ. 4,000 కోట్లు సమీకరించనున్నట్లు బ్యాంక్ ఎండీ, సీఈవో అజయ్ కుమార్ శ్రీవాస్తవ వెల్లడించారు. తద్వారా బ్యాంక్‌లో ప్రభుత్వ వాటా 94.61 శాతం నుంచి 90 శాతానికి దిగిరానున్నట్లు పేర్కొన్నారు. స్థూల మొండి బకాయిలు (ఎన్‌పీఏలు) 3.1 శాతం నుంచి 2.14 శాతానికి, నికర ఎన్‌పీఏలు 0.57 శాతం నుంచి 0.37 శాతానికి తగ్గాయి. ఐవోబీ షేరు ఎన్‌ఎస్‌ఈలో 0.6% లాభంతో రూ.38 వద్ద క్లోజైంది.

**● స్టాక్ మార్కెట్‌లో కొత్త ఇండెక్స్**

ముంబై: స్టాక్ ఎక్స్ఛేంజీ దిగ్గజం ఎన్ఎస్ఈ తాజాగా నిఫ్టీ వేవ్స్ ఇండెక్స్‌ను ప్రవేశపెట్టింది. మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్, గేమింగ్ పరిశ్రమలకు ప్రాతినిధ్యం వహించే 43 లిస్టెడ్ కంపెనీలతో ఇండెక్స్‌ను రూపొందించింది.తద్వారా ఫిల్మ్, టీవీ, డిజిటల్ ప్లాట్‌ఫామ్స్, మ్యూజిక్, గేమింగ్ తదితర వివిధ పరిశ్రమలకు చోటు కల్పించింది.స్టోరీలు, మ్యూజిక్, ఇన్నోవేషన్, క్రియేటివ్ స్పిరిట్ ఇకపై దేశం నుంచి భారీగా ఎగుమతికానున్నట్లు 2025 వేవ్స్‌లో ఎన్ఎస్ఈ ఇండెక్స్‌ను విడుదల చేస్తూ మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ పేర్కొన్నారు.

# రోజూ బంగారం ధర.. ఎవరు నిర్ణయిస్తారు..?

**ప్రపంచవ్యాప్తంగా బంగారం నిలువలు పరిమితంగా ఉండడంతో దాని విలువ పెరుగుతోంది. ప్రస్తుతం బంగారం ధర రూ.96 వేలకుపైగా చేరింది. నిత్యం దీని ధర మారుతుంటోంది.అయితే ఇంతకీ ఈ ధరను ఎవరు నిర్ణయిస్తారనే అనుమానం ఎప్పుడైనా వచ్చిందా.. దీని ధరను నిర్ణయించడంలో అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావం ఎంతమేరకు ఉంటుంది.. అందుకు ఎలాంటి సంస్థలు నిర్ణయాత్మకంగా ఉంటాయి.. అనే అంశాలను తెలుసుకుందాం.**



పసిడి ధరలను ప్రభావితం చేసే అంతర్జాతీయ అంశాలు.లండన్ బులియన్ మార్కెట్ అసోసియేషన్ (ఎల్‌బీఎంఏ) ఫిక్సింగ్.ఎలక్ట్రానిక్ వేలం ప్రక్రియ ద్వారా ఎల్‌బీఎంఏ రోజుకు రెండుసార్లు బెంచ్‌మార్క్ బంగారం ధరలను నిర్ణయిస్తుంది. ఈ ధరలు ప్రపంచ వాణిజ్యం, పెట్టుబడులకు రిఫరెన్స్ పాయింట్‌గా పనిచేస్తాయి.కమొడిటీ ఎక్స్ఛేంజ్-కామెక్స్ (న్యూయార్క్), షాంఘై గోల్డ్ ఎక్స్ఛేంజ్ (ఎస్‌జీఈ), మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజ్-ఎంసీఎక్స్ (ఇండియా) వంటి ప్రధాన ఫైనాన్షియల్ ఎక్స్ఛేంజీలు బంగారం ధరలను నిర్ణయించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ట్రేడింగ్ యాక్టివిటీ, ఇన్వెస్టర్ సెంటిమెంట్, స్పెక్యులేషన్ ఆధారంగా నేరుగా ధర కదలికలను ప్రభావితం చేస్తాయి.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ), యూఎస్ ఫెడరల్ రిజర్వ్ (ఫెడ్), యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ (ఈసీబీ)తో సహా కేంద్ర బ్యాంకులు గణనీయమైన బంగారు నిల్వలను కలిగి ఉన్నాయి. వారి క్రయవిక్రయాలు ప్రపంచవ్యాప్తంగా బంగారం ధరలను ప్రభావితం చేస్తాయి.బంగారం తరచూగా ద్రవ్యోల్బణం, ఆర్థిక తిరోగమనానికి వ్యతిరేకంగా రక్షణ కవచంగా ఉపయోగించబడుతుంది. ప్రపంచ మార్కెట్లు మాంద్యం, వాణిజ్య వివాదాలు లేదా భౌగోళిక రాజకీయ సంఘర్షణలు వంటి అనిశ్చితిని ఎదుర్కొన్నప్పుడు బంగారం ధరలు పెరుగుతాయి.భారతదేశంలో బంగారం దిగుమతులపై ఆధారపడుతుంది. ప్రభుత్వం కస్టమ్ సుంకాలు పసిడి ధరను నిర్ణయిస్తాయి. ఇవి స్థానిక ధరలను నేరుగా ప్రభావితం చేస్తుంది. పన్ను విధానాల్లో మార్పులు బంగారాన్ని మరింత ఖరీదైనది లేదా సరసమైనదిగా మారుస్తాయి.బంగారం అమెరికా డాలర్లలో ట్రేడ్ అవుతుంది కాబట్టి, భారత రూపాయి మారకం రేటులో హెచ్చుతగ్గులు దేశీయ పసిడి ధరలను ప్రభావితం చేస్తాయి. రూపాయి బలహీనపడితే భారతీయ కొనుగోలుదారులకు బంగారం ఖరీదుగా మారుతుంది.దేశంలో బంగారం పట్ల బలమైన సాంస్కృతిక అనుబంధం ఉంది. ముఖ్యంగా దీపావళి, అక్షయ తృతీయ వంటి పండుగలు, వివాహ సీజన్లలో దీన్ని అధికంగా కొనుగోలు చేస్తారు. ఈ సమయంలో డిమాండ్ పెరగడం వల్ల ధరలు పెరుగుతాయి.బంగారం స్థానిక లభ్యత, ఆభరణాల రూపకల్పనలో వినియోగదారుల ప్రాధాన్యతలు, బంగారు పెట్టుబడి ఉత్పత్తులలో ఆవిష్కరణలు (ఈటీఎఫ్‌లు, డిజిటల్ బంగారం మొదలైనవి) వివిధ ప్రాంతాల్లో ధర వ్యత్యాసాలను ప్రభావితం చేస్తాయి. ఐబీజేఏ గ్లోబల్ బెంచ్‌మార్క్‌లు, దేశీయ మార్కెట్ పరిస్థితుల ఆధారంగా రోజువారీ ధరల మార్గదర్శకత్వాన్ని అందిస్తుంది. రిటైల్ బంగారం ధరలో స్థిరత్వాన్ని నిర్ధారిస్తుంది.బంగారం ధరలు ఎప్పుడూ స్థిరంగా ఉండవు. అవి ఆర్థిక విధానాలు, ప్రపంచ ఆర్థిక ధోరణులు, వినియోగదారుల ప్రవర్తనల కారణంగా మారుతాయి. అంతర్జాతీయ, దేశీయ కారకాలను అర్థం చేసుకోవడం ద్వారా పెట్టుబడిదారులు, కొనుగోలుదారులు బంగారాన్ని ఎప్పుడు కొనాలి.. ఎప్పుడు అమ్మాలి లేదా పెట్టుబడి పెట్టాలి అనే దానిపై నిపుణులు సలహాతో నిర్ణయాలు తీసుకోవచ్చు.

## బంగారం మళ్లీ తగ్గిందా.. పెరిగిందా?

దేశంలో భారీగా పెరిగి తారాస్థాయికి చేరిన బంగారం ధరలు నెమ్మదిగా దిగివస్తున్నాయి. వరుస తగ్గుదలలతో పసిడి కొనుగోలుదారుల్లో ఉత్సాహం తిరిగొచ్చింది.వరుసగా తగ్గుతూ వచ్చిన బంగారం ధరలు నేడు స్థిరంగా ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు, డాలర్‌తో రూపాయి మారకం రేటు, స్థానిక డిమాండ్ వంటి అంశాలు భారత్‌లో పసిడి ధరలపై ప్రభావం చూపుతున్నాయి. మే 3 నాటికి దేశంలోని ప్రధాన నగరాల్లో 24 క్యారెట్, 22 క్యారెట్ బంగారం ధరలు ఈ విధంగా ఉన్నాయి..

ఆంధ్రా,తెలంగాణల్లో

- 24 క్యారెట్ బంగారం (10 గ్రాములు): రూ.95,510
- 22 క్యారెట్ బంగారం (10 గ్రాములు): రూ.87,550

హైదరాబాద్ సహా తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో బంగారం ధరలు స్థిరంగా ఉన్నప్పటికీ, స్థానిక జ్యువెలరీ షాపుల్లో మేకింగ్ ఛార్జీలు,జీఎస్టీ కారణంగా కొంత వ్యత్యాసం కనిపిస్తుంది. నిన్నటితో పోలిస్తే వీటి ధరల్లో నేడు ఎలాంటి మార్పు లేదు.

**చెన్నైలో..:**

24 క్యారెట్ బంగారం (10 గ్రాములు): రూ.95,510


- 22 క్యారెట్ బంగారం (10 గ్రాములు): రూ.87,550

చెన్నైలో బంగారం ధరలు ఇతర నగరాలతో పోలిస్తే కొంచెం ఎక్కువగా ఉన్నాయి. ఇక్కడ పోర్ట్ సౌకర్యాలు, డిమాండ్ ఈ ధరలను ప్రభావితం చేస్తున్నాయి. నిన్నటితో పోలిస్తే వీటి ధరల్లో నేడు ఎలాంటి మార్పు లేదు.

**ఢిల్లీలో..**

- 24 క్యారెట్ బంగారం (10 గ్రాములు): రూ.95,660
- 22 క్యారెట్ బంగారం (10 గ్రాములు): రూ.87,700


ఢిల్లీలో బంగారం ధరలు రవాణా ఖర్చులు, స్థానిక ట్యాక్స్‌ల కారణంగా కొంత ఎక్కువగా ఉన్నాయి.




# ముగ్గురిదీ ఒకటే సీక్రెట్!

## జుక్.. జాబ్స్.. గేట్స్‌లకు ఒకే సారూప్యత

స్టీవ్ జాబ్స్.. బిల్ గేట్స్.. మార్క్ జుకర్‌బర్గ్.. ముగ్గురూ టెక్ ప్రపంచాన్ని శాసించి బిలియన్ డాలర్లు సంపాదించిన వ్యాపారాధినేతలు. వీరి విజయ రహస్యమేంటో తెలిసి?పోయింది!బలమైన నాయకత్వం, వ్యూహాత్మక దార్శనికత, సమర్థవంతమైన కమ్యూనికేషన్ ప్రధాన లక్షణాలుగా ఉన్నప్పటికీ, ఈ ముగ్గురికీ సారూప్యత ఉన్న అంశం మరొకటి ఉందని డొనాల్డ్ జి కాస్టెల్లో కాలేజ్ ఆఫ్ బిజినెస్ పరిశోధకులు వెల్లడించారు. ఈ ముగ్గురు సీఈఓలు ఎడమచేతి వాటం వారే. జర్నల్ ఆఫ్ బిహేవియరల్ అండ్ ఎక్స్‌పెరిమెంటల్ ఫైనాన్స్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం.. ఎడమచేతివాటం కలిగిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఆవిష్కరణలు, విజయవంతమైన కంపెనీలతో దూసుకెళ్లడానికి, వారి ఎడమ చేతి వాటానికి సంబంధం ఉంది. కుటుంబ అనుభవాలు, జన్యుపరమైన వారసత్వం, అకడమిక్ నేపథ్యం, వారు ఎంచుకున్న కెరీర్ మార్గాలు, ఇంకా మరెన్నో అంశాలు కూడా సీఈఓల విజయాలకు కారణం కావచ్చని అధ్యయన సహ రచయిత ప్రొఫెసర్



లాంగ్ చెన్ తెలిపారు.ఈ అధ్యయనం కోసం పరిశోధకులు 472 కంపెనీలకు చెందిన 1,000 మందికి పైగా సీఈవోలను విశ్లేషించారు. రాయడం, గీయడం, తినడం, విసరడం వంటి కార్యకలాపాల్లో నిమగ్నమైన సీఈఓల ఫొటోలు, వీడియోలను పరిశీలించి వారి ఆధిపత్యాన్ని నిర్ధారించారు. అనుమానం వచ్చినప్పుడు ఆయా కంపెనీలకు ఫోన్లు చేయడం లేదా వివరణ కోసం ఈమెయిల్స్ పంపడం చేసేవారు. వారు ఏ చేతి మణికట్టుపై వాచీలు ధరించారో కూడా తాము గమనించామని అధ్యయనకర్తలు చెప్పుకొచ్చారు. సాధారణంగా ఎడమచేతి వాటం ఉన్నవారు వాచీని తమ కుడి చేతికి ధరిస్తారు. సీఈఓల్లో అత్యధికులు కుడిచేతి వాటం వారే. వీరు 91.4 శాతం మంది ఉండగా 7.9 శాతం మంది మాత్రమే ఎడమచేతి వాటం వారున్నారు. 0.7 శాతం మంది రెండు చేతివాటాలున్నవారు తేలారు. లెఫ్ట్ హ్యాండ్ సీఈఓల నేతృత్వంలోని సంస్థలు గణనీయంగా అధిక సృజనాత్మక ఉత్పత్తిని ప్రదర్శించాయని, మరింత ప్రత్యేకమైన పేటెంట్లను కలిగి ఉన్నాయని తదుపరి విశ్లేషణలో వెల్లడైంది.ఏదైనా సంస్థ కుడిచేతివాటం ఉన్న సీఈవో నుంచి ఎడమచేతివాటం సీఈఓకి చేతుల్లోకి మారిన తర్వాత ఆ సంస్థ పేటెంట్లు, ప్రశంసాపత్రాల సంఖ్య మరింత పెరుగుతోందని ఫలితాలు సూచిస్తున్నాయి. అదే సమయంలో ఎడమచేతివాటం సీఈవో నుంచి కుడిచేతివాటం సీఈఓకి మారిన కంపెనీల ఇన్నోవేషన్ అవుట్‌పుట్‌లో ఇలాంటి మార్పు కనిపించడం లేదని అధ్యయనం పేర్కొంది.ఎడమచేతివాటం సీఈఓలు నిర్వహించే సంస్థలు ఎక్కువ మంది విదేశీ ఉద్యోగులను నియమించుకునే అవకాశం ఉంటుంది. వారు దేశీయ ఉద్యోగుల కంటే ఎక్కువ ఇన్నోవేషన్ అవుట్ పుట్ ఇస్తారని భావిస్తారు.కుడిచేతివాటం సీఈవోలతో పోలిస్తే ఎడమచేతివాటం సీఈవోలు కాస్త ఎక్కువ ఓపెన్ మైండెడ్ గా ఉంటారు. సృజనాత్మకతను ప్రోత్సహించడంలోనూ ముందుంటారు.



# పాక్ గజ.. గజ..

ఇస్లామాబాద్/వాషింగ్టన్/శ్రీనగర్/న్యూఢిల్లీ: భార త 'పహల్గాం ప్రతీకార'ప్రయత్నాలు చూసి పాకిస్తాన్ బెదిరిపోతోంది. ఉద్రిక్తతలను ఎలాగైనా తగ్గించేలా భారత్‌ను ఒప్పించాలంటూ అరబ్ దేశాలను ఆశ్రయించింది. సౌదీ అరేబియా, యూఈఏ, కువైట్ తదితర దేశాలకు పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్ శుక్రవారం ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. పాక్‌లోని ఆ దేశాల రాయబారులతో ఆయన ప్రత్యేకంగా భేటీ అయ్యారు. దక్షిణాసియాలో సుస్థిరతనే కోరుతున్నామంటూ శాంతి వచనాలు వల్లెవేశారు. పహల్గాం దాడితో పాక్‌కు ఏ సంబంధమూ లేదంటూ పాతపాటే పాడారు.పాక్‌లో చైనా రాయబారి జియాంగ్ జైడాంగ్‌తో కూడా షహబాజ్ భేటీ అయ్యారు. ఉగ్రవాదంపై పోరుతో భారత్‌కు తాము పూర్తిస్థాయిలో దన్నుగా నిలుస్తామని అమెరికా పునరుద్ఘాటించింది. ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోదీకి తమ పూర్తి మద్దతుందని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి టామీ బ్రూస్ స్పష్టం చేశారు. భారత్, పాక్ మధ్య నెలకొన్న పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నట్టు చెప్పారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఈ విషయమై నిర్ణాయక వ్యాఖ్యలు చేశారు. పాక్ భూభాగం నుంచి మారణకాండకు దిగుతున్న ఉగ్రవాదులను వెదికి పట్టుకోవడంలో భారత్‌కు సహకరించాలని దాయాదికి హితవు పలికారు."ఇరుదేశాల మధ్య పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయి. అవి రెండు అణుదేశాల ప్రాంతీయ యుద్ధంగా మారొద్దన్నదే మా ఉద్దేశం. ఏం జరుగుతుందో చూద్దాం"అని గురువారం ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన అభిప్రాయపడ్డారు. పహల్గాం దాడి సమయంలో వాన్స్ కుటుంబంతో పాటు భారత్‌లోనే ఉండటం తెలిసిందే. దాయాదుల మధ్య ఉద్రిక్తతలు తగ్గాలని బ్రిటన్ ఆకాంక్షించింది. పహల్గాం దాడిని హౌస్ ఆఫ్ లార్డ్స్ తీవ్రంగా ఖండించినట్టు పేర్కొంది. వాటిని నిరసిస్తూ బ్రిటన్‌లో కొద్ది రోజులుగా శాంతియుత ఆందోళనలు జరుగుతున్న వైనం కూడా సభలో చర్చకు వచ్చినట్టు పేర్కొంది.పాక్ ఉగ్రవాదులకు ఆశ్రయంగా మారడం నిజమేనని ఆ దేశ మాజీ విదేశాంగ మంత్రి, పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ చైర్‌పర్సన్ బిలావల్ భుట్టో కూడా అంగీకరించారు. మూడు దశాబ్దాలుగా పాక్ ఉగ్రవాదాన్ని పెంచి పోషించిందని ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవల అంతర్జాతీయ మీడియా సాక్షిగా అంగీకరించడం తెలిసిందే. దీనిపై స్కై న్యూస్ ఇంటర్వ్యూలో బిలావల్ ఈ మేరకు స్పందించారు. రక్షణ మంత్రి వ్యాఖ్యలతో ఏకీభవిస్తారా అని ప్రశ్నించగా, 'అది పెద్ద రహస్యమేమీ కాదు. పాక్‌ది ఉగ్రవాద గతమే"అంటూ పాక్ నిర్వాకాన్ని బాహాటంగా అంగీకరించారు. అయితే దానివల్ల దేశం ఎంతగానో నష్టపోయిందని వాపోయారు."ఉగ్రవాదం పాక్‌కే కాదు, అంతర్జాతీయ సమాజానికి కూడా పెనుబెడదగా పరిణమించింది. పాక్ దశలవారీగా ఉగ్రవాదానికి మద్దతిస్తూ వచ్చింది. మా సమాజం ఇస్లామీకరణ, సైనికీకరణ దశల గుండా సాగింది. వీటన్నింటివల్లా మేం నష్టపోతూ వచ్చాం. అయితే వాటినుంచి పాఠాలు నేర్చుకున్నాం. సింధూ పరివాహక నదులకు భారత్ నీరు వదలకుంటే రక్తం పారుతుందంటూ బిలావల్ ఇటీవల రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం తెలిసిందే. తన ఉద్దేశం అది కాదని ఆయన తాజాగా చెప్పుకొచ్చారు. "నీటిని ఆపడాన్ని యుద్ధ చర్యగానే పరిగణిస్తామని మా ప్రభుత్వమే చెప్పింది. యుద్ధం జరిగితే పారేది రక్తమేగా. అదే నేనూ చెప్పా"అన్నారు. మరోవైపు సింధూ జల ఒప్పందం నిలుపుదలను నిరసిస్తూ భారత్‌కు దౌత్య నోటీసులివ్వాలని పాక్ యోచిస్తోంది. ఈ అంశాన్ని అంతర్జాతీయ వేదికల మీదా లేవనెత్తేందుకు సిద్ధమవుతోంది.పాక్ ప్రేరేపిత హాకర్ గ్రూపులు భారత వెబ్‌సైట్లపై శుక్రవారం మరోసారి భారీగా సైబర్ దాడులకు దిగాయి. జమ్మూలోని ఆర్మీ స్కూల్స్, రిటైర్డ్ సైనికుల ఆరోగ్య సేవలు తదితరాలకు సంబంధించిన సైట్లను హాక్ చేసేందుకు విఫలయత్నం చేశాయి. సైబర్ గ్రూప్ హెూక్స్1337, నేషనల్ సైబర్ క్రూ పేరిట దాడులు జరిగినట్టు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. "పాక్‌తో పాటు పలు పశ్చిమాసియా దేశాలు, ఇండొనేసియా, మొరాకో తదితర చోట్ల నుంచి ఈ సైబర్ దాడులు జరిగాయి. వాటికి పాల్పడ్డ పలు సంస్థలు ఇస్లామిక్ భావజాలానికి మద్దతు పలుకుతున్నట్టు చెప్పుకున్నాయి. పహల్గాం దాడి నుంచీ ఈ తరహా దాడులు విపరీతంగా పెరిగిపోయినట్టు వెల్లడించాయి. ఇదంతా పాక్ హైబ్రిడ్ యుద్ధతంత్రంలో భాగమని అనుమానిస్తున్నారు.గురువారం రాత్రి కూడా కాల్పులకు తెగబడింది. కుప్వారా, బారాముల్లా, పూంచ్, నౌషేరా, అఖ్నూర్ ప్రాంతాల్లో ఎలాంటి కవ్వింపులూ లేకుండానే పాక్ దళాలు తేలికపాటి ఆయుధాలతో కాల్పులకు దిగినట్టు సైన్యం అధికార ప్రతినిధి వెల్లడించారు. "తొలుత ఉత్తర కశ్మీర్‌లో కుప్వారా, బారాముల్లా జిల్లాల్లో మొదలైన కాల్పులు జమ్మూ ప్రాంతంలోని పూంచ్, అఖ్నూర్ సెక్టర్లకు విస్తరించాయి.అనంతరం నౌషేరాలోని సుందర్బనీ, జమ్మూ జిల్లాలో అంతర్జాతీయ సరిహద్దు గుండా పర్గ్వాల్ సెక్టర్లోనూ కాల్పులకు తెగబడ్డాయి. వాటిని భారత సైన్యం దీటుగా తిప్పికొట్టింది"అని తెలిపారు. ఉద్రిక్తతలు మరింత పెరగవచ్చన్న అంచనాల నేపథ్యంలో జమ్మూ కశ్మీర్‌లోని సరిహద్దు గ్రామాల ప్రజలు సురక్షితంగా తలదాచుకునేందుకు యుద్ధ ప్రాతిపదికన కమ్యూనిటీ, వ్యక్తిగత బంకర్లను సిద్ధం చేసుకుంటున్నారు.



## త్వరలో భారత్ రోడ్లపై

# టెస్లా సైబర్‌ట్రక్

**మొదటి ఓనర్ ప్రముఖ పారిశ్రామిక వేత్త లవ్జీ దాలియా**

**జనంసాక్షి:**అమెరికాలో టాప్ ఎలక్ట్రిక్ వాహన తయారీదారుగా ఉన్న టెస్లా సంస్థ కార్లు భారత్‌లోకి ప్రవేశించాయి. సూరత్‌కు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త లవ్జీ దాలియా టెస్లా సైబర్‌ట్రక్‌ను కొనుగోలు చేసినట్లు తెలిపారు.వారం రోజులుగా టెస్లా సైబర్‌ట్రక్ సూరత్ రోడ్లపై కనిపిస్తూ సందడి చేస్తుంది. అయితే ఈ వాహనాన్ని దుబాయ్ నుంచి దిగుమతి చేసుకున్నట్లు దాలియా కుమారుడు పీయూష్ తెలిపారు.

*ధర రూ.60 లక్షలు..*

లావ్జీ దాలియా కొనుగోలు చేసిన టెస్లా సైబర్‌ట్రక్ భారత్‌లోనే మొదటిదని పీయూష్ పేర్కొన్నారు. 'మేము ఆన్‌లైన్‌లో తనిఖీ చేసిన దాని ప్రకారం, ఈ సైబర్‌ట్రక్ దేశంలోనే మొదటిది. అమెరికాలోని టెక్సాస్‌లో ఉన్న టెస్లా షోరూమ్‌లో ఆరు నెలల క్రితం ఈ కారును బుక్ చేశాం. కొద్దీ రోజుల కిందటే దీన్ని దుబాయ్‌లో డెలివరీ చేశారు. అక్కడి నుంచి భారత్ తీసుకొచ్చాం' అని స్పష్టం చేశారు. ఈ సైబర్‌ట్రక్ వేరియంట్ ధర సుమారు రూ.60 లక్షలు ఉందని సోషల్ మీడియా ద్వారా తెలుస్తుంది.

*ఎవరీ లవ్జీ దాలియా?*

'లవ్జీ బాద్‌షా'గా పేరొందిన లవ్జీ దాలియా సూరత్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. దాంతోపాటు వజ్రాల వ్యాపారిగా, పవర్ లూమ్ యజమానిగా లావ్జీకి గుర్తింపు ఉంది. ఆయన చేస్తున్న దాతృత్వ కార్యక్రమాలకు గుర్తింపుగా స్థానికులు తనను బాద్‌షాగా పిలుస్తున్నారు. గోపీన్ డెవలపర్స్ అనే రియల్ ఎస్టేట్ సంస్థను స్థాపించారు. లాభాపేక్ష లేని సంస్థ గోపీన్ ఫౌండేషన్ ద్వారా దాతృత్వ కార్యక్రమాలు చేస్తున్నారు. తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో ప్రధాని మోదీతో కలిసి దిగిన ఫొటోను కూడా గతంలో షేర్ చేశారు.

## జాలీగా బయటకు వెళ్లి..

# జాక్‌పాట్ కొట్టేశారు

**అదృష్టమంటే ఇదే.. విహార యాత్ర వెళ్తే 2.87 కోట్ల నిధి సొంతం!**

ఇంట్లో బోర్ కొడుతుంది బ్రో.. ఎక్కడికైనా బయటకు వెళ్దామా?.. అంటూ సరదాగా విహారయాత్రకు వెళ్లిన ఇద్దరు వ్యక్తులకు జాక్‌పాట్ తగిలింది. అనుకోకుండా నక్క తోక తొక్కవురా బాబు.. అని సామెత అంటారు కదా.. అలాంటి రేంజ్‌తో వారిద్దరికి 2.87 కోట్ల నిధి దొరికింది. ఈ ఆసక్తికర ఘటన చెక్ రిపబ్లిక్ దేశంలో చోటుచేసుకుంది. ఈ జాక్‌పాట్ నిధికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. చెక్ రిపబ్లిక్‌లో ఇద్దరు వ్యక్తులు హైకింగ్ చేసుకుంటూ ఈశాన్య పోడ్‌క్ర్కోనోసి పర్వతాలలోని అడవిలోకి వెళ్లారు. ఇలా వారు కొంత దూరం నడుచుకుంటూ వెళ్లిన తర్వాత.. ఒకానొక ప్రదేశంలో తమ కాళ్ల కింద ఏదో ఉందని అనిపించింది. గట్టిగా అడుగులు వేయడంతో శబ్ధం వచ్చింది. దీంతో, అక్కడ కొంత భూమి



పొరను తీసి చూడగానే వారిని నిధి కనిపించింది. దానిలో 598 బంగారు నాణేలు, ఆభరణాలు, పొగాకు సంచులు కనిపించడంతో పర్యాటకులు ఆశ్చర్యపోయారు. అనంతరం, వాటిని ఈస్ట్ బోహేమియా మ్యూజియం స్వాధీనం చేసుకుంది. ఈ నిధి ఫిబ్రవరిలోనే దొరికినా.. మ్యూజియం అధికారులు తాజాగా ఈ విషయం వెల్లడించారు.

మ్యూజియం అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. నిధిలో దొరికిన వాటి విలువ సుమారు రూ.2.87 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. తాజాగా వాటి బరువు సుమారు 15 పౌండ్లు ఉంటుందని పేర్కొంది. అయితే, నిధిలో దొరికిన బంగారు నాణేలు 100 సంవత్సరాల క్రితం 1808 నుంచి 19వ శతాబ్దం ప్రారంభం నాటివని తెలిపారు. ఈ నిధిని 1921 కాలంలో దాచిపెట్టి ఉంటారని అన్నారు. ఇక, ఫ్రాన్స్, బెల్జియం, ఒట్టోమన్ సామ్రాజ్యం, ఓల్డ్ ఆస్ట్రియా-హంగేరీ నుంచి వచ్చిన కరెన్సీ కూడా ఈ నిధిలో ఉంది.ఇదిలా ఉండగా.. నాణేలపై ఉన్న చిన్న గుర్తులు 1918-1992 వరకు ఉన్న పూర్వ యుగోస్లేవియాలో ముద్రించి ఉంటారని స్థానిక మీడియా పేర్కొంది. రెండో ప్రపంచ యుద్ధం ముగింపులో నాజీలు రష్యన్ దళాలను బహిష్కరించినప్పుడు ముందుకు వస్తున్న రష్యన్ దళాల నుండి వెనక్కి తగ్గడం వల్ల ఈ నిధిని దాచి ఉంటారని అక్కడి ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.అయితే, పర్వతం వైపున నిధి ఎలా పాతిపెట్టబడిందో గుర్తించడానికి ప్రయత్నిస్తున్నట్టు అధికారులు వెల్లడించారు. దర్యాప్తు కొనసాగుతున్నప్పుడు 'చెక్' దేశ చట్టాన్ని అనుసరించి పర్యాటకులు ఇద్దరికీ మొత్తం విలువలో దాదాపు 10 శాతం పొందే అవకాశం ఉన్నట్టు చెప్పుకొచ్చారు. మరోవైపు.. విలువైన వస్తువులను భూమిలో నిధుల రూపంలో నిల్వ చేయడాన్ని పూర్వకాలంలో డిపోలు అని పిలిచే ఆచారం స్థానికంగా ఉన్నట్టు ప్రజలు చెబుతున్నారు.

# ఆలయంలో అపశృతి

క్షతగాత్రుల్లో కొంతమంది పరిస్థితి విషమంగా ఉంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. శ్రీ లైరాయ్ ఆలయంలో శుక్రవారం నుంచి వార్షిక జాతర ప్రారంభమైంది. దీంతో లైరాయ్ అమ్మవారిని దర్శించుకునేందుకు గోవా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఆ ఆలయంలో అనాదిగా వస్తున్న 'నిప్పులపై నడిచే' ఆచారంలో శనివారం తెల్లవారుజామున వేలాది మంది పాల్గొన్నారు. ఆ సమయంలో ఒక్కసారిగా రద్దీ ఎక్కువై పరిస్థితి అదుపు తప్పింది.భక్తులు ఒకరినొకరు తోసుకోవడంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఆరుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు వెల్లడించారు. ఎమర్జెన్సీ సర్వీసెస్ సిబ్బంది, పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపు తెచ్చేందుకు ప్రయత్నించారు. సహాయక చర్యలు చేపట్టి క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. జాతర దృష్ట్యా వచ్చే రద్దీని నియంత్రించేందుకు ఆలయ నిర్వాహకులు ఎలాంటి ఏర్పాట్లు చేయకపోవడం వల్లే ఈ దుర్ఘటన చోటుచేసుకుందని పోలీసులు అనుమానిస్తున్నారు.తొక్కిసలాటలో గాయపడిన వారిని గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ పరామర్శించారు. ఘటనాస్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ తనకు ఫోన్ చేసిన ప్రమాదంపై ఆరా తీసినట్లు తెలిపారు. అన్ని విధాలా అండగా ఉంటామని కేంద్రం భరోసా ఇచ్చినట్లు పేర్కొన్నారు.

# జేఎస్‌డబ్ల్యూ స్టీల్‌కు సుప్రీం షాక్

**న్యూఢిల్లీ:** భూషణ్ స్టీల్ అండ్ పవర్ (బీపీఎస్ఎల్)ను దక్కించుకోవడానికి సంబంధించి జేఎస్‌డబ్ల్యూ స్టీల్‌కు సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. కంపెనీ సమర్పించిన పరిష్కార ప్రణాళికను అత్యున్నత న్యాయస్థానం పక్కన పెట్టింది. ఇది దివాలా చట్టానికి (ఐబీసీ) విరుద్ధమని, అక్రమమని స్పష్టం చేసింది. ఐబీసీ కింద బీఎస్‌పీఎల్ లిక్విడేషన్ ప్రక్రియను ప్రారంభించాల్సిందిగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌ని (ఎన్‌సీఎల్‌టీ) సుప్రీం కోర్టు ఆదేశించింది.వివరాల్లోకి వెళ్తే, దివాలా చట్టం కింద 2021లో బీఎస్‌పీఎల్‌లో జేఎస్‌డబ్ల్యూ స్టీల్ 49% వాటా దక్కించుకుంది. తర్వాత దీన్ని 83%కి పెంచుకుంది. అయితే, ఇందుకు అనుసరించిన విధానం, నిబంధనలకు విరుద్ధంగా ఉందని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. అలాగే, నిర్దేశిత గడువులోగా పరిష్కార ప్రణాళికను అమలు




చేయలేదని పేర్కొంది. ఈ నేపథ్యంలో తాజా ఆదేశాలిచ్చింది. కోర్టు ఆదేశాలను పరిశీలిస్తున్నామని, పూర్తి ఉత్తర్వుల కాపీ అందిన తర్వాత తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని ఎక్స్ఛేంజీలకు జేఎస్‌డబ్ల్యూ స్టీల్ తెలిపింది. ఈ వార్తలతో శుక్రవారం జేఎస్‌డబ్ల్యూ స్టీల్ షేరు సుమారు 5% క్షీణించి రూ. 972 వద్ద ముగిసింది.

# రైతుల వద్ద నుండి ఆఖరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

## మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

**మంచిర్యాల ప్రతినిధి, మే 3 (జనంసాక్షి)**



మంచిర్యాల జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి ఆఖరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 341 కేంద్రాలు ప్రారంభించి ఇప్పటి వరకు 160 కొనుగోలు కేంద్రాల ద్వారా 4 వేల 335 మంది రైతుల వద్ద నుండి 37 వేల 730 టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 15 కోట్ల 47 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతుల వద్ద నుండి పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ నిబం ధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కనీస మద్దతు ధర పొందాలని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయలు అదనపు బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నిత్యం 4 వేల నుండి 6 వేల టన్నుల ధాన్యం కాంటా చేసి 155 లారీల ద్వారా 1 వేయి 600 నుండి 3 వేల టన్నుల ధాన్యం కరీంనగర్లోని 48 మిల్లులకు, జిల్లాలోని 16 మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు దాదాపు 3 కోట్ల రూపాయల నుండి 5 కోట్ల రూపాయలు సంబంధిత రైతుల బ్యాంక్ ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు ఆటోమెటిక్ యంత్రంతో శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాల వద్దకు నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకురావాలని, అకాల వర్షాల సమయంలో కేంద్రాలలో అందుబాటులో ఉన్న టార్పాలిన్లను వినియోగించుకోవాలని తెలిపారు. ధాన్యం కొలతలు పరీక్షించి గ్రేడ్ ఎ, సాధారణ రకాలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి

అసౌకర్యం కలుగకుండా కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, ఓ.ఆర్.ఎస్., గోనె సంచులు, టార్పాలిన్లు ఇతర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు.

# మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ పోస్టులకు నోటిఫికేషన్

## జిల్లా కలెక్టర్ దివాకర్ టి ఎస్.

**ములుగు ప్రతినిధి, మే 03(జనంసాక్షి)**



ఆర్ఏఎంపి (రైసింగ్ అండ్ ఆక్సిలీరేటింగ్ అఫ్ ఎంఎస్ఎంఈ పెర్ఫార్మన్స్) అనేది ప్రపంచ బ్యాంక్ మద్దతుతో కూడిన ఒక కేంద్ర ప్రభుత్వ పథకం, ఇది ఎంఎస్ఎన్ఈ (సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు) రంగం పనితీరును మెరుగుపరిచేందుకు, వేగవంతం చేసేందుకు ఉద్దేశించబడింది. ఈ పథకం ద్వారా, ఎంఎస్ఎంఈ లు మార్కెట్, ఫైనాన్స్, టెక్నాలజీ అప్గ్రేడేషన్కు ప్రాప్యతను పొందడానికి సహాయపడుతుంది. ఈ స్కీం మన రాష్ట్రంలో అమలు చేయడానికి ప్రతి జిల్లా పరిశ్రమల కేంద్రం లో సంస్థాభివృద్ధి కేంద్రం (ఈడీసీ)ను ఏర్పాటు చేసి అందులో మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ పోస్టులను సృష్టించడం జరిగింది. దీనిలో భాగంగా జాతీయ సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల సంస్థ వారు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 66 ( ప్రతి జిల్లా కు 2 (మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్) పోస్టుల చొప్పున ) పోస్టులను కాంట్రాక్టు పద్ధతిన భర్తీచేయడానికి తేదీ 11/04/2025 నాడు నోటిఫికేషన్ ను జారీ చేయడమైనది. దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ 10/05/2025 నోటిఫికేషన్ మరియు విద్యార్హతల కు సంబంధించిన వివరాల కొరకు www.nimsme.gov.in వెబ్ సైట్ ను సంప్రదించగలరు.

# అంగన్వాడీ కేంద్రాల్లో అందని కోడిగుడ్లు

## టెక్నికల్ ప్రాబ్లంతో పని చేయని ఫేస్ క్యాప్చర్

## కోడిగుడ్లకు నోచుకోని బాలింతలు, పిల్లలు

## సమస్యను పట్టించుకోని జిల్లా అధికారులు

**ములుగు ప్రతినిధి, మే 03(జనంసాక్షి)**



గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారం అందించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం ఏ లక్ష్యంతో అయితే అంగన్వాడీ కేంద్రాలను ప్రవేశపెట్టిందో ఆ లక్ష్యం నెరవేరడం లేదు. గత కొద్ది నెలలుగా సాంకేతిక కారణాల కారణంగా బాలింతలు, తల్లుల, తండ్రుల ఫేస్ క్యాప్చర్ కాకపోవడంతో వారికి కోడిగుడ్లు అందడం లేదు. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన రాష్ట్రమంతటా ఈ పరిస్థితి ఉందని ఇది ఒక ములుగు జిల్లాలోనే లేదని అంటూ దాటవేస్తున్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఈ జిల్లా మంత్రి కావడం మనందరి అదృష్టంగా భావించవచ్చు. అయితే క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను జిల్లా సంబంధిత అధికారులు మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారాన్ని పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అసలే వేసవికాలం గత నెల రోజుల నుండి విపరీతమైన ఎండలు ఉండడంతో బాలింతలు, పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బాలింతలు రోజుకు నాలుగైదు సార్లు కోడిగుడ్ల కోసం కేంద్రానికి రావడం ఫేస్ క్యాప్చర్ కాకపోవడంతో కోడిగుడ్లు ఇవ్వలేమని అంగన్వాడీ టీచర్లు పేర్కొంటుండడంతో

వారు తిరిగి వెళుతున్నారు. మండుటెండలో తమ పిల్లలను చంకలో ఎత్తుకొని అంగన్వాడీ కేంద్రాలకు వెళ్లడం, ఫేస్ క్యాప్చర్ కాకపోవడంతో తాము తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నామని మహిళలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఈ విషయంపై సంబంధిత అధికారులు దృష్టి పెట్టి సమస్యను పరిష్కరించాల్సిందిగా పలువురు కోరుతున్నారు.

# పక్కా ప్రణాళిక, లక్ష్యంతో ఉన్నతస్థానాలకు ఎదగాలి

**గంభీరావుపేట మే (జనంసాక్షి)**



: విద్యార్థులు పక్కా ప్రణాళిక, లక్ష్యంతో ఉన్నతస్థానాలకు ఎదగాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అభినందించారు. గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు విష్ణుప్రియ 580, విగ్నారెడ్డి 573, వైష్ణవి 553, అలేఖ్య 551 మార్కులు సాధించారు. సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సాయిహర్షిత్ 573, భానుతేజ 562, నవజీత్ 561, సుశృత 558, కావ్య 545, మైత్రి 531, భవ్య 535 మార్కులు సాధించారు. కలెక్టర్ వారిని అభినందించి జీవితంలో ఉన్నతశిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు. ఐఐటీ లక్ష్యంగా కష్టపడి చదువుతూ తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆయా విద్యాలయాల టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# శిల్ప లే ఔట్ రెండో దశ పనులు వేగంగా ముగించాలి

**శేరిలింగంపల్లి, మే 3 (జనంసాక్షి) :**



గచ్చిబౌలి నుండి కొండాపూర్ వరకు చేపట్టే శిల్ప లే ఔట్ రెండో దశ పనులను మే నెల చివరి వరకు పూర్తి చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి కర్ణన్ అధికారులను ఆదేశించారు. శనివారం శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ బోర్కడే హేమంత్ సహదేవ్ రావు తో కలిసి కమిషనర్ మల్కం చెరువు, గచ్చిబౌలి నుండి కొండాపూర్ వరకు చేపట్టే శిల్పాలే ఔట్ రెండో దశ పనులను కమిషనర్ పరిశీలించారు. మల్కం చెరువు వద్ద శానిటేషన్, కుక్కల బెడద పై వాకర్స్ ఫిర్యాదు చేయడంతో వెంటనే నిర్వాహకులతో మాట్లాడి వాకర్స్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారుల ను ఆదేశించారు. స్ట్రామ్ వాటర్ డ్రైన్ చెరువులోకి రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఖాజాగూడ జంక్షన్ వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా హెచ్.సిటీ ద్వారా చేపట్టే ఫ్లైఓవర్, అండర్ పాస్ నిర్మాణ స్థలాన్ని పరిశీలన చేశారు.గచ్చిబౌలి నుండి కొండాపూర్ వరకు మూడు వరుసల బై డైరెక్షన్ శిల్పా లే ఔట్ ఫ్లై ఓవర్ పనులను కమిషనర్ పరిశీలించారు. ఫ్లైఓవర్ పూర్తవ్వడానికి ఎంత కాలం పడుతుందని ఇంజనీరింగ్ అధికారులను అడుగగా ఫ్లైఓవర్ పైన బిటి, ఎల్ఈడి లైట్ల పనులు కొనసాగుతున్నాయని, సర్వీస్ రోడ్డు పనులు సుమారు 5 ఆస్తుల భూసేకరణ పక్రియ పూర్తయితే 15 రోజుల్లో పూర్తవుతుందని ఇంజనీర్లు తెలపడంతో ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలని కమిషనర్ ఆదేశించారు. భూసేకరణ పక్రియను త్వరగా పూర్తి చేయాలని అక్కడే ఉన్న జోనల్ కమిషనర్ ను ఆదేశించారు. కమిషనర్ వెంట జోనల్ ఎస్ఈ శంకర్ నాయక్, డిసి ప్రశాంతి, ప్రాజెక్టు ఈఈ నమ్యా నాయక్, డిప్యూటీ ఈఈ హరీష్, యుబిడీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

**మంథని, (జనంసాక్షి) :**



న్యాయవాదుల సంక్షేమానికి తమ ప్రభుత్వం అన్ని విధాలా కట్టుబడి ఉందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.

లక్డీకాపూల్ లోని ఓ హెూటల్ లో జరిగిన అడ్వొకేట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ రజతోత్సవాల ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. న్యాయవాదుల భద్రత కోసం ఇటీవలే 'ప్రొటెక్షన్ యాక్టు'ను చట్టం చేసామని శ్రీధర్ బాబు వెల్లడించారు. త్వరలోనే దానిని అమలులోకి తెస్తామని చెప్పారు. న్యాయవాదుల సంక్షేమం కోసం అదనంగా మరో రూ.100 కోట్లు కేటాయించే విషయమై న్యాయశాఖను కూడా నిర్వహిస్తున్న సిఎం రేవంత్ రెడ్డిని కోరతామని ఆయన భరోసా ఇచ్చారు. వెయ్యి కోట్ల డిపాజిట్లతో న్యాయవాదుల సొసైటీ ఆర్థికంగా తమ ప్రభుత్వం కంటే బలంగా ఉందని ఆయన చమత్కరించారు. అనారోగ్యం పాలైన వారికి, చనిపోయిన లాయర్ల కుటుంబాలకు సొసైటీ అండగా నిలుస్తుండటాన్ని శ్రీధర్ బాబు ప్రశంసించారు. తాను కొన్ని అనివార్య పరిస్థితుల్లో రాజకీయాల్లోకి రావాల్సి వచ్చిందని లేకపోతే హైకోర్టులో అడ్వొకేట్ గా ప్రాక్టీసు చేస్తుండేవాడినని అన్నారు. ఢిల్లీ యూనివర్సిటీలో లా పూర్తి చేసిన తర్వాత అక్కడి తీస్ హజారీ కోర్టుల్లో కొన్నాళ్లు, ఉమ్మడి రాష్ట్ర హైకోర్టులో మూడేళ్లు ప్రాక్టీసు చేసిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. సహచర ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్ (అంబర్ పేట), జి.మధుసూదన్ రెడ్డి (దేవరకద్ర)లతో కలిసి న్యాయవాదుల సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన జిఓ నం. 28 కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులు పరిష్కరిస్తామని తెలిపారు. అంతకు ముందు ఆయన ఎమ్మెల్యేలతో కలిసి సొసైటీ సిల్వర్ జూబ్లీ సావనీర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సొసైటీ వ్యవస్థాపక సభ్యులు సునీల్ గాను, అధ్యక్షుడు శ్రీనాథ్, కార్యదర్శి శ్రీధర్ తదితరులు ప్రసంగించారు. సీనియర్ అడ్వొకేట్లు, బార్ అసోసియన్ల ప్రతినిధులు కార్యక్రమానికి హాజరయ్యారు.

# రూ.5 కోట్లతో మోడల్ బస్టాండ్ నిర్మాణం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**



ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న చెల్పూరు వాసుల కల నెరవేరబోతుంది. సుమారు రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించి, ఐదు కోట్లతో మోడల్ బస్టాండ్ నిర్మించేందుకు ఎంతో సంకల్పంతో స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కృషి చేస్తున్నారు. అందుకోసం శనివారం జన్కో సీఈ తో కలిసి ఆయన బస్టాండ్ నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. ఇంత పెద్ద సెంటర్ లో బస్టాండ్ లేకపోవడంతో ప్రయాణీకులు నిల్చుని బస్సుల కోసం నిరీక్షించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రెండు ఎకరాల్లో మోడల్ బస్టాండ్ నిర్మించేందుకు సిఎండి ఆఫీసుకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు రిప్రెజెంటేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. బస్టాండ్ కు రెండు ఎకరాలు కేటాయించాల్సిందిగా కోరడం జరిగిందని తెలిపారు. గత మూడు నెలల క్రితమే జెన్కో నుండి రూ.5కోట్ల సిఎస్సార్ నిధులు కేటాయించడం జరిగిందన్నారు. టెండర్లు పూర్తిచేసి 60 గుంటల స్థలంలో బస్టాండ్ నిర్మాణానికి శిలాఫలకం వేసి తొందరలోనే ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబుల చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అత్యాధునాతనంగా నిర్మించబోయే బస్టాండ్ కు డబ్బులు సరిపోకపోతే తన నిధుల నుండి కేటాయించి మోడల్ బస్టాండ్ నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంత ప్రజల సౌకర్యార్థం బస్టాండ్ నిర్మాణానికి సహకరించిన జెన్కో యాజమాన్యానికి, ప్రభుత్వానికి ఈ సందర్భంగా

ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర కొమురయ్య, నాయకులు కొత్త వెంకన్న, లక్కం రాములు, కావటి రవి,

సూరినేని సంపత్ రావు, పిన్నింటి మాధవరావు, కాల్వ రాంరెడ్డి, తోట సంతోష్, జకినపెల్లి బిక్షపతి, నాగరాజు, బీరెల్లి నరేష్, కంచర్ల కుమార్, కార్యదర్శి ముక్కెర హేమంత్ గౌడ్, కారోబార్ వేణు, జెన్కో సిబ్బంది పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో నిందితుల అరెస్ట్

## చట్ట వ్యతిరేక కార్యకలాపాల పాల్పడితే సహించం

## అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏం.రమేశ్

**గోదావరిఖని, జనంసాక్షి**



స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ని ప్రశాంత్ నగర్ లో చీమల తిరుపతి పై దాడి కేసులో నిందితుల అరెస్ట్ వివరాలను గోదావరి ఖని ఏసీపీ ఏం. రమేశ్ వివరాలు వెల్లడించారు. శుక్రవారం ప్రశాంత్ నగర్ లో చీమల తిరుపతి అనే వ్యక్తి పై దాడికి పాల్పడి పారిపోగా అట్టి నిందితులను పట్టుకోవడం కోసం సిపి, డీసీపీ ఆదేశాల మేరకు ఏసీపీ ఏం.రమేశ్, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి తో ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేశామన్నారు. నిందితులను శనివారం ఉదయం గోదావరి నది వద్ద సమ్మక్క సారాలమ్మ గద్దెల వద్ద ఉన్నారన్నారన్న సమాచారం అందడంతో సిబ్బందితో అక్కడకి వెళ్ళమన్నారు.పోలీసులను చూసి బైక్ పై పారిపోవడానికి ప్రయత్నం చేస్తున్న రాజశేఖర్, రాకేశ్ ను అదుపులోకి తీసుకున్నామన్నారు.వారిని ప్రశ్నించగా ముగ్గురికీ నేర చరిత్ర ఉందని, ముగ్గురు 2021లో ప్రశాంత్ నగర్ కు చెందిన బండారి మొగిలి హత్య కేసులో నిందితులమని జైలుకు వెళ్లి బెయిల్ పై విడుదల అయ్యామని, అట్టి కేసు ట్రయల్ కు వస్తోందని, దీంతో ప్రధాన నిందితుడి తిరుపతి వద్దకు వెళ్లి కేసు రాజీ పడదామని మిగతా రాజశేఖర్ ,రాకేశ్ ను అడగగా కేసు కొట్టుడుపోతుందని, కేసు రాజీ అవసరం లేదని తిరుపతి రాజీకి ఒప్పుకోలేదన్నారు.ఈ విషయంలో ముగ్గరి మధ్య విభేదాలు ఏర్పడ్డాయనీ గత మూడు రోజుల నుండి మాట్లాడదామని,పిలిచిన తిరుపతి స్పందించకపోవడం, ఇట్టి కేసులో శిక్ష పడితే జీవితం నాశనం అవుతుందనీ, కుటుంబం ఇబ్బందులు పడతాయనీ తెలిపిన తిరుపతి రాజీకి ఒప్పుకోకపోవడం జరిగిందన్నారు.తిరుపతి ని హత్య చేస్తే గతంలోని హత్య కేసు నుండి తప్పించు కోవచ్చు అనే ఆలోచనతో తిరుపతి నడుపుతున్న ఎస్ఎం ఆన్లైన్ సెంటర్ వద్ద కు వచ్చి తిరుపతిపై కత్తులతో దాడి చేశమని తెలిపారు. వెంటనే నిందితులను పోలీస్ స్టేషన్ తరలించి అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపడం జరుగుతుంది అని ఏసీపీ తెలిపారు. నిందితులు చెప్పిన సమాచారం ప్రకారం పంచుల సమక్షంలో వాబు దాచిన ప్రదేశం నుండి రక్తపు మరకలు ఉన్న బట్టలు, దాడికి ఉపయోగించిన కత్తులను స్వాధీనం చేసుకున్నామన్నారు. వారి

నుంచి స్వాధీనం చేసుకొన్న వాటి వివరాలు సైతం ఏసీపి తెలిపారు .కత్తులు,బైక్, రక్తం మరకలు ఉన్న బట్టలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ప్రజా జీవనానికి ,ప్రశాంతమైన వాతావరణం కు భంగం కలిగే విధంగా గొడవలు చేయడం, దాడులు, దౌర్జన్యాలు, రౌడీయిజాన్ని సహించేది లేదని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారు ఎంతటి వారైనా కఠిన చర్యలుతీసుకుంటామని , చట్టపరమైన కఠినంగా గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ హెచ్చరించారు.

# దృష్టి లోపం ఉంటే తప్పనిసరిగా కంటి అద్దాలు అవసరం

**లయన్స్ క్లబ్ అనంద కంటి ఆసుపత్రి ఆద్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు**

**శేరిలింగంపల్లి, మే 03 (జనం సాక్షి) :**



లయన్స్ క్లబ్ ఆఫ్ హెూప్, అనంద కంటి ఆసుపత్రి ఆద్వర్యంలో సంయుక్తంగా చందా నగర్ హుడా కాలనీ హెూప్ కార్యాలయం ఆవరణలో శనివారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 200 మందికి రోగులకు కంటి పరీక్షలను నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. కంటి పరీక్షలు నిర్వహించిన అనంతరం దృష్టిలోపం కలిగి అవసరమైన రోగులకు కంటి అద్దాలను తీసుకోవాల్సిందిగా వైద్యులు సూచించడంతోపాటు తగిన జాగ్రత్తలను తెలియచేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయకుమార్ మాట్లాడుతూ తమ క్లబ్ ఆద్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా అనంద కంటి ఆసుపత్రితో కలిసి సంయుక్తంగా నిరుపేద వర్గాల ప్రజలను గుర్తించి కంటీ పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. కంటి చూపు అనేది చాలా కీలకమైన ప్రక్రియ అని, రోగులకు తగిన జాగ్రత్తలను తెలియజేయడంతో పాటు అవసరమైనవారికి కంటి అద్దాలు సైతం అందజేయనున్నట్లు కొండా విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య బృందంతో పాటు లయన్స్ క్లబ్ సభ్యులు లక్ష్మీనారాయణ గౌడ్, ఆశోక్ గౌడ్, మధుసూధన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, సింగ్ దాసరి రాజశేఖర్, మారం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఆదేశాలతో ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించిన ఆర్డీవో మహేశ్వర్

**చిగురుమామిడి, మే 03(జనం సాక్షి)**

చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రానికి బొమ్మన పల్లి గ్రామస్తులు ప్రభుత్వ భూమిని కేటాయించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కు విన్నవిం చగా, మంత్రి ఆదేశానుసారం కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ తో కలిసి సర్వే నెంబర్ 685లో గల ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఎంత విస్తీర్ణంలో భూమి అనుకూలంగా ఉందో ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని ఆర్డీవో మహేశ్వర్ తెలిపారు. వారి వెంట మాజీ ఎంపీటీసీలు కత్తుల రమేష్, మిట్టపల్లి మల్లేశం, నాయకులు చట్ల వెంకటరాజం, పెండల సదానందం, గ్రామస్తులు, మహిళా సంఘ సభ్యురాలు ఉన్నారు.



# మరో కీలక రికార్డుకు చేరువలో కోహ్లీ




**బెంగళూరు (జనంసాక్షి) :** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 జోరుగా సాగుతోంది. శనివారం చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య కీలక మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో అందరి చూపు ఈ సీజన్‌లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్న విరాట్ కోహ్లీపైనే ఉంటుంది. చెన్నైతో జరగనున్న మ్యాచ్ లో విరాట్ కోహ్లీ కీలక రికార్డును సృష్టించే అవకాశం ఉంది. ఈ రోజు 51 పరుగులు చేయడం ద్వారా కింగ్ కోహ్లీ డేవిడ్ వార్నర్ రికార్డును కూడా బ్రేక్ చేయగలడు.ఐపీఎల్‌లో ఒకే జట్టుపై అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా విరాట్ కోహ్లీ డేవిడ్ వార్నర్ రికార్డును బ్రేక్ చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం అత్యధిక పరుగుల రికార్డు డేవిడ్ వార్నర్ పేరిట ఉంది. డేవిడ్ వార్నర్ పంజాబ్ కింగ్స్‌తో జరిగిన 26 మ్యాచ్‌ల్లో 1134 పరుగులు చేశాడు. విరాట్ కోహ్లీ చెన్నైతో జరిగిన 34 మ్యాచ్‌ల్లో 37.37 సగటు, 125.46 స్ట్రైక్ రేట్‌తో 1084 పరుగులు చేశాడు. ఇందులో 9 అర్ధ సెంచరీలు ఉన్నాయి. విరాట్ కోహ్లీ బెస్ట్ స్కోరు 90 పరుగులతో నాటౌట్ గా నిలిచాడు. ఇప్పుడు విరాట్ కోహ్లీ 51 పరుగులు చేస్తే వార్నర్ రికార్డు బ్రేక్ అవుతుంది.

**1100 పరుగులు చేరుకోవడానికి చేరువలో విరాట్ కోహ్లీ**

ఐపీఎల్‌లో చాలా పరుగులు చేసిన విరాట్ కోహ్లీ ఇప్పటివరకు ఒక జట్టుపై రెండుసార్లు 1100 ప్లస్ రన్స్ చేశాడు. విరాట్ కోహ్లీ ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్ జట్టుపై ఈ ఘనత సాధించాడు. ఇప్పుడు విరాట్ కోహ్లీ చెన్నై సూపర్ కింగ్స్‌పై కూడా 1100 పరుగులు పూర్తి చేయగలడు. దీనికి వారికి 16 పరుగులు మాత్రమే అవసరం. ఐపీఎల్ 2025లో విరాట్ కోహ్లీ 10 మ్యాచ్‌ల్లో 63.29 సగటుతో 443 పరుగులు చేశాడు. ఆరెంజ్ క్యాప్ రేసులో విరాట్ కోహ్లీ 5వ స్థానంలో కొనసాగుతున్నాడు. విరాట్ కోహ్లీ 39 ఫోర్లు, 13 సిక్సర్లు కొట్టాడు. ఈ సీజన్ లో ఆర్సీబీ తరఫున అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా విరాట్ కోహ్లీ నిలిచాడు.

**ఐపీఎల్‌లో ఒక జట్టుపై అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్లు వీరే..**

1. డేవిడ్ వార్నర్ – 1134 పరుగులు (పంజాబ్ కింగ్స్‌పై)
2. విరాట్ కోహ్లీ – 1130 పరుగులు (ఢిల్లీ క్యాపిటల్స్‌పై)
3. విరాట్ కోహ్లీ – 1104 పరుగులు (పంజాబ్ కింగ్స్‌పై)
4. డేవిడ్ వార్నర్– 1093 పరుగులు (కేకేఆర్‌పై)
5. విరాట్ కోహ్లీ – 1084 పరుగులు (సీఎస్కేపై)
6. రోహిత్ శర్మ– 1083 పరుగులు (కేకేఆర్‌పై)

# హైదరాబాద్‌కు ఇంకా ఛాన్స్ ఉందా?




**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఐపీఎల్ 2025లో సన్ రైజర్స్ హైదరాబాద్ 7వ ఓటమిని మూటగట్టుకుంది. తాజాగా గుజరాత్ టైటాన్స్ తో జరిగిన మ్యాచులోనూ ఓడిపోయి..ప్లే ఆఫ్స్ అవకాశాలు సంక్లిష్టం చేసుకుంది. ప్లే ఆఫ్స్ రేస్ నుంచి ఇప్పటికే చెన్నై, రాజస్థాన్ ఔటయ్యాయి. అయితే ఈ రేసులో సన్ రైజర్స్ వెనకంజలో ఉన్నప్పటికీ ఆరెంజ్ ఆర్మీ జర్నీ ఇంకా క్లోజ్ అవ్వలేదు. ఇప్పటికీ టాప్ 4లోనే నిలించేందుకు సన్ రైజర్స్ కు ఛాన్స్ ఉంది. ఎలాగో చూద్దాం. ఈ సీజన్ లో సన్ రైజర్స్ ఇప్పటి వరకు 10 మ్యాచులు ఆడింది. ఇందులో మూడు మ్యాచుల్లో నెగ్గింది. 7 మ్యాచులు ఓడిపోయింది. ప్రస్తుతం ఆరెంజ్ ఆర్మీ 6 పాయింట్లతో తొమ్మిదవ స్థానంలో కొనసాగుతోంది. దీంతో సన్ రైజర్స్ ప్లే ఆఫ్స్ కు చేరడం ఎలాగోనని అభిమానులు లెక్కలేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎస్ఆర్ హెచ్ టాప్ 4లో నిలిచేందుకు 8 నుంచి 10శాతం అవకాశం ఉంది. సన్ రైజర్స్ ఈ సీజన్ లో ఇంకా 4 మ్యాచులు ఆడాల్సి ఉంది. టాప్ 4లో నిలవాలంటే ఇకపై అన్ని మ్యాచుల్లో కచ్చితంగా విజయం సాధించాల్సి ఉంది. అప్పుడే 7 విజయాలు 14 పాయింట్లతో టాప్ 4 రేసులో ఉంటుంది. గతంలో చాలా సార్లు 14 పాయింట్లతో పలు జట్లు ప్లే ఆఫ్స్ కు అర్హత సాధించాయి. ఈ లెక్కన ఈసారి సన్ రైజర్స్ కూడా ఆ విధంగానే టాప్ లో నిలిచే అవకాశం ఉంది. అయితే సన్ రైజర్స్ నెట్ రన్ రేట్ ఘోరంగా ఉంది. అందుకే హైదరాబాద్ కు భారీ విజయాలు అవసరం ఉన్నాయి. మూడు కంటే ఎక్కువ జట్లు 14కు మించి ఎక్కువ పాయింట్లను సంపాదించకూడదు. అప్పుడే సన్ రైజర్స్ 14 పాయింట్లతో టాప్ 4లో ఉంటుంది. ఇక్కడ నెట్ రన్ రేట్ అత్యంత కీలకం. రన్ రేట్ మెరుగ్గా లేనట్లయితే అసాధ్యం. ఈ లెక్కన హైదరాబాద్ ఇతర జట్ల ఫలితాలపైనా ఆధారపడాల్సింది. ముఖ్యంగా ముంబై, ఆర్సీబీ, గుజరాత్, పంజాబ్ తదుపరి మ్యాచ్ ల ఫలితాలు సన్ రైజర్స్ క్వాలిఫైయింగ్ అవకాశాలపై ప్రభావం చూపుతాయి. హైదరాబాద్ తన తదుపరి మ్యాచ్ లు ఢిల్లీ, కోల్ కతా, ఆర్సీబీ, లఖ్ నవూ జట్లతో తలపడాల్సి ఉంటుంది. ఇందులో ఒక్క మ్యాచులో ఓడినా సన్ రైజర్స్ టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది. గత ఏడాది ఆర్సీబీ ఒక్క శాతం అవకాశంను కూడా వదలకుండా పోరాడి టాప్ 4లోకి దూసుకువచ్చింది. ఈసారి అదే స్ఫూర్తితో సన్ రైజర్స్ పోరాడితే ప్లే బెర్త్ ఖాయం చేసుకోవడం పక్కా. అయితే ఈ ప్రెడిక్షన్ కాస్త కష్టంగానే ఉన్నా అసాధ్యమేమీ అవ్వదు. ఐపీఎల్ వంటి టోర్నీలో చివరి వరకు ఏదైనా జరగవచ్చు. అందుకే సన్ రైజర్స్ పట్టు వదలకుండా పోరాడాల్సి ఉంది.

# బౌలింగ్ వేస్తే రెండు వికెట్ రెండు ముక్కలైంది




**జైపూర్ (జనంసాక్షి) :** 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్ మాయాజాలాన్ని ప్రపంచం మొత్తం చూసి ఆశ్చర్యపోయింది. మొదటి బంతికి సిక్స్ అయినా లేదా 35 బంతుల్లో సెంచరీ అయినా వైభవ్ బ్యాటింగ్‌లో పూర్తిగా ఆధిపత్యం చెలాయించాడు. కానీ ఇప్పుడు వైభవ్ సూర్యవంశీ మరో టాలెంట్ వెలుగులోకి వచ్చింది. రాజస్థాన్ తరఫున బ్యాటింగ్‌లోనే కాకుండా బౌలింగ్‌లో కూడా సత్తా చాటగల సామర్థ్యం వైభవ్ సూర్యవంశీకి ఉంది. రాజస్థాన్ రాయల్స్ వైభవ్ బౌలింగ్ వేసిన వీడియోను షేర్ చేసింది. ఈ వీడియోలో వైభవ్ సూర్యవంశీ స్పిన్ బౌలింగ్ చేస్తున్నట్లు కనిపించింది. నెట్స్‌లో బౌలింగ్ చేస్తున్నప్పుడు వైభవ్ సూర్యవంశీ తన స్పిన్‌తో మాయాజాలం చేశాడు. ఆ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నిజానికి ఆ వీడియోలో వైభవ్ సూర్యవంశీ తన బౌలింగ్‌తో బ్యాటర్‌ను తీవ్రంగా ఇబ్బందిపెట్టాడు. వైభవ్ ఆ బ్యాటర్‌ను ఔట్ చేశాడు. ఇక్కడివరకు అంతా బాగానే ఉంది కానీ వైభవ్ సూర్యవంశీ తన బంతితో వికెట్‌ను రెండు ముక్కలు చేశాడు. వైభవ్ సూర్యవంశీ లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున అరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. తన తొలి మ్యాచ్‌లోనే వైభవ్ శార్దూల్ ఠాకూర్ బౌలింగ్‌లో సిక్స్ కొట్టి ఖాతా తెరిచాడు. మొదటి మ్యాచ్‌లో తుఫాను శైలిని ప్రదర్శించిన అనంతరం గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ నిజమైన భీకర రూపం కనిపించింది. ఈ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ తన బ్యాటింగ్‌తో విధ్వంసం సృష్టించాడు.గుజరాత్ టైటాన్స్‌పై కేవలం 35 బంతుల్లోనే సెంచరీ చేసి వైభవ్ సూర్యవంశీ చరిత్ర సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో వైభవ్ 38 బంతుల్లో 101 పరుగులు చేశాడు. ఈ విధంగా వైభవ్ ఐపీఎల్‌లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన భారత బ్యాటర్‌గా కూడా నిలిచాడు. ఈ విషయంలో వైభవ్ సూర్యవంశీ భారత ఆటగాడు యూసుఫ్ పఠాన్ రికార్డును బద్దలు కొట్టాడు. అయితే తన మూడో మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయాడు. ఖాతా తెరవకుండానే కేవలం 2 బంతుల్లోనే ఔటయ్యాడు.

# ఆసియా కప్ టోర్నీ నిర్వహణ ప్రశ్నార్థకం?

**న్యూఢిల్లీ (జనంసాక్షి) :** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి వల్ల భారత్– పాకిస్థాన్ మధ్య క్రికెట్ సంబంధాలపై ఎఫెక్ట్ పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ ఏడాది జరగాల్సిన 2025 ఆసియా కప్ టోర్నమెంట్‌లో భారత్ పాల్గొనడంపై గందరగోళం నెలకొంది. ఒకవేళ భారత్ లేకపోతే టోర్నీకి ఆదరణే ఉండదు. స్పాన్సర్లు కూడా ఆసక్తి కనబర్చరు. అందుకే ప్రస్తుత పరిస్థితుల కారణంగా టోర్నీ వాయిదా పడే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది.'ఆసియా కప్ సెప్టెంబర్‌లో జరగనుంది. ఈసారి టోర్నీకి ఆతిథ్య హక్కులు భారత్ వద్దే ఉన్నాయి. కానీ, టోర్నీని యూఏఈ లేదా శ్రీలంక వేదికగా నిర్వహించే ఛాన్స్ ఉంది. షెడ్యూల్ కూడా ప్రకటించాల్సి ఉంది. అయితే ప్రస్తుత పరిస్థితుల కారణంగా ఆసియా కప్ వాయిదా పడే అవకాశం ఉంది. భారత్– పాకిస్థాన్ మధ్య ఇప్పుడు సంబంధాలు సరిగ్గా లేవు. ఇలాంటి పరిస్థితుల్లో టోర్నీ నిర్వహించే అవకాశాలు చాలా తక్కువ' అని క్రికెట్ వర్గాలు తెలిపాయి. గతంలో ఎప్పుడూ లేనట్లుగా ఈసారి గ్రాండ్‌గా నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నారు. టోర్నీలో 8 జట్లు టీ20 ఫార్మాట్‌లో తలపడేలా ప్లాన్ చేశారు. కొత్తగా ఒమన్, హాంగ్ కాంగ్ ఆసియా కప్‌లో ఆడనున్నాయి. భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్, యూఏఈ, ఒమన్, హాంగ్‌కాంగ్ జట్లు పోటీ పడనున్నాయి. 8 జట్లను రెండు గ్రూపులుగా విభజించి మ్యాచ్‌లు నిర్వహించేలా ప్లాన్ చేశారు. కానీ, ప్రస్తుత పరిస్థితుల వల్ల టోర్నీ నిర్వహణే ప్రశ్నార్థకంగా మారింది.భారత సీనియర్ పురుషుల జట్టు ఆగస్టులో బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్లాల్సి ఉంది. ఈ టూర్‌లో బంగ్లాతో మూడు వన్డే, మూడు టీ20లు ఆడాల్సి ఉంది. అయితే బంగ్లాదేశ్ పర్యటనకు కూడా భారత్ వెళ్లే అవకాశం తక్కువేనని తెలుస్తోంది. ఐసీసీ క్యాలెండర్ ఇయర్‌లో బంగ్లాదేశ్‌తో సిరీస్ ఆడేందుకు వీలు ఉంది. కానీ, ఇది కొనసాగే అవకాశాలు కనిపించడం లేదు. భారత్‌కు సంబంధించిన రాష్ట్రాలపై ఆ దేశ నేత చేసిన కామెంట్స్ దీనికి కారణం' అని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి.కాగా, ఇరు దేశాల మధ్య భద్రతా కారణాల వల్ల గతంలోనే భారత్– పాక్ ద్వైపాక్షిక సిరీస్‌లు రద్దయ్యాయి. ఈ రెండు జట్లు ప్రస్తుతం ఐసీసీ టోర్నీల్లోనే తలపడుతున్నాయి. అయితే ఈ విషయంలోనూ ఐసీసీ దృష్టిపెట్టాలని రీసెంట్‌గా బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా పేర్కొన్నారు. మరోవైపు పాక్‌తో పూర్తిగా క్రికెట్ సంబంధాలు తెంచుకోవాలని పలువురు మాజీలు అభిప్రాయపడ్డారు.

# వైభవ్ విషయంలో ఫ్యాన్స్ కాస్త ఓపికగా ఉండాలి

- టీమ్‌ఇండియాకు ఆడాలని తొందరపెట్టవద్దు
- మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్

**అహ్మదాబాద్ (జనంసాక్షి) :** వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్‌లో తాను ఆడిన మూడో మ్యాచ్‌లోనే సెంచరీ బాది అందరి దృష్టి తన వైపునకు తిప్పుకున్నాడు. ఇటీవల గుజరాత్‌తో జరిగిన మ్యాచ్‌లో 35 బంతుల్లోనే శతకం బాది ఔరా అనిపించాడు. పర్ఫెక్ట్ టైమింగ్‌తో కూడిన బ్యాటింగ్, క్రీజులో అతడి కాన్ఫిడెంట్ చూసి ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఈ క్రమంలోనే టీమ్‌ఇండియా సీనియర్ జట్టు ఎంపిక చేయడంలో వైభవ్ పేరును పరిశీలించాలని డిమాండ్లు వినిపించాయి.అయితే ఈ వ్యవహారంపై మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ స్పందించాడు. అతడి విషయంలో ఫ్యాన్స్ కాస్త ఓపికగా ఉండాలని అన్నాడు. అప్పుడే టీమ్‌ఇండియాకు ఆడాలని తొందరపెట్టవద్దని పేర్కొన్నాడు. ఇటీవల ఓ స్పోర్ట్స్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వైభవ్ కెరీర్‌పై గావస్కర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అతడు టీమ్‌ఇండియాకు ఆడాలని కోరుకుంటున్నట్లు నెటిజన్లకు తన స్టైల్‌లో అర్థం అయ్యేలా వివరించాడు.'వైభవ్ విషయంలో మనమంతా కాస్త ఓపిగ్గా ఉండాలి. ఏ క్రీడలోనైనా కొత్తగా వచ్చిన ప్లేయర్? గురించి ప్రత్యర్థులకు ఎక్కువగా తెలియదు. అందుకే అతడు మరో సీజన్ ఆడడం ముఖ్యం. అప్పుడే కాస్త గుర్తింపు లభిస్తుంది. ఇక ఓ సీజన్‌లో రాణించిన ప్లేయర్లపై ప్రత్యర్థులు వచ్చే సీజన్‌లో ప్రత్యేక దృష్టి పెడతారు.

# రాజీవ్ గృహకల్ప ఇండ్లను వెంటనే నిరుపేదలకు ఇవ్వాలి

- సీపీఐ నేత మొహమ్మద్ సలాం



**ఖమ్మం (జనంసాక్షి) :** రాజీవ్ గృహకల్ప ఇళ్ళను ఇల్లు లేని పేదలకు ఇవ్వాలని ఆ ఇళ్లను కట్టి 20 సంవత్సరాలు దాటి ఎక్కడికి అక్కడ పెచ్చులు ఉడుతున్న పట్టించుకునే నాథుడు లేడని సీపీఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం అన్నారు. శనివారం స్థానిక 32వ డివిజన్ మహాసభ జహీర్పుర తండలో డొనవన్ సురేష్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభ లో సలాం మాట్లాడుతూ ఇళ్ళు లేని నిరుపేదలు అనేక మంది ఇంకా అగ్గిపెట్టె డబ్బలు లాంటి ఇళ్ళలోనే ఉంటున్నారని నేలనేల ఇంటి అద్దెలు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇంకో ప్రక్క ప్రభుత్వం ప్రజ ధనాన్ని వృధా చేస్తుందని సలాం మండి పడ్డారు. మరో ప్రక్క ప్రభుత్వం అనేక పథకాలు ప్రకటించిందని అవి తక్షణమే అమలు చేయాలని పేద ప్రజలకు పథకాలు అందేవిధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని సీపీఐ నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబశివరెడ్డి, త్రీ టౌన్ ఏరియా కార్యదర్శి నూనెశేశిధర్ అన్నారు. నగర నాయకులు భుక్య రవీందర్తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు 32వ డివిజన్ నూతన కార్యదర్శి డోన్వన్ సురేష్ సభ్యులుగా దేవత్, రాము, డోన వాన్ కుమార్, డుంగ్రోత్, దుర్గా ప్రసాద్, ఆర్ శ్రవణ్, అంగిడి, భిక్షమయ్య, దేవత్, చిన్నోడు, బి. వాసు ఎన్నుకున్నారు.

# అమరావతి నిర్మాణ బాధ్యత కేంద్రానిదే

- ఐదేళ్లుగా ఎందుకు ఆలస్యం చేశారో మోడీ చెప్పాలి
- సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ డిమాండ్



**తిరుపతి, మే3 (జనంసాక్షి) :** ఐదు సంవత్సరాలుగా అమరావతి పనులు ఆగిపోయినందుకు ప్రధాని నరేంద్ర మోడీయే బాధ్యత వహించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ డిమాండ్ చేశారు.. పనులు ఆగిపోవడంపై ఎందుకు చర్యలు తీసుకోలేదన్నారు. అమరావతి రీలాంచ్‌పై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు.. తిరుపతిలో మీడియాతో మాట్లాడిన ఆయన.. పది సంవత్సరాలకు రాజధాని నిర్మాణానికి పునాదిరాయి వేశారు.. అయితే, దేశంలో కొత్త రాజధాని నిర్మాణానికి కేంద్రం నిధులు ఇవ్వాల్సింది.. అలా ఇవ్వకుండా అప్పు ఇప్పించడం ఎంతవరకు సమంజసం అని నిలదీశారు.. అమరావతి పునఃనిర్మాణం సభలో ప్రధాని మోడీ ప్రత్యేక హోదా మాట ప్రస్తావనే లేదని దుయ్యబట్టారు నారాయణ..

మరోవైపు.. కేంద్ర ప్రభుత్వం కుల గణన చేయడాన్ని సీపీఐ స్వాగతిస్తోందన్నారు నారాయణ.. 2029 కల్లా కుల గణన పూర్తిచేసి బీసీ రిజర్వేషన్ అమలు చేయాలన్నారు.. రాష్ట్రంలో కోడికత్తి, వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులు అలానే ఉన్నాయి.. ఆ కేసులను కూడి నిగ్గు తేల్చాలి అని సూచించారు. ఏపీ అభివృద్ధి పథాన్ని మెరుగు పరుస్తుందని నేను విశ్వసిస్తున్నాను. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలకు, రాజధాని రైతులకు, కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన ప్రభుత్వ యంత్రాంగానికి, అధికారులకు, మంత్రులకు, ప్రజా ప్రతినిధులకు, కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లిన మీడియా, సోషల్ మీడియాకి కృతజ్ఞతాపూర్వక నమస్కారాలు తెలిపారు.

# కులగణన ఆత్మగౌరవ వ్యవహారం

- కేంద్రం నిర్ణయాన్ని స్వాగతించిన తేజస్వీ యాదవ్



**పాట్నా, మే3 (జనంసాక్షి) :** త్వరలో చేపట్టబోయే జనాభా లెక్కలతోపాటే.. కులగణన కూడా చేపడతామని కేంద్రం ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం చేసిన ఈ ప్రకటనను ఆర్‌జెడి నేత తేజస్వియాదవ్ స్వాగతించారు. ఈ నిర్ణయం.. దేశం సమానత్వంవైపు సాగే ప్రయాణంలో మార్పును తీసుకొచ్చే క్షణమని తాజాగా తేజస్వియాదవ్ ప్రధాని మోడీకి రాసిన లేఖలో పేర్కొన్నారు. కులగణన కేవలం సమాచారానికి సంబంధించిన అంశమే కాదు.. అనేక మంది ఆత్మగౌరవానికి సంబంధించిన అంశమని ఆయన లేఖలో తెలిపారు. అయితే కులగణన సర్వేను కేంద్ర ప్రభుత్వం జాగ్రత్తగా నిర్వహించాలని తేజస్వియాదవ్ సూచించారు. కులగణనకు సంబంధించిన డేటాను వ్యవస్థాగత సంస్కరణలు చేయడానికి ఉపయోగిస్తారా లేదా మునుపటి కమిషన్‌ల నివేదికల మాదిరిగానే ఉంచేస్తారా అని ప్రధానిని ప్రశ్నించారు. కులగణన చేపట్టాలని ఎన్నో ఎళ్లుగా ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నా ఎన్‌డిఎ ప్రభుత్వం పట్టించుకోకుండా దేశ ప్రజల్లో విభజనలు సృష్టించడం సరైన చర్య కాదని తేజస్వి తన లేఖలో పేర్కొన్నారు. మొదటగా బీహార్ కుల సర్వే చేపట్టినప్పుడు కేంద్రం పదేపదే దానిని అడ్డుకుంది. అయినప్పటికీ ఇప్పటికైనా కేంద్రం సరైన నిర్ణయం తీసుకుందని అన్నారు. దీనివల్ల సమాజంలో చాలాకాలంగా అణచివేతకు గురవుతున్న ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. జనగణన డేటా సామాజిక రక్షణ, రిజర్వేషన్ విధానాల సమగ్ర సమీక్షకు ఉపయోగపడేలా ఉండాలని అన్నారు. అదేవిధంగా రిజర్వేషన్లపై ఉన్న పరిమితిని కూడా పునఃపరిశీలించాలని తేజస్వి కేంద్రాన్ని కోరారు.

# తమిళ జాలర్లపై సముద్ర దొంగల దాడి

- 17మంది మత్స్యకారులకు గాయాలు

**చెన్నై, మే3 (జనంసాక్షి) :** చేపలు పట్టేందుకు వెళ్లిన తమిళనాడు మత్స్యకారులపై సముద్రపు దొంగలు దాడి చేశారు. ఈ ఘటన శుక్రవారం కోరమండల్ తీరంలో జరిగినట్లు తెలుస్తోంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. తమిళనాడులోని నాగపట్నం జిల్లాకు చెందిన 30 మందికి పైగా మత్స్యకారులపై కోరమండల్ తీరంలో చేపలు పడుతుండగా శ్రీలంక సముద్రపు దొంగల గ్యాంగ్ దాడి చేసింది. ఈ దాడిలో 17 మంది గాయపడ్డారు. కోడియక్కరైకి ఆగ్నేయంగా ఫైబర్ బోట్‌లో సముద్రంలోకి వెళ్లిన మత్స్యకారులపై స్పీడ్ బోట్‌లో వచ్చిన ఆరుగురు దొంగల ముఠా పదునైన ఆయుధాలతో దాడి చేశారు. తర్వాత ఏ౹ూ పరికరాలు, ఫిషింగ్ వలలను దోచుకున్నారు. దొంగిలించిన వస్తువుల విలువ దాదాపు రూ. 10 లక్షలు బాధిత మత్స్యకారులు తెలిపారు. ఒడ్డుకు తిరిగి వచ్చిన తర్వాత గాయపడిన 17 మంది మత్స్యకారులు చికిత్స కోసం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు.

# బెంగళూరులో ట్రాఫిక్ చిక్కులకు చెక్

- మే 15ను అమల్లోకి ఎల్లో మెట్రో లైన్

**బెంగళూరు, మే3 (జనంసాక్షి) :** ఐటీ– పరిశ్రమ విస్తరణతో ఇండియన్ సిలికాన్ వ్యాలీగా గుర్తింపు తెచ్చుకున్న బెంగళూరులోని –టె–క్కీలను చాలా కాలంగా పీడిస్తున్న ట్రాఫిక్ విషయంలో శుభవార్త చెప్పింది. సరైన మెట్రో కనెక్టివిటీ లేకపోవటం కూడా చాలా మంది సొంత వాహనాలపై వెళ్లాల్సిన పరిస్థితిని కల్పిస్తోంది. అయితే ప్రస్తుతం బెంగళూరు మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ టెక్కీలకు ఒక శుభవార్తను ప్రకటించింది. చాలా కాలంగా ప్రజలు ఎదురుచూస్తున్న మెట్రో ఎల్లో లైన్ మే 15 నుంచి అందుబాటులోకి రానున్నట్లు– నమ్మ మెట్రో వెల్లడించింది. ఈ రూటు– ఆర్వీ రోడ్ నుంచి బొమ్మసంద్ర వరకు ప్రయాణికులు సులువు చేయనుంది. అలాగే ఎలక్ట్రానిక్ సిటీ– ప్రాంతంలో నివసించే లక్షల మంది ఐటీ ఉద్యోగులకు ఎల్లో లైన్ ప్రయాణ సౌకర్యాన్ని కల్పించనుంది. కొత్తగా మెట్రో ఎల్లో లైన్ రూటు– అందుబాటు–లోకి రావటం వల్ల రోడ్లపై ట్రాఫిక్ సమస్య తగ్గటంతో పాటు– ఉద్యోగులకు ప్రయాణ సమయం ఆదా అవుతుందని అధికారులు చెబుతున్నారు. ప్రధానంగా విప్రో, ఇన్ఫోసిస్, హెచ్సీఎల్ వంటి దిగ్గజ –టె–క్ కంపెనీల ఆఫీసులు ఉన్న ఈ ప్రాంతంలో రద్దీ సమస్యలు తగ్గనున్నాయని అధికారులు చెబుతున్నారు.

# మోడీతో కాశ్మీర్ సిఎం ఒమర్ భేటీ



**న్యూఢిల్లీ, మే3 (జనంసాక్షి) :** జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా శనివారం ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అయ్యారు. పహల్గామ్ ఉగ్రవాద ఘటన జరిగిన తర్వాత ఈ సమావేశం జరగడం ఆసక్తికరంగా మారింది. ఉగ్రదాడిపై ఇరువురు నేతలు చర్చించినట్లు– అధికారులు తెలిపారు. ప్రధాని మోడీ నివాసంలో దాదాపు 30 నిమిషాల పాటు భేటీ కొనసాగింది. ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత తొలిసారిగా ఇరువురు నేతలు కలుసుకున్నారు. భారత్, పాకిస్తాన్‌పై దాడి చేస్తుందని, పీఓకేని స్వాధీనం చేసుకుంటుందనే ఊహాగానాల నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యతన ఏర్పడింది. ఇటీవల, జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ లోని బైసరన్ లోయలో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది మరణించారు. పాకిస్తాన్‌కి చెందిన లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థకు అనుబంధంగా ఉన్న 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ఈ దాడికి బాధ్యత ప్రకటించింది. ఈ దాడిలో పాకిస్తాన్ ఆర్మీ, ఐఎస్ఐ ప్రమేయం ఉన్నట్లు– స్పష్టంగా తెలుస్తోంది. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.

# అధికారిపై చేయిచేసుకున్న కార్పోరేటర్‌పై కేసు

**హైదరాబాద్, మే3 (జనంసాక్షి) :** అధికారిపై చేయిచేసుకున్నందుకు గాను భాజపాకి చెందిన కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్‌పై అబిడ్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారిపై రాకేశ్ జైస్వాల్ దాడి చేయడంతో.. ఆయనపై కేసు నమోదు చేసినట్లు– పోలీసులు వెల్లడించారు. ఉద్యోగి విధులకు ఆటంకం కలిగించి, దాడికి పాల్పడ్డారని కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ స్పందించారు. అధికారులపై దాడులు చేస్తే సహించబోమన్నారు. అధికారులను పిలిచి ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్‌పై కేసు నమోదు చేసినట్లు– అబిడ్స్ పోలీసులు కమిషనర్‌కు వివరించారు.

# సీడబ్ల్యూసీ తీర్మానం పట్ల మల్లురవి హర్షం



**హైదరాబాద్, మే 3 (జనంసాక్షి) :** జాతీయ స్థాయిలో కులగణనను చేపట్టాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) తీర్మానం చేయడం పట్ల నాగర్ కర్నూలు ఎంపీ డా. మల్లు రవి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం నాడు జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయో కులగణనలో తెలంగాణ మోడల్‌ను దేశవ్యాప్తంగా అమలు చేయాల్సిన నమూనాగా తీసుకోవాలని తీర్మానం చేయడం ఎంతో గర్వకారణమని తెలిపారు. తెలంగాణలో సీఎం శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేపట్టిన కులగణన సర్వేను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. "తెలంగాణ ప్రభుత్వం ఒక ముఖ్యమైన సామాజిక మార్పుకు బాటలు వేసింది. సీఎం చొరవతో రాష్ట్రంలో కుల గణన సర్వేను సమర్థవంతంగా, శాస్త్రీయంగా పూర్తిచేయగలిగారు. ఈ ప్రక్రియలో భాగమైన మంత్రివర్గం, అధికారులు, క్రిందస్థాయి సిబ్బంది అందరి కృషి అభినందనీయం," అని డా. మల్లు రవి పేర్కొన్నారు. సమాజంలో వాస్తవంగా ఏ వర్గాలు, కులాలు ఎంత శాతం ఉన్నాయన్న సమాచారం ప్రభుత్వం చేతిలో స్పష్టంగా ఉండాలి. అప్పుడే ఆయా వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం సమర్థవంతమైన ప్రణాళికలు చేపడుతుందని ఆయన అన్నారు. కేంద్రం కూడా తెలంగాణ మాదిరిగానే సమగ్రంగా కుల గణనను చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని రద్దు చేయాలని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీలకు రిజర్వేషన్లు అమలు చేసేలా ఆర్టికల్ 15(5)ను తక్షణమే అమలు చేయాలని డా. మల్లు రవి విజ్ఞప్తి చేశారు. "తెలంగాణ మోడల్ ను,ముఖ్యమంత్రి,రాష్ట్ర ప్రభుత్వ కృషిని గుర్తించినందుకు గాను ఆయన మరోసారి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులకు, కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి మరోసారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# మిలస్ వరల్గడ్ పోటీలకు భారీగా ఏర్పాట్లు

- లోటుపాట్లు లేకుండా చూడాలని సిఎస్ ఆదేశం

**హైదరాబాద్, మే3 (జనంసాక్షి) :** ఈ నెల 10వ తేదీ నుండి హైదరాబాద్‌లో జరగనున్న మిస్ వరల్డ్ 2025కు సంబంధించిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు సీనియర్ పోలీసు అధికారులు, ఇతర శాఖల ఉన్నతాధికారులతో శనివారం తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుండి -టె-లికాన్ఫరెన్స్ నిర్వహించారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా విస్తృత స్థాయి ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఇటీవల నిర్వహించిన సమీక్ష సమావేశంలో సూచించిన విధంగా చేపట్టిన ఏర్పాట్ల పై సవివరమైన నివేదికను అందించాలని సీఎస్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రపంచం నలుమూలల నుండి వచ్చే అతిథులకు ఎటు-వంటి అసౌకర్యం కలగకుండా పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు-చేయాలని పోలీసు శాఖ ను ఆదేశించారు. విమానాశ్రయం, హోటల్స్, అంతర్జాతీయ కార్యక్రమాలు నిర్వహించే వేదికల వద్ద గట్టి భద్రతను కల్పించాలన్నారు. పోటీ-దారుల కోసం సవివరమైన బుక్‌లెట్ సిద్ధం చేయాలని పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమాలు నిర్వహించే ప్రాంతాలను సుందరంగా తీర్చిదిద్దాలని జీహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు. డీజిపి జితేందర్, ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, ఇతర అధికారులు ఈ టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

# రాబోయే మూడేళ్లు లక్ష్యంగా జలమండలి ప్రాజెక్టులు

- జలమండలిపై పురపాలక శాఖ సెక్రటరీ ఇలంబర్తి సమీక్ష



**హైదరాబాద్, మే 3 (జనంసాక్షి) :** జలమండలిలో పురోగతిలో ఉన్న ప్రాజెక్టులు, మంచినీటి సరఫరా మురుగునీటి వ్యవస్థ నిర్వహణపై రానున్న మూడు సంవత్సరాలను లక్ష్యంగా చేసుకుని చేపట్టాల్సిన కార్యాచరణపై పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి ఇలంబర్తి సమీక్ష నిర్వహించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో శనివారం జరిగిన ఈ సమీక్షా సమావేశానికి ఎండీ అశోక్ రెడ్డితో పాటు, ఈడీ మయాంక్ మిట్టల్, డైరెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎండీ అశోక్ రెడ్డి.. జలమండలిలో పురోగతిలో ఉన్న వివిధ ప్రాజెక్టులు, బోర్డులోని వివిధ విభాగాలు వాటి పనితీరు, నగరానికి నీటి సరఫరా, ఎస్టీపీలు, మురుగు శుద్ధి నిర్వహణతో పాటు.. భవిష్యత్తు ప్రణాళికలు, ప్రాజెక్టుల గురించి వారికి వివరించారు. అలాగే జలమండలిలో చేపట్టిన వివిధ సంస్కరణలు, రెవెన్యూ, ఐటీ, ట్యాంకర్ బుకింగ్- డెలివరీ, మెట్రో కస్టమర్ కేర్, స్కాడా సిస్టం, పని చేసే ప్రాంతాల్లో కార్మికుల కోసం జలమండలి చేపట్టే రక్షణ చర్యలతో పాటు.. ఇప్పటి దాకా చేపట్టిన ప్రాజెక్టులు కృష్ణా, గోదావరి, హడ్కో రిజర్వాయర్లు, ఓఆర్ఆర్ ఫేజ్- 1, 2 ప్రాజెక్టులు, మురుగు శుద్ధి కోసం చేసే ఎస్టీపీల ప్రాజెక్టుల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమీక్షంలో సెక్రటరీ ఇలంబర్తి.. రానున్న మూడు నెలలు.. సంవత్సరంలో జలమండలి చేపట్టే వివిధ ప్రాజెక్టులు, తాగునీరు, సీవరేజ్ నిర్వహణపై కార్యాచరణ రూపొందించాలని సూచించారు. అలాగే జలమండలి వేసవి కార్యాచరణపై చర్చించిన సెక్రటరీ నగరంలో టాంకర్ బుకింగ్, డెలివరీల సరళి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్లు సుదర్శన్, శ్రీధర్, ఫైనాన్స్ డైరెక్టర్ పద్మావతి, పర్సనల్ డైరెక్టర్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్, సీజీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం రైతాంగానికి లాభం

- రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- భూమి చట్టాలపై అవగాహన పెంచుకోవాలి
- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**చిన్నంబావి మే 3 (జనం సాక్షి) :** చిన్నంబావి మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమానికి రాష్ట్ర ఎక్సైజ్ పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ గతంలో తాత ముత్తాతల నుంచి వచ్చిన భూములు కష్టపడి కొనుక్కున్న భూములు ప్రభుత్వం ద్వారా పేదలకు ఉచితంగా ఇచ్చిన పోరంబోకు భూములు, విలువైన ప్రభుత్వ భూములు, మాయదారి ధరణి చట్టం వల్ల అన్యాక్రాంతం అయ్యాయని అన్నారు. ఒకప్పుడు ఉన్న భూచట్టంలో భూమి కి సంబంధించి సమగ్ర సమాచారం ఉండేదని కానీ ధరణి వచ్చాక అనేక ఇబ్బందులు పడి చివరకు అన్నదమ్ములు హత్యలు చేసుకునే దాకా వెళ్ళిందని అన్నారు. అందుకే ధరణిలో వచ్చిన ఇబ్బందుల వల్ల ప్రజలకు అండగా ఉండాలని భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని అన్నారు. భూభారతి చట్టంతో రైతు తహసిల్దార్ కు దరఖాస్తు చేసుకుంటే 30 రోజుల్లో పరిష్కారం చేయాల్సి ఉంటుందన్నారు. ఒకవేళ తహసిల్దార్ తప్పు చేస్తే ఆర్డీవోకు అప్పీలు చేసుకోవచ్చన్నారు. అలాగే తప్పు చేసిన అధికారిపై చర్యలు తీసుకుని అవకాశం భూభారతి చట్టంలో కల్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వ భూమి కాపాడాల్సిన అవసరం అధికారులపై ఉందని అన్నారు. చిన్నంబావి మండలంలో కోట్ల విలువచేసే భూమిని కబ్జా చేసి నిర్మిస్తే కలెక్టర్ ఆదేశానుసారం ఇటీవల నిబంధనల ప్రకారం దాన్ని కూలదోయడం జరిగిందని తెలిపారు. చిన్నంబావికి సాగునీరు అందించేందుకు సత్వర చర్యలు తీసుకొని ఒక సంవత్సరం లోపల సింగోటం లింకు కెనాల్ ను పూర్తి చేస్తామని తెలిపారు. వరి కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యాన్ని కొనాలని మహిళా సంఘాలకు, వ్యవసాయ సహకార సంఘాలను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా ఏ చట్టం తీసుకువచ్చిన చట్టంపై అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉంటుంది అందుకే కొత్తగా వచ్చిన భూభారతి చట్టంపై మండల స్థాయిలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని, ప్రతి ఒక్కరు అవగాహన చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి ఒక్క రైతుకు ప్రతి భూకమతానికి ఒక భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి సైతం భూభారతి చట్టం గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్, సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి, ఆర్డీవో, తహసిల్దార్ ఎండి ఇక్బాల్, ఎంపీడీవో రమణారావు, ఎంపీఓ రామస్వామి, జాయింట్ తాసిల్దార్ శ్రీనివాస్, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గోవా లైరాదేవి ఆలయంలో తొక్కిసలాట

- ఆరుగురు వ్యక్తుల దుర్మరణం

**పనాజీ, మే3 (జనంసాక్షి) :** గోవాలోని లైరా దేవి ఆలయ జాతరలో జరిగిన తొక్కిసలాటలో ఆరు మంది మృతిచెందారు. మరో 50 మంది గాయపడ్డారు. శిర్గావ్‌లోని ఆ ఆలయంలో ఈ ఘటన జరిగింది. శనివారం తెల్లవారుజామున... సుమారు 4 నుంచి 4.30 నిమిషాల మధ్య ఆలయంలో భక్తులు ఒక్కసారిగా ఒకరిపై ఒకరు తోసుకున్నారు. అర్ధరాత్రి అగ్నిదివ్య అనే కార్యక్రమం జరిగిన తర్వాత తొక్కిసలాట చోటుచేసుకున్నది. జాతరలో భాగంగా ఆలయ సమీపంలోని అగ్నిగుండం చుట్టూ భక్తులు తిరుగుతూ తమ కోర్కెల్ని చెప్పుకుంటారు. అగ్ని దివ్య చుట్టు తిరగడం ఇక్కడ సంప్రదాయం. ఇక కొందరు ఆ నిప్పుల కుప్ప మీద నడుస్తారు కూడా. అయితే తొక్కిసలాట జరిగిన సమయంలో.. భక్తులు అక్కడే ఉన్నారా లేదో స్పష్టంగా తెలియదు. కానీ జనం కిక్కిరిసిపోవడం వల్ల తొక్కిసలాట జరిగినట్లు- ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు.

# పునరుజ్జీవన దిశగా ప్రాణహిత-చేవెళ్ల

- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ



**కామారెడ్డి, మే3 (జనంసాక్షి) :** జిల్లాలోని మల్టీస్టేజ్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన ప్రాణహిత-చేవెళ్ల పునరుజ్జీవన దిశగా సాగుతుందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. కామారెడ్డి జిల్లా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, అనంతరం మీడియాతో మాట్లాడారు. కామారెడ్డి ప్రజల జీవనాధారం ఈ ప్రాజెక్టు అని పేర్కొన్న ఆయన, ప్రాజెక్టు పూర్తయితే కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గాలలో రూ.2 లక్షల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందన్నారు. ఇటీ-వల ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో సమీక్షలో కూడా ప్రాజెక్టు పురోగతిపై చర్చించామని తెలిపారు. కొండం చెరువు వద్ద ప్రాణహిత ప్రాజెక్టు ప్రాథమికంగా 0.80 టీ-ఎంసీలకు డిజైన్ చేయబడిందని, అయితే గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ దీనిని 3.5 టీ-ఎంసీలకు పెంచారని షబ్బీర్ అలీ వివరించారు. ఇది వల్ల 9 గ్రామాలు , తండాలు ముంపుకు గురవుతాయని స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఇటీ-వల జరిగిన సమీక్షలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి సైతం అభ్యంతరాలు తెలిపారని వెల్లడించిన షబ్బీర్ అలీ, త్వరలో పాత డిజైన్ ప్రకారమే పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ప్రాజెక్టు పురోగతిలో భాగంగా ప్రభుత్వంస్థాయిలో భూసేకరణకు రూ. 23.15 కోట్ల నిధులు విడుదల చేయబడ్డాయని షబ్బీర్ అలీ తెలిపారు. దీంట్లో భాగంగా మొదటి విడతగా 316 ఎకరాల భూసేకరణను చేపట్టనున్నట్లు-, మొత్తం 619 మంది రైతులకు పరిహారం చెల్లించే పక్రియ ప్రారంభం అయిందని పేర్కొన్నారు. తిమ్మక్‌పల్లి వద్ద 1.4 టీ-ఎంసీల పనులు వారం రోజుల్లో ప్రారంభిస్తామని, వెంటనే రెండో విడత భూసేకరణ ప్రారంభమవుతుందన్నారు. మొత్తం ప్రణాళిక ప్రకారం కామారెడ్డి నియోజకవర్గంలో 80 వేల ఎకరాలకు సాగునీరు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని స్పష్టం చేశారు.

# రైతును విస్మరించిన కాంగ్రెస్

- కాంగ్రెస్‌పై భ్రమలు తొలగి పోయాయి



**నిజామాబాద్, మే 3 (జనంసాక్షి) :** వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబాల పరిస్థితి దయనీయంగా ఉందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. రైతులకు ఉచితంగా ఎరువులు ఇవ్వడంలేదు. రుణమాఫీ సరిగా చేయలేదు. కనీస మద్దతు ధరకు పంటల కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని శనివారం నాడిక్కడ తనను కలిసిన మీడియా మిత్రులతో అన్నారు. ఇందులో భాజపా పాత్ర కూడా ఉందని ఆరోపించారు. తెలంగాణ సమాజానికి కాంగ్రెస్ పాలన ప్రమాదకరంగా మారిందని, ఈ ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన సమయం వచ్చిందని అన్నారు. అన్నదాతలకు బిఆర్ఎస్, కెసిఆర్ ఎప్పుడూ అండగా నిలిచిందని అన్నారు. తెలంగాణ ఏర్పాటు వల్ల రైతులు, వారి కుటుంబాలు బాగుపడ్డాయని అన్నారు. ఒక్కకెసిఆర్ మాత్రమే రైతులకు మేలు చేయగలరని ప్రజలకు కూడా తెలిసిపోయిందని అన్నారు. రైతుల్ని ఆత్మగౌరవంతో బతికేలా చేయాల్సిన ప్రభుత్వం దాన్ని విస్మరించి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులను కల్పిస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో 70 శాతం మంది ప్రజలు వ్యవసాయంపై ఆధార పడ్డారు. అది ప్రమాదం అంచున ఉంది. వ్యవసాయాన్ని కాపాడు కోవడం ద్వారా తెలంగాణ సమాజాన్ని కాపాడాలనే లక్ష్యంతో కెసిఆర్ అనేక కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు. రైతు ఆత్మగౌరవంతో బతికేందుకు కావాల్సిన అన్ని రకాల నిర్ణయాలు తీసుకున్నారు. రుణమాఫీ, గిట్టుబాటు ధర, పంటలకు బీమాపై బిఆర్ఎస్ అనేక చర్యలు తీసుకోగా ఇప్పుడు ప్రచారాలతో కాంగ్రెస్ కాలం గడుపుతోందని అన్నారు. పంటకు మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేస్తే రైతులు ఆత్మగౌరవంతో బతుకుతారని,కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దీనిని విస్మరించాయని అన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలంతా కూడా తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, వారి సమస్యలను బిఆర్ఎస్ మాత్రమే పరిష్కరిస్తుందిన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి వేలమంది రైతులు, విద్యార్థులు బలయ్యారని అన్నారు.



# బతుకమ్మకుంట అభివృద్ధిలో భాగస్వామ్యులమౌతాం

- పూర్తి సహకారముంటుందన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

**హైదరాబాద్, మే03 (జనంసాక్షి) :** చారిత్రక బతుకమ్మ కుంట అభివృద్ధిలో తాము కూడా భాగస్వామ్యం అవుతామని స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ హామీ ఇచ్చారు. ఈ చెరువు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందితే పరిసరాలన్నీ ఎంతో ఆహ్లాదకరంగా మారుతాయని.. ఎగువ నుంచి వచ్చిన వరదను నిలబెట్టేందుకు అవకాశం లభిస్తుందన్నారు. శనివారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌ను హైడ్రా అధికారులు మోహన్, నాగరాజు, యూనస్‌తో పాటు.. ఇన్‌స్పెక్టర్ బాలగోపాల్ కలిసి బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను వివరించారు. స్థానిక కార్పొరేటర్ పద్మా వెంకటరెడ్డితో పాటు.. స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే వెంకటేశ్ బతుకమ్మ కుంటను సందర్శించారు. చెరువు అభివృద్ధికి సంబంధించిన డీపీఆర్(డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు)ను పరిశీలించారు. పరిసర ప్రాంతాల్లోని కాలనీలను దృష్టిలో పెట్టుకుని ఇక్కడ అభివృద్ధి పనులు చేపట్టాలని.. చెరువులోకి మురుగు నీరు కలవకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అలాగే చెరువు కట్టపైకి వెళ్లేందుకు తిరిగి వచ్చేందుకు ఉద్దేశించిన ప్రవేశ, నిష్క్రమణ గేట్లను ఒకేదగ్గర ఉంచి కాపలా ఉంచాలన్నారు. చెరువులోకి వరద నీరు వచ్చేలా మార్గాలను మెరుగుపరచాలన్నారు. అభివృద్ధి పనుల్లో ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

# ఖమ్మం ఖిల్లా రోప్ వే రోడ్డు సాధ్యమైనంత విస్తరించాలి

- జూన్ 2026 వరకు ఖమ్మం ఖిల్లా రోప్ వే ప్రాజెక్టు పూర్తి
- నిర్ణీత సమయంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి
- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు
- ధాన్యం కొనుగోలు, అభివృద్ధి పనులపై సమీక్ష



**ఖమ్మం, మే 3 (జనంసాక్షి) :** ఖమ్మం నగరంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, అభివృద్ధి ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ పూర్తి చేయడం పట్ల అధికారులు దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.శనివారం మంత్రి, ఖమ్మం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి ధాన్యం కొనుగోలు, మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, జాతీయ రహదారుల పురోగతి, వెలుగు మట్ల అర్బన్ పార్క్, పర్యాటక అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గత సంవత్సరం వచ్చిన భారీ వరదల నేపథ్యంలో నిపుణుల కమిటీ సూచనల ప్రకారం చేసిన డిజైన్ మార్పుల మేరకు మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం పక్కాగా జరగాలని, రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఖమ్మం నగర వాసులు మరోసారి ఇబ్బందులకు గురి కావద్దని ముఖ్యమంత్రిని ఒప్పించి నిధులు మంజూరు చేశామని, పనులు నాణ్యతతో సకాలంలో పూర్తయ్యేలా చూడాలని మంత్రి ఆదేశించారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద సేకరించిన భూములను అభివృద్ధి చేసి మున్నేరు నది రిటైనింగ్ వాల్ భూ నిర్వాసితులకు అందించేలా రైతులతో చర్చలు జరపాలని మంత్రి తెలిపారు. నాగార్జున సాగర్ లో తెగిపోయిన యూ.టి వెంటనే పునః నిర్మించాలని అన్నారు. మే నెలలో ఆ పనులు ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. మంచుకొండ లిఫ్ట్ దగ్గర హెడ్ రెగ్యులేటర్ నిర్మాణం పనులు ప్రతిపాదించాలని అన్నారు. ఖమ్మం నగరం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్రింద 8.5 కిలో మీటర్ల మురుగు నీటి కాల్వ పూర్తి స్థాయిలో నిర్మించాల్సి ఉంటుందని అన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ వరకు జాతీయ రహదారుల నుంచి సర్వీస్ రోడ్లు వచ్చేలా కృషి చేయాలని అన్నారు. ధంసలాపురం ఎగ్జిట్ దగ్గర రైల్వే లైన్ వద్ద బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి ప్రతి రోజు నిర్దేశిత లక్ష్యం మేరకు పనులు జరగాలని సంబంధిత ఏజెన్సీలకు సూచించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి అవసరమైన పట్టా భూముల సేకరణ కోసం రైతులతో చర్చలు జరుపుతున్నామని, నాగార్జున సాగర్ భూములను అభివృద్ధి చేసి పరిహారంగా అందిస్తామని చెప్పి రైతులను ఒప్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాలో 351 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఇప్పటి వరకు 91 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర క్రింద 112 కోట్లు, సన్న రకం వడ్ల బోనస్ క్రింద 12 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించామని అన్నారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ 29 కోట్లతో ఖమ్మం ఖిల్లా రోప్ వే ప్రాజెక్టు రూపకల్పన చేశామని, నగర కార్పొరేషన్ నుంచి కూడా 3 కోట్ల నిధులు వచ్చాయని, సాయిల్ టెస్టింగ్ పనులు జరిగాయని కలెక్టర్ తెలిపారు. జూన్ 2026 వరకు పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధికి 3 కోట్ల నిధులతో బటర్ ఫ్లై పార్క్, చిల్డ్రన్ పార్క్, వాటర్ ఫౌంటెన్, బోటింగ్ పనులు మే నెలాఖరు వరకు పూర్తవుతాయని అన్నారు. హరిత నిధి ద్వారా వచ్చిన 1.28 కోట్ల నిధులతో పార్క్ 110 హెక్టార్ల భూమి ఫెన్సింగ్, ఇతరత్రా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. వెలుగు మట్ల అర్బన్ పార్క్ లో ప్లాస్టిక్ పూర్తిగా నిషేదించామని అన్నారు. 4.5 కిలో మీటర్ల మేర సైకిల్ ట్రాక్ పూర్తి చేశామని అన్నారు. నర్సరీ లో కమ్యూనిటీ కిచెన్ నిర్మించామని అన్నారు. పులిగొండ్ల ఎకో టూరిజం, వెలుగు మట్ల అర్బన్ పార్క్ ను 8 వేలకు పైగా విద్యార్థులు పర్యటించారని తెలిపారు. ఈ సమావేశంలో ఇరిగేషన్, మునిసిపల్, టూరిజం, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సివిల్ సప్లై, డి.ఆర్.డి. ఓ., ఆర్డీఓ నరసింహా రావు, సంబంధిత అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370